సత్యం, సమర్థత, విశ్వసనీయత
WWW.SAKSHYAM.COM
Telangana
సాక్ష్యం
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ | మంగళవారం 16 సెప్టెంబర్ 2025
సంపుటి: 16 | సంచిక: 260
పేజీలు: 08 | వెల: రూ.2:00
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

# చట్టబద్ధత లోపిస్తే ప్రక్రియ రద్దు

- బీహార్ సర్ ప్రక్రియపై సుప్రీం కీలక వ్యాఖ్యలు
- చట్టబద్ధత లోపిస్తే మొత్తం ప్రక్రియను రద్దు చేస్తాం
- కేంద్ర ఎన్నికల సంఘానికి సుప్రీం ధర్మాసనం హెచ్చరిక

న్యూఢిల్లీ,సెప్టెంబరు15 (సాక్ష్యం): అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న బీహార్‌లో కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సర్ పక్రియపై సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. కేంద్ర ఎన్నికల సంఘం అనుసరించిన పద్ధతిలో ఏదైనా చట్టవిరుద్ధంగా జరిగితే మొత్తం సర్ పక్రియను రద్దు చేస్తామని ఈసీని హెచ్చరించింది. సర్‌కు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్లను సోమవారం జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్య బాగ్చిలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా సర్ పక్రియపై ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. రాజ్యాంగబద్ధ సంస్థ

మిగతా 3 లో..

## వక్ఫ్ సవరణ చట్టంపై సుప్రీం కీలక ఆదేశాలు

**పలు సవరణల్లో ఆంక్షలు విధిస్తూ ఆదేశాలు**

న్యూఢిల్లీ,సెప్టెంబరు15 (సాక్ష్యం): వక్ఫ్ సవరణచట్టం-2025 లో కీలక ప్రొవిజన్‌ను నిలిపివేస్తూ సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. కనీసం ఐదేళ్లపాటు-

2 లో

## బండి సంజయ్‌పై కేటీఆర్ పరువునష్టం దావా

హైదరాబాద్,సెప్టెంబరు15 (సాక్ష్యం): కేంద్రమంత్రి బండి సంజయ్‌పై పై భారత రాష్ట్రసమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ వేసిన పరువు నష్టం పిటిషన్‌పై కోర్టులో విచారణ జరిగింది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బండి సంజయ్

2 లో

## కవితతో విష్ణువర్ధన్ రెడ్డి భేటీ

**జూబ్లీహిల్ ఉప ఎన్నికపై మంతనాలు**

హైదరాబాద్,సెప్టెంబరు15 (సాక్ష్యం): మాజీ ఎమ్మెల్యే, దివంగత పీజేఆర్ తనయుడు విష్ణువర్ధన్ రెడ్డి, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితతో భేటీ అయ్యారు. జూబ్లీహిల్స్ సెగ్మెంట్ ఉప ఎన్నిక

2 లో

## అమీర్‌పేట, టోలీచౌక్ పాస్‌పోర్టు కేంద్రాల మార్పు

- ఎంజిబిఎస్ మెట్రోకు మారిన అమీర్ పేట

హైదరాబాద్,సెప్టెంబరు15 (సాక్ష్యం): నగరంలోని రెండు పాస్‌పోర్ట్ కార్యాలయాల అడ్రస్‌లు, వాటి పేర్లుమారాయి. అమీర్‌పేట, టోలీచౌకీ పాస్ పోర్టు కార్యాలయాలను మార్చారు. ఈ రెండు

2 లో

# పార్టీ మారిన పదిమందిపై వేటేయండి

- స్పీకర్‌ను కోరిన బీఆర్ఎస్ పార్టీ
- అదనపు కార్యదర్శికి ఆధారాలు అందజేత



హైదరాబాద్,సెప్టెంబరు15 (సాక్ష్యం): పార్టీ మారిన 10 ఎమ్మెల్యేలపై అనర్హత వేటు- వేయాలని స్పీకర్‌కు విజ్ఞప్తి చేసినట్లు- బిఆర్ఎస్ నేత జగదీశ్‌రెడ్డి మీడియాకు తెలిపారు. శాసనసభ ప్రాంగణానికి వెళ్లిన ఆ పార్టీకి చెందిన పలువురు ఎమ్మెల్యేలు శాసనసభ అదనపు కార్యదర్శి ఉపేందర్‌రెడ్డిని కలిశారు. తమ పార్టీ నుంచి 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరినట్లు- ఆధారాలు అందించారు. పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన వారిపై మూడు నెలల్లోపు నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు కూడా చెప్పిందని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఇచ్చిన

మిగతా 2 లో..

# పకడ్బందీగా వీధిదీపాల నిర్వహణ

- సోలార్ పవర్‌పై సాధ్యాసాధ్యాల పరిశీలన
- ఐఐటి సంస్థలతో ఆడిటింగ్ జరిపేలా చర్యలు
- పెద్ద కంపెనీల నుంచి టెండర్ల ఆహ్వానం
- అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ ఆదేశం



హైదరాబాద్,సెప్టెంబరు15 (సాక్ష్యం): వీధిదీపాల నిర్వహణ కోసం పెద్ద కంపెనీల నుంచి వెంటనే టెండర్స్ పిలవాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. సోమవారం బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మున్సిపల్, పంచాయతీ రాజ్, జీహెచ్ఎంసీ అధికారులతో సీఎం రేవత్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహిచారు. ఈ సమావేశంలో అధికారులకు పలు అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశర చేశారు. వీధి దీపాలకు సోలార్ పవర్‌ను వినియోగించడంపైన సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని సూచించారు. ఐఐటీ లాంటి సంస్థలతో థర్డ్ పార్టీ ఆడిట్ చేయించాలని మార్గనిర్దేశర చేశారు. రాష్ట్రంలోని అన్ని వీధిదీపాలను కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం చేయాలని ఆదేశించారు. ఏఐతో ఎప్పటికప్పుడు విశ్లేషణ చేయాలని సూచించారు. గ్రామాల్లో వీధిదీపాల నిర్వహణను గ్రామ పంచాయతీకి అప్పగించాలని మార్గనిర్దేశర చేశారు . రాష్ట్రంలో వీధిదీపాల ఏర్పాటు-, నిర్వహణలో సమూల మార్పులు తీసుకురావాలని ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారు వేమ నరేందర్‌రెడ్డి, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎంఓ కార్యదర్శి మాణిక్ రాజ్, పంచాయతీ రాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్. శ్రీధర్, మున్సిపల్ శాఖ కార్యదర్శి శ్రీదేవి, కోర్ అర్బన్ ఏరియా మున్సిపల్ సెక్రటరీ ఇలంబర్తి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్‌తో పాటు- అనేక ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో వీధిదీపాల ఏర్పాటు-, నిర్వహణ కోసం పెద్ద కంపెనీల నుండి -టె-ండర్లను పిలవాలని సూచించారు. దీనివల్ల పారదర్శకత పెరిగి, సేవల నాణ్యత మెరుగుపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. అలాగే, వీధిదీపాల కోసం సౌరశక్తి వినియోగం సాధ్యాసాధ్యాలను

మిగతా 2 లో..



## సీఎం రేవంత్‌తో యూఎస్ కాన్సూల్ జనరల్ విలియమ్స్ భేటీ

హైదరాబాద్,సెప్టెంబరు15 (సాక్ష్యం): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని యూఎస్ కాన్సులేట్ కాన్సుల్ జనరల్ లారా విలియమ్స్ మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా తెలంగాణ అభివృద్ధి, తదితర అంశాలను వీరు చర్చించారు. ఇఈవలే విలియమ్స్ హైదరాబాద్ కాన్సూల్జనరల్‌గా బాధ్యతలు స్వీకరించారు.

# కళాశాలల యాజమాన్యాలతో చర్చలు సఫలం

- ఫీజ్ రియంబర్స్‌మెంట్ విడుదలకు సుముఖం
- నేటినుంచి యధావిధిగా కాలేజీల ప్రారంభం
- దీపావళిలోగా 1200 కోట్ల బకాయిల విడుదల
- గత బిఆర్ఎస్ తుంగలో తొక్కిందన్న భట్టి
- సీఎం రేవంత్‌తో భట్టి, శ్రీదర్ బాబుల సమీక్ష



హైదరాబాద్,సెప్టెంబర్ 15(సాక్ష్యం): తెలంగాణలోని వృత్తి విద్యా కళాశాలల యాజమాన్యాలతో ప్రభుత్వం చర్చలు సఫలమయ్యాయి. దీపావళిలోగా రూ.1200కోట్ల బకాయిలు విడుదల చేసేందుకు ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఫీజురియింబర్స్‌మెంట్ అంశంపై మంత్రులు భట్టివిక్రమార్క, శ్రీధర్‌బాబు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కళాశాలల యాజమాన్యాల ప్రతినిధులతో జరిపిన చర్చలు ముగిశాయి. నాలుగేళ్లుగా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడాన్ని నిరసిస్తూ వృత్తి విద్యా కళాశాలలు బంద్ పాటిస్తున్న విషయం తెలిసిందే. ఫీజురియింబర్స్‌మెంట్

మిగతా 2 లో..

## రాష్ట్రానికి సరిపడా యూరియా కేటాయించండి

**కేంద్ర కార్యదర్శి రజత్ కుమార్ మిశ్రాకు తుమ్మల వినతి**

న్యూఢిల్లీ,సెప్టెంబర్ 15(సాక్ష్యం): రాష్ట్ర అవసరాలకు సరిపడా యూరియా వీలైనంత త్వరగా కేటాయించాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కోరారు. ఈ మేరకు న్యూఢిల్లీ లో కేంద్ర ఎరువుల శాఖ కార్యదర్శి రజత్ కుమార్ మిశ్రాని కలిసి కోరినట్లు వెల్లడించారు. దేశీయ యూరియా ఉత్పత్తి ఆశించిన స్థాయిలో

మిగతా 3 లో..

## రైతుల భూములు పోకుండా అడ్డుకుంటాం

**ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్ మార్పుపై హరీష్ రావు**

హైదరాబాద్,సెప్టెంబరు15 (సాక్ష్యం):



కాంగ్రెస్ ప్రభుత్వం రీజినల్ రింగ్‌రోడ్డు కోసం అలైన్‌మెంట్‌ను ఇష్టారీతిన మారుస్తోందని, రైతులు తమ భూములు కోల్పోకుండా నిలదీస్తామని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సంగారెడ్డి జిల్లా కొండాపూర్ రైతులు హరీశ్‌రావును కలిశారు. ఆర్‌ఆర్‌ఆర్ అలైన్‌మెంట్ మార్చేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. అలైన్‌మెంట్ మార్చి పేద రైతుల పొట్ట కొట్టడం దుర్మార్గమన్నారు. కాంగ్రెస్ అనాలోచిత చర్యల వల్ల రైతులు భూములు కోల్పోయే పరిస్థితి ఉందన్నారు. సీఎం సొంత భూములకు మేలు కలిగేలా అలైన్‌మెంట్ మార్చడం దుర్మార్గం. రైతుల ఆవేదన సీఎం రేవంత్‌రెడ్డికి అర్థం కావడం లేదా? అలైన్‌మెంట్ మార్పుతో కేంద్రం ఆర్‌ఆర్‌ఆర్‌ను తిరస్కరించే పరిస్థితి ఉంది. సమస్యను పరిష్కరించే వరకు భారత రాష్ట్ర సమితి పోరాటం చేస్తుందని హరీశ్‌రావు తెలిపారు.

## చిత్ర నిర్మాణ అనుమతులు ఇక మరింత సులువు

**సింగిల్ విండో ద్వారా అనుమతులకు వెబ్‌సైట్**

**చిత్రప్రముఖులతో దిల్‌రాజ్ సమీక్ష**



హైదరాబాద్,సెప్టెంబర్ 15(సాక్ష్యం): తెలంగాణా రాష్ట్రంలో సినిమాల చిత్రీకరణ, సినిమాల చిత్రీకరణల కు కావాల్సిన పలు అనుమతులు, సినిమా థియేటర్ ల నిర్వహణకు పొందాల్సిన అనుమతులు, సినీ రంగాభివృద్ధికి కావాల్సిన అనుమతులన్నీ

మిగతా 3 లో..

## అర్హులైన జర్నలిస్టులందరికి అక్రిడిటేషన్ కార్డులు

**అక్రిడేషన్ కార్డులపై విధివిధాలు రూపొందించాలి**

**అధికారులతో సమీక్షలో మంత్రి పొంగులేటి ఆదేశం**

హైదరాబాద్,సెప్టెంబరు15 (సాక్ష్యం): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికి అక్రిడిటేషన్ కార్డులు అందేలా విధివిధానాలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు.

మిగతా 2 లో..

# నాలాల కబ్జా వల్లనే అకస్మాత్తు వరదలు

- కొట్టుకుపోయిన ఇద్దరికి 5లక్షల చొప్పునపరిహారం
- నగరంలో అనేక చోట్ల ఇలాంటి కబ్జాల వల్లనే ప్రమాదాలు
- మాగంబస్తీలో రంగనాథ్, కలెక్టర్ హరిచందన పర్యటన

హైదరాబాద్, సెప్టెంబరు15 (సాక్ష్యం): భారీ వర్షం నేపథ్యంలో ఆదివారం రాత్రి అఫ్జల్‌సాగర్‌లో ఇద్దరు గల్లంతయ్యారని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. నాలాల కబ్జా వల్లే వరద సమయంలో ఇలాంటి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఒక నిర్మాణం కారణంగా నాలాల్లో వరద నీరు అడ్డుపడింది.

మిగతా 3 లో..



# సంపాదకీయం

## పాలకులు అధికార దాహం వీడాలి !

దేశంలో దాదాపు ఏడెనిమిదేళ్ల పాటు జిఎస్టీతో వాతలు పెట్టిన మోడీ ప్రభుత్వం ఇప్పుడు, అందులో కొంత తగ్గించి నెక్స్ట్ జనరేషన్ సంస్కరణలు అంటోంది. ఆషాడం సేల్ లాగా తగ్గించి అమ్ముకోవడం అన్నది గుర్తుకు వస్తోంది. నిజానికి జిఎస్టీ ప్రకటించినప్పుడు అతిపెద్ద సంస్కరణగా అభివర్ణించారు. ఇప్పుడేమో రాబోయే తరం కోసం సంస్కరణ అంటున్నారు. ఇంతకాలం నెత్తీనోరు మొత్తుకున్నా జిఎస్టీ తగ్గించలేదు. ఇన్సూరెన్స్‌లపైనా జిఎస్టీ విధించారు. దాదాపు 11 ఏళ్ల తరవాత ఇంకా కాంగ్రెస్‌ను విమర్శిస్తూ..వారు అలా చేశారని..ఇలా చేశారని విమర్శిస్తూ పాలన సాగించడం సిగ్గుచేటు. జిఎస్టీ తగ్గింపులే కాదు...నిరుద్యోగ సమస్యకు కూడా పరిష్కారం చూపాలి. అలాగే ఉపాధి, ఉద్యోగాల కల్పనపై దృష్టి సారించాలి. యూరియ కొరతతో రైతులు నానా అగచాట్ల పడుతున్నా, వారు తిరుగుబాటు చేస్తున్నా పట్టించుకోవడం లేదు. ఇదో హెచ్చరికగా చూడాలి. రైతాంగం పట్ల నిర్లక్ష్యానికి పరాకాష్టగా చూడాలి. ధరలను అదుపు చేయడం, నిరుద్యోగం లేకుండా చూడడం, పండించిన ధాన్యం లేదా వ్యవసాయ ఉత్పత్తులు కొనేలా మార్కెట్ సౌకర్యం కల్పించడం చేయాలి. బంగారం ధరలు పెరుగుతున్న తీరు ఆందోళన కలిగిస్తోంది. అంతర్జాతీయ కారణాలు చూపి తప్పించుకోకుండా ఎందుకిలా పెరుగుతున్నాయో విశ్లేషించాలి. అలాగే రాజకీయ పెత్తనం తగ్గాలి. రాజకీయంగా ఎంపిలు, ఎమ్మెల్యలే జీతభత్యాలు తగ్గాలి. ఒక్కో ఎమ్మెల్యేకు కనీసం 4-5 లక్షల మధ్య నెలవారీ చెల్లింపులు అధికంగా భావించాలి. డబుల్ పెన్షు వెంటనే ఆగాలి. కేంద్రంతో పాటు రాష్ట్రాలు కూడా ఖర్చులు తగ్గించుకోవాలి. ఆస్తులు అమ్ముకోవడం ద్వారా ఆస్తులు సమకూర్చాలన్న భవన సరికాదు. పొరుగుదేశాల్లో ఆందోళనలు కనువిప్పు కావాలి. శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్‌లో ప్రజల తిరుగుబాటుకు కారణాలు తెలుసుకుని మనవద్ద కూడా అలాంటివి జరక్కుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. చిన్నదేశాల్లో అస్థిరతకు విదేశీ హస్తం కూడా కారణం ఉండవచ్చు. అయితే ప్రజల్లో అసంతృప్తి, అసహనం గూడుకట్టుకొని ఉండడం వల్లనే తిరుగుబాట్లు వస్తున్నాయి. ఇలాంటి సందర్భాల్లో విదేశీ శక్తి కూడా తోడవుతుండవచ్చు. ఎందుకంటే ధరలు, అణచివేత, నిరుద్యోగం, రైతుల సమస్యలు ఇత్యాదివన్నీ ప్రజల్లో ఆందోళనకు కారణంగా చూడాలి. ఇందిరాగాంధీ అధికారంలో ఉన్నప్పుడు తన ప్రభుత్వానికి ఇబ్బంది ఏర్పడినప్పుడల్లా విదేశీ హస్తం అని నిందించేవారు. ఇప్పుడు మోడీ కూడా పదేపదే కాంగ్రెస్‌ను బూచిగా చూపి తప్పించుకో జూస్తున్నారు. ప్రభుత్వాలు, వ్యవస్థలలో అవినీతి పెరిగిపోవడం వల్లనే మన దేశం అభివృద్ధి చెందాల్సి నంతగా చెందలేదు. రాజకీయ లాలూచీ, అవినీతి కారణంగా దేశం భ్రష్టు పట్టిపోతోంది. రాజ్యాంగబద్ధ సంస్థలలో కూడా అవినీతి చొరబడటం వల్ల సామాన్యులకు న్యాయం దొరకని దుస్థితి ఏర్పడింది. వివేకా నందరెడ్డి హత్య జరిగి ఆరేల్లయినా తేల్చలేక పోయారు. సిబిఐ, ఇడి కేసులు కూడా ఏమీ తేల్చడం లేదు. కాళేశ్వరం,ఇ-కార్ రేసులో అవినీతిని నిగ్గు తేల్చడం లేదు. కేసులే అపరిష్కృతంగా ఉన్నాయంటే న్యాయ వ్యవస్థపైన, ప్రభుత్వాలపైన ప్రజలకు నమ్మకం ఎలా ఉంటుందన్నది పాలకులు ఆలోచన చేయాలి. నేపాల్‌లో కేవలం ఒక్క కారణంతోనే తిరుగబాటు రాలేదు. ప్రభుత్వంపై ప్రజల్లో అప్పటికే అసంతృప్తి గూడుకట్టుకొని ఉంది.అనేక అంశాలు ఇందుకు తోడయ్యాయి. శ్రీలంకలో కూడా ఆ దేశ అధ్యక్షుడి భవనంపై ప్రజలు దాడి చేసి అధ్యక్షుడి బెడ్ రూంలోనూ, స్నానాల తొట్టిలోనూ కూర్చొని ఫొటోలకు పోజులిచ్చారంటే ప్రభుత్వంపై ఎంత విరక్తి చెందారో అర్థం చేసుకోవచ్చు. ఆ తిరుగు బాట్ల తర్వాత శ్రీలంక, బంగ్లాదేశ్‌లో ప్రభుత్వాలు మారినా ప్రజల జీవితాలు మాత్రం బాగుపడలేదు. గతంలో విప్లవాలన్నీ పాలకులు అవినీతి, అక్రమాలు,నిరంకుశంపైనే వచ్చాయి. మనదవేశంలో రోజువారీ కేసులన్నీ రాజకీయాల కు సంబంధించినవిగానే ఉంటున్నాయి. వాటి చుట్టే కోర్టు తీర్పులు తీరుగుతు న్నాయి. అనేక కేసుల్లో న్యాయం దక్కడం లేదన్న ఆందోళన ప్రజల్లో ఉంది. ఇవన్నీ కూడా మననం చేయాలి. సమీక్షించాలి. అందువల్ల న్యాయ వ్యవస్థపైనా ఇక్కడి ప్రజలు విశ్వాసం కోల్పోకుండా భరోసా నింపాలి. కొంతకాలంగా శ్రీలంక, నేపాల్..బంగ్లాదేశ్ దేశాలలో చోటుచేసుకున్న ప్రజల ధర్మాగ్రహం నుంచి మన పాలకులు, రాజ్యాంగ వ్యవస్థల అధిపతులు నేర్చుకోవాల్సిన పాఠాలు అనేకం ఉన్నాయి. మన దేశం భిన్న జాతులు, భిన్న మతాలు, భిన్న సంస్కృతులు, భిన్న భాషల సమాహారం కనుక ఆ చిన్న దేశాలలో వలే తిరుగుబాట్లు చేయరని నమ్మరాదు. రైతుల ఉద్యమాన్ని తక్కువగా చూడరాదు. ఇందిరాగాంధీ వంటి శక్తిమంతమైన నేత కూడా ప్రజాగ్రహానికి గురికాక తప్పలేదు. ఎందుకంటే కేంద్ర రాష్ట్రాల్లో విపరీతమైన అవినీతి పెరిగింది. లంచగొండి తనం వేళ్లూనుకుపోయింది. ఏపనికీ లంచం లేనిదే ఫైలు కదలడం లేదు. రాజకీయ నేతలు విలాసాలకు అలవాటు పడ్డారు. అందుకే ప్రజలు పాలకులపై ప్రజలు విశ్వాసం కోల్పోతు న్నారు. ఆయా వ్యవస్థలపై ప్రజల్లో అసంతృప్తి గూడుకట్టుకుంటోంది.అధికారం లక్ష్యంగా సంక్షేమం పేరిట హద్దుమీరి ప్రజా ధనాన్ని పంచి పెట్టడంపై పన్ను చెల్లింపుదారులు ఆగ్రహంగా ఉన్నారు. ప్రజలకు అవసర మైన మౌలిక సదుపాయాలు కల్పించకుండా ప్రజలను సోమరులుగా మార్చే పథకాలను ప్రవేశపెట్టే అధికారం రాజకీయ నాయకులకు లేదు. ప్రజాధనానికి కాపలా ఉండి కేర్‌టేకర్‌గా పనిచేయాల్సిన వారు విచ్చలవిడిగా ఖర్చు పెడుతున్నారు. సామాన్యులకు న్యాయం ఎండమావిగా మారుతోంది. అధికార దుర్వి నియోగం హద్దుమీరుతోంది. ఈ పరిస్థితిని చక్కదిద్దాల్సిన బాధ్యత అటు పాలకులు, ఇటు రాజ్యాంగ సంస్థల అధిపతులపై ఉంది. న్యాయాధికారులు, న్యాయమూర్తులు ఈ వాస్తవాన్ని గుర్తించి బాధితులకు సత్వర న్యాయం అందిస్తే ప్రజల్లో విశ్వాసం పెరుగుతంది. అలాగే రాజకీయా నాయకులు తమ అతిని వదులుకుని ప్రజలకోసం, దేశం కోసం పనిచేయడం అలవాటు చేసుకోవాలి. లేకుంటే ప్రజాగ్రహం తప్పదు.

## గిరిజన ఆచారాల మేరకే మేడారం అభివృద్ధి

ములుగు,సెప్టెంబర్ 15(సాక్ష్యం): పగిడిద్దరాజు, గోవిందరాజు వంశస్తుల ఆచారాలు, సంప్రదాయాల ప్రకారమే మేడారం సమ్మక్క- సారలమ్మ ఆలయ నిర్మాణ పనులు ఉంటాయని మంత్రి సీతక్క తెలిపారు. వెయ్యేళ్ల చరిత్ర గల మేడారం దేవాలయ విశిష్టత మరో వెయ్యేళ్లపాటు- వెలుగొందేలా అభివృద్ధి పనులు చేపట్టాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారని మంత్రి సీతక్క వెల్లడించారు. ఈ మేరకు మేడారం కీర్తి, గొప్పతనాన్ని విశ్వవ్యాప్తం చేసేలా అభివృద్ధి పనులు చేపడతామని పేర్కొన్నారు. అభివృద్ధి పనులు పూర్తిగా ఆదివాసీ సంప్రదాయాల ప్రకారమే జరుగుతాయని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా మేడారంలో పర్యటించి సమ్మక్క-సారలమ్మ జాతర నిర్వహణ, అభివృద్ధి పనుల సమీక్షా సమావేశంలో మంత్రి సీతక్క పాల్గొన్నారు. ఆలయ అభివృద్ధి విషయానికి కొస్తే డిజైన్ రూపకల్పనలో ఎవరి ప్రమేయం ఉండదు. పూజారులు, స్థానికుల అభిప్రాయం మేరకే డిజైన్లు రూపొందిస్తాం. పూజారుల ఆలోచనల మేరకే ఆయన అభివృద్ధికి అడుగులు వేస్తాం. సమ్మక్క-సారలమ్మ తల్లులపై సీఎం రేవంత్ రెడ్డికి ఎంతో నమ్మకం ఉంది. తల్లుల దీవెనలతో ఇక్కడి నుంచి పాదయాత్ర చేసి తాను అధికారంలోకి వచ్చినట్టు- ముఖ్యమంత్రి ఎన్నోసార్లు చెప్పారు. భక్తులకు మరింత సులభంగా తల్లుల దర్శన భాగ్యం కల్పించేందుకు పూజారుల సూచన మేరకు గుడి విస్తీర్ణాన్ని పెంచుతున్నామని వివరించారు. యుద్ధ ప్రాతిపదికన అభివృద్ధి పనులు చేపట్టి మహాజాతర లోపు నిర్మాణాలు పూర్తి చేస్తాం. ఆదివాసీ జాతి బిడ్డగా నేను, సమ్మక్క-సారలమ్మ తల్లుల భక్తుడిగా సీఎం రేవంత్ ప్రత్యేకంగా దృష్టి సారించి మేడారం గుడిని అభివృద్ధి చేస్తున్నాం. మేడారంలో భక్తులకు తల్లుల దర్శనంతోపాటు-, వారి త్యాగాల చరిత్రను తెలియచెప్పేలా ఏర్పాట్లు- చేస్తున్నాం.

# పకడ్బందీగా వీధిదీపాల నిర్వహణ



మొదటిపేజీ తరువాయి..

లోతుగా పరిశీలించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. వీధిదీపాల పనితీరును నిర్ధారించడానికి ఐఐటీ- వంటి ప్రతిష్టాత్మక సంస్థలతో థర్డ్ పార్టీ ఆడిట్ చేయించాలని సీఎం ఆదేశించారు. అంతేకాకుండా, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని వీధిదీపాలను కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం చేసి, కేంద్రంగా పర్యవేక్షించే విధానాన్ని రూపొందించాలని సూచించారు. దీని ద్వారా ప్రతి దీపం స్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. వీధిదీపాల నిర్వహణలో ఆధునిక సాంకేతికతను ఉపయోగించాలని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. కృత్రిమ మేధస్సు ద్వారా ఎప్పటికప్పుడు విశ్లేషణ జరిపి, సమస్యలను ముందుగానే గుర్తించి పరిష్కారాలు తీసుకోవాలని సూచించారు. సీఎం రేవంత్ ప్రకారం, గ్రామీణ ప్రాంతాల్లో వీధిదీపాల నిర్వహణను పూర్తిగా గ్రామపంచాయతీలకే అప్పగించాలని నిర్ణయించారు. సర్పంచ్‌లకు దీపాల ఏర్పాటు-, నిర్వహణపై పూర్తి అధికారం ఇవ్వబడుతుంది. అయితే, ఈ పనులపై ఎంపీడీవో స్థాయిలో పర్యవేక్షణ ఉండాలని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి వీధిదీపం, ప్రతి పోల్‌పై సర్వే చేయాలని సీఎం ఆదేశించారు. దీని ద్వారా సమస్యలు, లోపాలు, అదనపు అవసరాలను గుర్తించి త్వరితగతిన చర్యలు తీసుకునే అవకాశం ఉంటు-oదని అన్నారు. వీధిదీపాల వ్యవస్థను ఆధునీకరించడానికి తీసుకుంటున్న ఈ చర్యలు రాబోయే రోజుల్లో రాష్ట్రానికి ఒక మోడల్‌గా నిలుస్తాయని సీఎం రేవంత్ అభిప్రాయపడ్డారు. పారదర్శక విధానాలు, సాంకేతిక ఆధారిత పర్యవేక్షణ, గ్రామీణ స్థాయి అధికారానికి బాధ్యత కల్పించడం ద్వారా వీధిదీపాల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించగలమన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు.

# కళాశాలల యాజమాన్యాలతో చర్చలు సఫలం

మొదటిపేజీ తరువాయి..

అంశంపై మంత్రులు భట్టివిక్రమార్క, శ్రీధర్‌బాబు, ఉత్తమ్‌కుమార్ రెడ్డి ప్రైవేటు- కళాశాలల యాజమాన్యాల ప్రతినిధులతో జరిపిన చర్చలు ముగిశాయి. చర్చలు సఫలం కావడంతో తరగతుల బంద్‌ను ఉపసంహరించుకున్నట్లు- వృత్తి విద్యా కళాశాలల యాజమాన్యాలు ప్రకటించాయి. దీంతో మంగళవారం నుంచి తరగతులు యథాతథంగా కొనసాగనున్నాయి. ఈ సందర్భంగా డిప్యూటీ- సీఎం మల్లు భట్టివిక్రమార్క మీడియాతో మాట్లాడుతూ.. 'విద్యార్థుల భవిష్యత్తు తెలంగాణ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యతతో కూడిన అంశం. ఫీజు రియింబర్స్‌మెంట్ పథకం పేద, మధ్యతరగతి విద్యార్థులకు వరంలాంటిది. గత భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం ఫీజు రియింబర్స్‌మెంట్ పథకాన్ని ఛిన్నాభిన్నం చేసింది. పదేళ్ల పాటు- ఫీజురీయింబర్స్‌మెంట్ నిధులను పెండిగ్‌లో పెట్టి భారంగా మార్చింది. వారు విధ్వంసం చేసిన అంశాలను మేం క్రమక్రమంగా సరిదిద్దుతున్నాం. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ఫీజురియింబర్స్‌మెంట్ సమస్యను కూడా పరిష్కరిస్తాం. ఈ పథకానికి సంబంధించి కళాశాలల వద్ద రూ.600 కోట్ల విలువైన టోకెన్లు ఉన్నాయి. ఇప్పటికే టోకెన్లు ఇచ్చిన రూ.600 కోట్ల నిధులు ఈ వారంలోనే విడుదల చేస్తామని హామీ ఇచ్చాం. ఫీజు రియింబర్స్‌మెంట్ రేషనలైజేషన్ కోసం ఒక కమిటీ- వేయాలని నిర్ణయించాం. మా విజ్ఞప్తి మేరకు కళాశాలల బంద్‌ను విరమించుకున్నట్లు- యాజమాన్యాలు చెప్పాయి. బంద్ విరమణకు ముందుకొచ్చిన యాజమాన్యాలకు ధన్యవాదాలని తెలిపారు. అంతకుముందు డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క, ఐటిశృాఖ మంత్రి శ్రీధర్ బాబులు సిఎం రేవంత్‌తో చర్చించారు. ఈ క్రమంలో తెలంగాణలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపు అంశం మరోసారి హాట్‌టాపిక్‌గా మారింది. ఈ విషయంలో సీఎం ఏ.రేవంత్ రెడ్డి, డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు కలిసి కీలకంగా చర్చించారు. ప్రభుత్వానికి అందిన సమాచారం ప్రకారం, గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాలంలో సిద్ధమైన విజిలెన్స్ రిపోర్ట్‌ను తిరిగి పరిశీలించాలని నిర్ణయం తీసుకున్నారు.

# పార్టీ మారిన పదిమందిపై వేటేయండి


మొదటిపేజీ తరువాయి..

వివరణను అధికారులు మాకు తెలియజేశారు. వారి వివరణపై భారత రాష్ట్రసమితి పార్టీ నిర్ణయం చెప్పాలని మాకు మూడు రోజులు గడువు ఇచ్చారని అన్నారు. మేం సుప్రీంకోర్టుకు వెళ్ళడంతో ఎమ్మెల్యేల అనర్హతపై మూడు నెలల్లో నిర్ణయం చేయాలని కోర్టు తీర్పు ఇచ్చింది. స్పీకర్ పదిమంది ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చారు. దాంతో కొంతమంది ఎమ్మెల్యేలు 'మేం అమాయకులం, కేసీఆర్‌పైన నమ్మకం ఉంది' అని స్పీకర్‌కు వివరణ ఇచ్చారు. దాంతో స్పీకర్ పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఇచ్చిన సమాధానాన్ని మాకు పంపిస్తూ మూడు రోజుల్లో మమ్మల్ని సమాధానం ఇవ్వాలని కోరారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు ఎక్కువ రోజులు సమయం ఇచ్చిన స్పీకర్ మాకు మాత్రం మూడు రోజులే సమయం ఇచ్చారు. స్పీకర్ గడువు ఇచ్చిన మూడు రోజుల్లోనే మేం సమాధానం ఇచ్చాం' అని అన్నారు. మేం పార్టీ మారలేదని, సీఎం దగ్గరకు వెళ్తే మా మెడలో మూడు రంగుల కండువా కప్పారని పార్టీ మారిన ఎమ్మెల్యేలు అమాయకంగా చెప్పారు. వారు అమాయాకత్వాన్ని నిరూపించుకునే ప్రయత్నం చేశారు. కానీ కాంగ్రెస్ పార్టీ సభలు, సమావేశాల్లో పదిమంది ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. స్థానికసంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేద్దాం అని పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పోచారం మాటలను ఏఐ ద్వారా ఏమైనా మార్ఫింగ్ చేశారా.. నా నియోజకవర్గంలో సమస్యలు ఉన్నాయంటే సీఎం మా ఇంటికి వచ్చారని పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పోచారం శ్రీనివాస్ రెడ్డికి కేసీఆర్‌పై నమ్మకం ఉంటే కేసీఆర్ ఫోటో, కేసీఆర్ కండువా ఉండాలి కదా..? అభివృద్ధి కోసం సీఎంను కలిసిన పోచారం శ్రీనివాస్ రెడ్డి రాహుల్ గాంధీ, మహేష్ కుమార్ గౌడ్‌ను ఎందుకు కలిశారని ప్రశ్నించారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ 'నేను నియోజకవర్గ అభివృద్ధి కోసం వెళ్తే సడెన్‌గా సీఎం కండువా కప్పారని చెప్పారు. మరి సంజయ్ పేపర్ ప్రకటనల్లో కాంగ్రెస్ నేతలు ఎందుకు ఉన్నారు..? గాంధీ భవన్, కాంగ్రెస్ పార్టీ మీటింగ్స్ లో పాల్గొంటే అభివృద్ధి ఎట్లా అవుతుంది..? వ్యక్తిగత ప్రయోజనాల కోసం పదిమంది ఎమ్మెల్యేలు పార్టీ మారారు. మేము తప్పుచేసి పార్టీ మారామని నియోజకవర్గ ప్రజల ముందు ఒప్పుకోవాలి. మేం పార్టీ మారలేదని కేసీఆర్ దగ్గర పిటిషన్ పెట్టు-కోండి. నోటీ-సులు వచ్చాక కేసీఆర్ దగ్గరకు రావాల్సిన పదిమంది ఎమ్మెల్యేలు రేవంత్ రెడ్డి దగ్గరకు ఎందుకు వెళ్లారు..? ఎన్ని చేసినా పదిమంది ఎమ్మెల్యేలు తప్పించుకోలేరు. వాళ్లు దొరికిపోయిన దొంగలు. సీఎం రేవంత్ రెడ్డి మూటలతో దొరికి తప్పించుకున్నారు.

# అర్హులైన జర్నలిస్టులందరికి అక్రిడిటేషన్ కార్డులు

మొదటిపేజీ తరువాయి..

సోమవారం నాడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో హోమ్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ రవి గుప్తా, ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి, ఐ???పిఆర్ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక, సీపీఆర్వో జి. మల్సూర్ తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా అక్రిడిటేషన్ పాలసీ, జర్నలిస్టుల హెల్త్ పాలసీ, జర్నలిస్టుల అవార్డులు, జర్నలిస్టులపై దాడులకు సంబంధించి హైపవర్ కమిటీ- తదతర



అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ జర్నలిస్టులపై దాడులు జరగకుండా ప్రభుత్వం అన్నీ చర్యలు తీసుకుంటు-oదని, ఇందుకోసం హై పవర్ కమిటీ-ని కూడా పునరుద్దరించాలని నిర్ణయించినట్లు- వెల్లడించారు. ఇందుకు సంబంధించి ఉమ్మడి రాష్ట్రంలో 2008లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం జి.ఓ. జారీచేసిందని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఆ ఊసే ఎత్తలేదని విమర్శించారు. అలాగే, జర్నలిస్టుల జీత భత్యాలకు సంబంధించి త్రైపాక్షిక కమిటీ-ని కూడా పునరుద్దరిస్తున్నట్లు- తెలిపారు. జర్నలిస్టుల హెల్త్ పాలసీపై సమగ్రంగా చర్చించామని, ఇన్సూరెన్స్ పాలసీలో ఏది జర్నలిస్టులకు ప్రయోజనకరంగా ఉంటుందో అనే అంశంపై ఆరోగ్యశ్రీ విభాగంతో కలిసి లోతైన అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. అక్రిడిటేషన్ పాలసీపై కూడా సుదీర్ఘంగా చర్చించారు. జర్నలిస్టుల నుంచి దరఖాస్తులను స్వీకరించేందుకు ప్రత్యేక వెబ్ సైట్ ను తక్షణమే రూపొందించాలని అధికారులకు సూచించారు. జర్నలిస్టులకు అవార్డులను పునరుద్దరించాలని ప్రెస్ అకాడెమీ ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి పట్ల మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశంలో ఆరోగ్యశ్రీ సి.ఇ.ఓ. ఉదయ్ కుమార్, కార్మిక శాఖ అడిషనల్ కమిషనర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి సేవలో మహిళా ప్రముఖులు

తిరుమల,సెప్టెంబర్15(సాక్ష్యం): తిరుమల శ్రీవారిని పలువురు రాజకీయ ప్రముఖులు దర్శించుకున్నారు. సోమవారం వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో ఎమ్మెల్యేలు మాధవి రెడ్డి, భూమా అఖిలప్రియ, ఎంపీ డీకే అరుణ, ఎంపీ రవిచంద్ర, గుజరాత్ ఎమ్మెల్యే రివాబా జడేజా.. స్వామివారి సేవలో పాల్గొన్నారు. తితిదే అధికారులు వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. వారు స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించారు. దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను వారికి అందజేశారు. శ్రీవారిని దర్శించున్న వారిలో టీమ్‌ఇండియా క్రికెటర్ రవీంద్ర జడేజా సతీమణి, గుజరాత్ ఎమ్మెల్యే రివాబా జడేజా ఉన్నారు. సోమవారం వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో స్వామివారి సేవలో ఆమె పాల్గొన్నారు.

## వక్ఫ్ సవరణ చట్టంపై సుప్రీం కీలక ఆదేశాలు

మొదటిపేజీ తరువాయి..

ఇస్లాంను అనుసరించిన వ్యక్తి మాత్రమే ఆస్తిని వక్ఫ్ చేయడానికి అవకాశం ఉంటుందన్న దానిని నిలిపివేసింది. ఒక వ్యక్తి ఇస్లాంను అనుసరిస్తున్నట్లు- నిర్ణయించేలా నిబంధనలు తయారుచేసేవరకు ఇది అమల్లో ఉండదని చెప్పింది. అదే సమయంలో వక్ఫ్(సవరణ)చట్టం-2025పై మొత్తంగా స్టే



విధించడానికి సుప్రీంకోర్టు నిరాకరించింది. కొన్ని సెక్షన్లకు మాత్రం కొంత రక్షణ అవసరమని వ్యాఖ్యానించింది. వక్ఫ్ బోర్డులో ముస్లిం సభ్యుల సంఖ్య కచ్చితంగా మెజార్టీలో ఉండాలని కోర్టు పేర్కొంది. బోర్డ్ లేదా కౌన్సిల్‌లో అత్యధికంగా ముగ్గురు లేదా నలుగురు ముస్లిమేతర సభ్యులు ఉండాలని చెప్పింది. ఇక చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా ముస్లిమే ఉండటం మంచిదని పేర్కొంది. ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ (సవరణ) చట్టం-2025ను పూర్తిగా నిలిపివేయాలని దాదాపు 100కు పైగా పిటిషన్లు సుప్రీంకోర్టులో దాఖలయ్యాయి. ముస్లింల ఆస్తిని మెల్లగా లాగేసుకొనేందుకే అని వీటిల్లో ఆరోపించాయి. ఇక కేంద్రం మాత్రం పబ్లిక్, ప్రైవేటు- ఆక్రణలకు గురికాకుండా రక్షించడానికి అని వాదించింది. వాస్తవానికి ఈ కేసు ఏప్రిల్‌లో పార్లమెంట్ ఈ బిల్లును క్లియర్ చేసిన గంటల్లోనే సుప్రీంకోర్టుకు చేరింది. ముఖ్యంగా కోర్టులతో వక్ఫ్ ఆస్తిగా గుర్తించినవి, వ్యక్తులు, డీడ్ల ఆధారంగా వక్ఫ్ అయిన ఆస్తుల డీనోటిఫై అధికారాలను దీనిలో ప్రశ్నించారు.

## బండి సంజయ్‌పై కేటీఆర్ పరువునష్టం దావా

మొదటిపేజీ తరువాయి..

నిరాధార వ్యాఖ్యలు చేశారని పేర్కొంటూ కేటీ-ఆర్ ఇటీ-వల పిటిషన్ వేశారు. తనకు బహిరంగ క్షమాపణతో పాటు- రూ.10 కోట్లు- చెల్లించాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై సిటీ సివిల్ కోర్టు సోమవారం విచారణ జరిపింది. డిసెంబర్ 15న ఈ కేసు విచారణకు హాజరు కావాలని బండి సంజయ్‌కు సమన్లు జారీ చేసింది.

## కవితతో విష్ణువర్ధన్ రెడ్డి భేటీ

మొదటిపేజీ తరువాయి..

జరగనున్న నేపథ్యంలో వీళ్లిద్దరి భేటీ- ప్రాధాన్యం సంతరించుకుంది. పీజేఆర్ వారసుడిగా రాజకీయ అరంగేట్రం చేసిన విష్ణువర్ధన్ రెడ్డి ఖైరతాబాద్ నుంచి 2008లో నిర్వహించిన ఉప ఎన్నికలో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. తర్వాత 2009లో జూబ్లీహిల్స్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగి విజయం సాధించారు. 2018లో కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగిన విష్ణు ఓటమి చెందారు. అప్పుడు దివంగత గోపీనాథ్ బీఆర్ఎస్ తరఫున విజయం సాధించారు. 2023 అసెంబ్లీ ఎన్నికలలో మరోసారి టికెట్ ఆశించినప్పటికీ కాంగ్రెస్ పార్టీ నిరాకరించడంతో ఎన్నికల సమయంలోనే కాంగ్రెస్‌కు రాజీనామా చేసి కేసీఆర్‌ను కలిసి బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ లో చేరినప్పటికీ రాజకీయంగా మాత్రం అంత చురుకుగా ఉండటం లేదు. మాగంటి మరణంతో జూబ్లీహిల్స్‌లో ఉప ఎన్నికలు రావడంతో బీఆర్ఎస్‌లో కొనసాగుతున్న విష్ణును కవిత కలుసుకోవడం ఆసక్తిగా మారింది. వీళ్లిద్దరి మధ్య ఉప ఎన్నికపైనే ప్రధానంగా చర్చ జరిగినట్టు- సమాచారం. మీటింగ్ తర్వాత బయటికి వచ్చిన విష్ణు మీడియాతో మాట్లాడారు. తాను కేటీ-ఆర్ వెంటే ఉంటానని, పెద్దమ్మ ఉత్సవాలకు ఆహ్వానించేందుకు మాత్రమే కవిత ఇంటికి వెళ్లినట్టు- చెబుతున్నారు. అనంతరం జరిగిన వెంగళరావ్ నగర్ డివిజన్ సమావేశంలోనూ విష్ణు పాల్గొన్నారు.

## అమీర్‌పేట, టోలీచౌక్ పాస్‌పోర్టు కేంద్రాల మార్పు

మొదటిపేజీ తరువాయి..

మంగళవారం నుంచి కొత్త కార్యాలయాల్లో పనిచేస్తాయని పాస్‌పోర్ట్ అధికారులు తెలిపారు. హైదరాబాద్ నగరంలోని రెండు పాస్ పోర్ట్ సేవా కేంద్రాలు ప్రస్తుతం ఉన్న చోటి నుంచి వేరే చోట్లకు మార్చబడుతున్నాయి. అమీర్ పేట్, టోలీచౌకీ ప్రాంతంలోని పాస్ పోర్ట్ సేవా కేంద్రాలు కొత్త ప్రదేశాలకు మారాయి. సెప్టెంబర్ 16 నుంచి అమీర్ పేట్ ఆదిత్య ట్రేడ్ సెంటర్ లోని పాస్ పోర్ట్ కేంద్రం ఎంజీబీఎస్ మెట్రో స్టేషన్ వద్దకు మార్చబడింది.

ఇదే సమయంలో టోలీచౌకీ షేక్ పేట్ నాలా ఆనంద్ సిలికాన్ చిప్ వద్ద ఉన్న పాస్ పోర్ట్ సేవా కేంద్రాన్ని రాయదుర్గం ప్రాంతంలోని పాత ముంబై రోడ్ సిరి బిల్డింగ్ లోకి మార్చబడింది. మంగళవారం నుంచి కొత్తగా మార్చబడిన ప్రాంతాల నుంచి ఇవి సేవలను అందిస్తాయని విదేశీ వ్యవహారాల శాఖ ప్రకటించింది.

సాక్ష్యం



# గురుకుల విద్యార్థులకు పక్కా భవనాలు నిర్మించాలి

## గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ సలహాదారులు నల్లారాధాకృష్ణ

సికింద్రాబాద్, సెప్టెంబర్ 15 (సాక్ష్యం): గురుకుల విద్యాలయాలకు స్వంత బిల్డింగులను ఏర్పాటు చేయాలని గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ వ్యవస్థాపక సలహాదారులు నల్లారాధాకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నాచారంలోని బిఎస్‌ఏ కార్యాలయంలో గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ సంస్థను ఏర్పాటు చేశారు. కనుకుంట్ల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నల్లరాధాకృష్ణ హైజరై







మాట్లాడుతూ విధ్యార్థులకు నాన్యమైన విద్య, పౌష్టికాహారం అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గురుకుల విద్యావ్యస్థకు అడ్డంకిగా మారిన జీవో నెం.17ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆరెపోగు ప్రమోద్ మహరాజ్, కొమ్మగళ్ల వెంకటేశ్వర్లు, బూడిద గనేష్ గౌడ్, మారపాకుల శేఖర్ రెడ్డితో పాటు గురుకుల పేరెంట్స్ అన్నం రాజు హరిబాబు, నాగారం సునిత, బోనాల బాబు, ఎదునూరి రాజు, ఎల్లయ్య, శ్రీనివాస్, నరెందర్, భిక్షపతి, కెలోత్ సీతారాం నాయక్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఫీజురియంబర్స్‌మెంట్లో కమిషన్ల కక్కుర్తి: కవిత

హైదరాబాద్,సెప్టెంబరు15 (సాక్ష్యం): ఆడబిడ్డల చదువులను కాంగ్రెస్ కమిషన్ల సర్కారు కాలరాస్తోందని ఎంఎల్ సి కవిత మండిపడ్డారు. ఉద్దేశపూర్వకంగా ఫీ రీయింబర్స్ మెంట్ బకాయిలను తెలంగాణ ప్రభుత్వం ఎగవేస్తుందని దుయ్యబట్టారు. సోమవారం ఆమె ట్వీట్ చేశారు. 20 శాతం కమిషన్లు ఇస్తేనే రీయింబర్స్ మెంట్ బకాయిలు ఇస్తామని ప్రభుత్వంలోని కొందరు డిమాండ్ చేస్తున్నారని... దీంతో కాలేజీల యాజమాన్యాలు ఆవేదన చెందుతున్నాయని ఆరోపణలు చేశారు. కమిషన్ల కోసమే బకాయిలు ఏళ్లకేళ్లుగా పెండింగ్ లో పెట్టారని, ఇప్పటికే కాలేజీలు నడపలేక యాజమాన్యాలు ఆర్థికంగా చితికిపోయాయని వివరించారు.

# చిల్కానగర్ డివిజన్ లోని అన్ని పార్కులకు మహర్దశ: కార్పొరేటర్ బన్నాల

## కోటి రూపాయల ప్రతిపాదనలు చేసిన కార్పొరేటర్ బన్నాల

ఉప్పల్, సెప్టెంబర్ 15 (సాక్ష్యం): చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ



సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ (యుబిడి) హార్టికల్చర్ డిపార్మెంట్ డిప్యూటి డైరెక్టర్ అన్నపూర్ణ తో కలిసి డివిజన్లోని పలు కాలనీల లోని పార్కులను సోమవారం సందర్శించారు. సాంక్షన్ అయిన పనులను పర్యవేక్షిస్తూ కొత్త పనులకు సాంక్షన్ ఇవ్వాల్సిందిగా కోరడం జరిగింది.బాలాజీ ఎన్క్లేవ్ కాలనీ పార్కులో కాంపౌండ్ వాల్ కు మరమ్మత్తు మరియు వాల్ పెయింటింగ్, అదేవిధంగా నూతన గేట్ ను, వాటర్ బోర్ ని ఏర్పాటు చేయాలని కోరారు. బాలాజీ ఎంక్లేవ్ లోని పార్కులో సాంక్షన్ అయిన వాకింగ్ ట్రాక్ నీ బెంచీలను,ప్రహరీ గోడని వెంటనే కాంట్రాక్టర్ తో పనులను చేపియాల్సిందిగా కోరారు.
నార్త్ కళ్యాన్ పురిలో కాలనీలో ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్ఫార్మర్ ను పార్కు బయటకి షిఫ్ట్ చేయాల్సిందిగా , సాంక్షన్ అయిన వాచ్మెన్ రూ%శీ% ను టాయిలెట్స్ ని వెంటనే కాంట్రాక్టర్ తో చేపియాల్సిందిగా కోరారు. పార్కులో ఆకతాయిలు గంజాయి సేవిస్తున్నారని పార్కులో ఉన్న మొక్కలను మరియు జిమ్ ఎక్కువ మరియు ఓపెన్ జిమ్ ఎక్విప్మెంట్ నీ విరగొట్టిన విషయాన్ని వారి దృష్టికి తీసుకు వెళ్తూ పార్కులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరారు.కళ్యాన్ పురి పార్కులో జిమ్ ఎక్విప్మెంట్ ని ఏర్పాటు చేయాల్సిందిగా కోరడం జరిగింది. బ్యాంక్ కాలనీ పార్కులో వాచ్మెన్ రూమ్, సీసీ కెమెరాలు, చిల్డ్రన్ ప్లేకుమెంట్ నీ ,అదేవిధంగా టాయిలెట్లను ఈశాన్యం మూల నుంచి తొలగించి మరో చోటుకు మార్చసిందిగా కోరడం జరిగింది.
బాలాజీ ఎంక్లేవ్ రాఘవేందర్ నగర్ కాలనీలో ఆనుకొని ఉన్న పార్కులో వాకింగ్ ట్రాక్, గజబు, బెంచీలు ఓపెన్ జిమ్, ప్లే టేబుల్స్ ని ఏర్పాటు చేయాల్సిందిగా కోరడం జరిగింది.
హార్టికల్చర్ డిపార్మెంట్ డిప్యూటీ డైరెక్టర్ అరుణ పూర్ణ మాట్లాడుతూ పార్కులలో కావాల్సిన నూతన ప్రతిపాదనలను వీలైనంత తొందరలో మంజూరు చేయిస్తానని,అదేవిధంగా శాంక్షన్ అయిన పనులను వెనువెంటనే కాంట్రాక్టర్లతో పూర్తి చేయిస్తానని తెలిపారు.
కార్పొరేటర్ గీతా ప్రవీణ్ డిప్యూటీ డైరెక్టర్ అన్నపూర్ణ ను శాలువ తో సత్కరించారు.



అనంతరం బాలాజీ ఎంక్లేవ్ పార్కులో నూతన గజబోని ,గార్డెన్ గ్రాస్ ని మరియు నూతన బెంచీలను ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు మరియు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ,కోకొండ జగన్, వివిధ కాలనీల అధ్యక్ష కార్యదర్శులు బాలాజీ ఎంక్లేవ్ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, వలి, నార్త్ కళ్యాణపురి అధ్యక్షులు శివారెడ్డి కళ్యాణపురి సెక్రటరీ వికాస్ , బ్యాంకు కాలనీ అధ్యక్షులు గఫూర్ కార్యదర్శి సందీప్ భూషణ్, వెంకటేశం, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# చట్టబద్ధత లోపిస్తే ప్రక్రియ రద్దు



మొదటిపేజీ తరువాయి..

అయినా ఎన్నికల సంఘం బీహార్ సర్ పక్రియలో చట్టం, తప్పనిసరి నియమాలను పాటిస్తుందని తాము భావిస్తున్నామని ధర్మాసనం అభిప్రాయం వ్యక్తం చేసింది. బీహార్ సర్ పక్రియపై ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని.. తుది తీర్పు దేశవ్యాప్త సర్ ప్రక్రియకు వర్తిస్తుందని పేర్కొంది. బిహార్ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు ఎన్నికల కమిషన్ అనుసరించిన పద్ధతిలో ఏదైనా చట్టవిరుద్ధంగా కనిపిస్తే మొత్తం 'ఎస్ఐఆర్'ను రద్దు చేస్తామని సుప్రీం కోర్టు ఎన్నికల కమిషన్‌ను హెచ్చరించింది. అయితే రాజ్యాంగ సంస్థ అయిన ఎన్నికల సంఘం ఎన్నికల నిర్వహణలో సరైన నిబంధనలను పాటించిందని భావిస్తున్నట్లు- పేర్కొంది. బిహార్‌లో ఈసీ చేపట్టిన ఓటరు జాబితా సర్వేకు వ్యతిరేకంగా దాఖలైన వ్యాజ్యాన్ని విచారించిన జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చిలతో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. ప్రస్తుతం ఈ విషయంపై తాము అసంపూర్తి అభిప్రాయాలు వెల్లడించలేమని..అక్టోబర్ 7న తుది వాదనలు విన్న తర్వాత తీర్పును వెలువరిస్తామని అత్యున్నత న్యాయస్తానం స్పష్టం చేసింది. బిహార్ సమగ్ర ప్రత్యేక సవరణలో ఆధార్‌ను కూడా కచ్చితంగా గుర్తింపు కార్డుగా పరిగణించాలని ఇటీవల సుప్రీం కోర్టు ఎన్నికల కమిషన్‌కు మార్గదర్శకాలు జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే ముందస్తు సూచనలు ఉన్నప్పటికీ ఎన్నికల అధికారులు ఆధార్‌ను గుర్తింపు కార్డుగా అంగీకరించడానికి నిరాకరిస్తున్నారని ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో న్యాయస్థానం ఎన్నికల కమిషన్ చూపిస్తున్న అభ్యంతరాలను తోసిపుచ్చింది. ఆధార్ పౌరసత్వాన్ని నిరూపించలేక పోయినప్పటికీ.. అది ప్రజల గుర్తింపుకు చట్టబద్ధమైన రుజువుగా మిగిలిపోయిందని స్పష్టం చేసింది. కాగా బిహార్ ఎన్నికలు రానున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం ఓటరు జాబితాల 'ప్రత్యేక సమగ్ర సవరణ' పేరిట భాజపాతో కలిసి ఓట్ల చోరీకి ప్రయత్నిస్తోందని విపక్ష కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తోంది. గత కొన్నేళ్లుగా దేశంలో జరుగుతున్న అన్ని ఎన్నికల్లో ఇదే విధంగా ఓట్ల చోరీ జరిగిందని ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఇప్పటికే ఈ విషయంలో ఆధారాలను ప్రజలముందుకు తీసుకువచ్చామని..త్వరలో మరిన్ని ఆధారాలతో ఈసీ చేస్తున్న చట్ట వ్యతిరేక చర్యలను బయటపెడతామని హెచ్చరించారు.

# రాష్ట్రానికి సరిపడా యూరియా కేటాయించండి

మొదటిపేజీ తరువాయి..

లేని నేపథ్యంలో విదేశాల నుండి దిగుమతియ్యే యూరియాలో రాష్ట్రానికి అధిక ప్రాధాన్యత ఇస్తామని కార్యదర్శి తెలిపారు. తెలంగాణ రైతుల అవసరాలకు సరిపడా యూరియాను వీలైనంత త్వరగా కేటాయించి, పంపిణీ అయ్యేలా చూడాలని ఢిల్లీలోని కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ కార్యదర్శి రజత్ కుమార్ మిశ్రాను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా తెలంగాణ రైతులకు సరిపడా యూరియాను ఈ పది రోజుల్లో సరఫరా చేయాలని, వివిధ కారణాలతో యూరియా దిగుమతి ఆశించిన స్థాయిలో లేదని మంత్రి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. 'ప్రస్తుతం రాష్ట్రంలో సాగులో ఉన్న వరి, మొక్కజొన్న, పత్తి వంటి ప్రధాన పంటలకు యూరియా అత్యవసరం. ముఖ్యంగా ఈ పదిహేను రోజులు వ్యవసాయ సీజన్‌లో కీలకమైనవి. ఈ సమయంలో రైతులకు ఎరువులు అందుబాటు-లో లేకపోతే పంటలు తీవ్రంగా దెబ్బతింటాయి. అందువల్ల యూరియా సరఫరా నిరంతరంగా కొనసాగేలా చూడాలని కేంద్రాన్ని కోరాం' అని తెలిపారు. అలాగే అంతకు ముందు నెలల్లో ఏర్పడిన యూరియా లోటు-ను పూడ్చే విధంగా ఈ నెలలో 2 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కావాలని కోరామని చెప్పారు. అలాగే రానున్న 10 రోజుల్లో మరో లక్ష మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేయాలని కోరగా.. ఈ వారంలో 80 వేల మెట్రిక్ టన్నులను సరఫరా చేస్తామని రజత్ కుమార్ మిశ్రా చెప్పారని అన్నారు.ఓడల ద్వారా 40 వేల మెట్రిక్ టన్నులు కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు కూడా జారీ చేసిందని మంత్రి అన్నారు. ఈ కేటాయించిన యూరియా త్వరలోనే రాష్ట్రానికి చేరుకుంటుందని, దీంతో తెలంగాణ రైతుల యూరియా కష్టాలు తగ్గుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. దీంతో, సెప్టెంబర్ మొదటి 15 రోజులలోనే 1,04,000 మెట్రిక్ టన్నుల యూరియాను రాష్ట్రానికి సరఫరా చేసినట్లు- అవుతుందని మంత్రి వివరించారు. మిగతా మొత్తం కూడా పంపించడానికి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారని మంత్రిగారు అన్నారు.

# నాలాల కబ్జా వల్లనే అకస్మాత్తు వరదలు

మొదటిపేజీ తరువాయి..

అఫ్జల్ సాగర్ వద్ద కొన్ని ఇళ్లు తొలగింపునకు నిర్ణయం తీసుకున్నాం. ఇప్పటికే ముగ్గురు గల్లంతయ్యారు.. ఇద్దరు మృతిచెందారు. అన్ని సమస్యల పరిష్కారానికీ హైడ్రా కృషిచేస్తుందని తెలిపారు. అఫ్జల్‌సాగర్ డ్రైనేజీలో ఇద్దరు గల్లంతైన ఘటనలో బాధిత



కుటుంబాలకు రూ.5లక్షల చొప్పున నష్ట పరిహారాన్ని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన ప్రకటించారు. గల్లంతైనవారి ఆచూకీ ఇంకా లభించలేదన్నారు. పాత ఇళ్ల విషయంలో జాగ్రత్తగా ఉండాలని ఆమె ఈ సందర్భంగా సూచించారు. కొన్ని నాలాలపై నిర్మాణాలు ఉన్నాయి.. వాటితో అందరికీ ప్రమాదమేనని హెచ్చరించారు. అఫ్జల్‌సాగర్ పరిధిలో ఉన్నవారికి ఇందిరమ్మ ఇళ్లు ఇప్పిస్తామని ఆమె తెలిపారు. హైదరాబాద్ ఆదివారం రాత్రి భారీ వర్షాలతో వణికిపోయింది. అకస్మాత్తుగా కురిసిన కుండపోత వాన కారణంగా నగరంలోని అనేక ప్రాంతాలు మునిగిపోయాయి. ఫ్లాష్‌ఫ్లడ్స్ కారణంగా రోడ్లు, కాలనీలు వరద నీటితో నిండిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ క్రమంలో ఆసిఫ్‌నగర్‌లోని మాంగర్‌బస్తీ ప్రాంతం అతలాకుతలమైంది. వరద నీటికి ఇద్దరు కొట్టుకుపోవడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఆ ఘటనతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. జిల్లా కలెక్టర్ హరిచందన, హైడ్రా కమిషనర్ రంగనాథ్ తక్షణమే రంగంలోకి దిగారు. మాంగర్‌బస్తీ ప్రాంతాన్ని ప్రత్యక్షంగా సందర్శించి, అక్కడి పరిస్థితిని సమీక్షించారు. ప్రజలకు జరిగిన ఇబ్బందులను తెలుసుకొని, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు మళ్లీ జరగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. దీనికి సంబంధించి స్పష్టమైన యాక్షన్ ప్లాన్‌ను సిద్ధం చేస్తున్నట్టు- వెల్లడించారు. ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. మాంగర్‌బస్తీ మాత్రమే కాదు, హైదరాబాద్‌లోని అనేక ప్రాంతాల్లో నాలాలు కబ్జాకు గురయ్యాయని ఆయన పేర్కొన్నారు. అలాంటి కబ్జాలు ఉండటం వల్లే ఫ్లాష్‌ఫ్లడ్స్ రూపంలో విపత్తులు సంభవిస్తున్నాయని గుర్తుచేశారు. మాంగర్‌బస్తీ ఘటన మళ్లీ పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవడమే హైడ్రా ప్రధాన లక్ష్యమని అన్నారు. హైదరాబాద్‌లో హైడ్రా వ్యవస్థ ప్రాధాన్యత ప్రజలకు ఇప్పుడు బాగా అర్థమవుతోందని రంగనాథ్ వివరించారు. అంతేకాదు, ఈ మోడల్‌ను చూసి ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లోకూడా హైడ్రా తరహా వ్యవస్థ అవసరమన్న డిమాండ్ వస్తోందని తెలిపారు. మాంగర్‌బస్తీ పరిస్థితిపై జిల్లా కలెక్టర్ హరిచందన మాట్లాడుతూ, ఆ ప్రాంతంలో 145 ఇళ్లు నాలాపైనే నిర్మించబడ్డాయని తెలిపారు. స్థానికులు ముందుకొస్తే, వారికి ప్రభుత్వ పథకంలో అందించే ఇందిరమ్మ ఇళ్లకు తరలిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా త్వరితగతిన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ కూడా దీనిపై స్పందిస్తూ, మాంగర్‌బస్తీ సమస్యకు వారంరోజుల్లో పరిష్కారం చూపుతామని చెప్పారు. నాలాకు అడ్డుగా ఉన్న నాలుగైదు ఇళ్లను తొలగిస్తామని స్పష్టం చేశారు. అయితే, అన్ని ఇళ్లను తొలగిస్తారని భయపడాల్సిన అవసరం లేదని, ప్రజల ఇళ్లను కూల్చేయాలన్న ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేదని ఆయన స్పష్టం చేశారు. మాంగర్‌బస్తీ ఘటనతో ప్రభుత్వ యంత్రాంగం కదిలిపోయింది. నాలాల కబ్జాలు, అనధికార నిర్మాణాలు, వర్షాకాలంలో పునరావృతమయ్యే వరద సమస్యలపై సమగ్ర చర్యలు తీసుకోవాలని అధికారులు తేల్చుకున్నారు. వచ్చే వారాల్లో స్పష్టమైన చర్యలు అమలులోకి వస్తాయని, ప్రజలు నమ్మకంగా ఉండాలని సూచించారు.

## చిత్ర నిర్మాణ అనుమతులు ఇక మరింత సులవు

మొదటిపేజీ తరువాయి..

ఒకే విండో ద్వారా పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఒక వెబ్ సైట్ రూపొందిస్తోంది. ఈ సులభతర అనుమతులపై రూపొందిస్తున్న ప్రత్యేక వెబ్ సైట్ పై సోమవారం సంబంధిత శాఖలు, ఫిలిం ఇండస్ట్రీ ప్రతినిధులతో ప్రత్యేక వర్క్-షాప్ జరిగింది. బేగంపేట్ టూరిజం ప్లాజా లో జరిగిన ఈ వర్క్ షాప్ కు తెలంగాణా ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు, తెలంగాణ ఎఫ్.డీ.సీ మేనేజింగ్ డైరెక్టర్ సి.హెచ్ ప్రియాంక, టూరిజం కార్పొరేషన్ ఎం.డీ వల్లూరు క్రాంతిలతోపాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు, రాష్ట్ర చలన చిత్ర పరిశ్రమ ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎఫ్.డీ.సి చైర్మన్ దిల్ రాజు మాట్లాడుతూ, రాష్ట్రంలో సినీ పరిశ్రమ అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని రకాల చేయూతనిస్తున్నారని, ఈ సదావకాశాన్ని సినీ పరిశ్రమ పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయి సినీ నిర్మాతలు కేవలం స్క్రిప్ట్ తో వస్తే వారి సినిమా నిర్మాణానికి కావాల్సిన షూటింగ్ లొకేషన్లు, వారికి వివిధ శాఖలనుండి కావాల్సిన అనుమతులు, సినీ నిర్మాణానికి సంబంధించిన సాంకేతిక విభాగాలు, టెక్నీషియన్లు, హైదరాబాద్ తోపాటు- రాష్ట్రంలోని వివిధ నగరాల్లో అందుబాటులో ఉన్న హోటళ్లతో పాటు- సంపూర్ణ సమాచారంతో ఈ వెబ్ సైట్ రూపొందిస్తున్నామన్నారు. ఒక విధంగా చెప్పాలంటే, ఈవిధమైన సౌలభ్యం మొట్టమొదటిసారిగా తెలంగాణా లో మాత్రమే రూపొందిస్తున్నామని దిల్ రాజు అన్నారు.

## మంచిర్యాలలో వందేభారత్‌కు హాల్ట్

మంచిర్యాల,సెప్టెంబర్ 15(సాక్ష్యం):(వందేభారత్ రైలు స్టాపేజీతో మంచిర్యాల జిల్లా ప్రజల చిరకాల కోరిక నెరవేరిందని ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. మంచిర్యాల రైల్వే స్టేషన్‌లో వందేభారత్ స్టాపేజీని కేంద్ర మంత్రి బండి సంజయ్, తెలంగాణ మంత్రి వివేక్, ఎంపీ వంశీకృష్ణ జెండా ఊపి ప్రారంభించారు. పార్లమెంట్‌లో తనకు అవకాశం వచ్చినప్పుడు మొదటి విషయం మంచిర్యాలలో వందేభారత్ ఆపాలని ప్రస్తావించినట్లు- ఎంపీ వంశీకృష్ణ తెలిపారు. రైల్వే అనుసంధానం ద్వారా ప్రతి ప్రాంతం అభివృద్ధి చెందుతుందని మంత్రి వివేక్ వెల్లడించారు. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీలో నిర్వహణ లోపాలతో ఇక్కడి రైతులకు యూరియా ఇబ్బందులు తప్పట్లేవని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. తెలంగాణకు అన్ని రకాల నిధులు అందించేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని కేంద్రమంత్రి బండి సంజయ్ తెలిపారు.



## కడియం శ్రీహరి వెంటనే రాజీనామా చేయాలి

హన్మకొండ,సెప్టెంబరు15 (సాక్ష్యం): ఎమ్మెల్యే కడియం శ్రీహరికి నీతి ఉంటే రాజీనామా చేయాలి అని మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలో పాదయాత్ర చేస్తున్న మాజీ శాసనసభ్యుడు తాటికొండ రాజయ్యను సోమవారం హనుమకొండలోని వారి ఇంటి వద్ద అక్రమ అరెస్ట్ హౌస్ అరెస్ట్ చేశారు. ఈ నేపథ్యంలో వినయ్ భాస్కర్ తాటికొండ రాజయ్యను ఇంటికి వెళ్లి కలిశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..బీఆర్ఎస్ పార్టీ, కారు గుర్తు పై గెలిచిన కడియం శ్రీహరి పార్టీ మారడం ఏ విలువలకు నిదర్శనమని ప్రశ్నించారు. ఏ మాత్రం నైతికత ఉన్నా కడియం శ్రీహరి రాజీనామా చేసి మళ్లీ ఎన్నికల్లో పోటీ- చేయాలని డిమాండ్ చేశారు. కేవలం కడియం శ్రీహరి రాజకీయ పబ్బం గడుపుకునేందుకే పార్టీ మారాడని, నీతి వాక్యాలు వల్లించే కడియం శ్రీహరి అవినీతి చక్రవర్తి అని విమర్శించారు. బిడ్డ రాజకీయ భవిష్యత్తు కోసం అవకాశమిచ్చి ఆదరించిన కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీకి వెన్నుపోటు పొడిచారని మండిపడ్డారు. కడియం శ్రీహరి ఏ పార్టీలో ఉన్నారన్న విషయంపై ఆయన మాట్లాడుతున్న తీరు ఊసరవెల్లిని మించుతోందని ఎద్దేవా చేశారు.

# పేద ప్రజలకు అండగా నిలబడ్డాం

పాట్నా,సెప్టెంబర్ 15(సాక్ష్యం): పేద ప్రజలను ఆదుకోవడమే తన ధ్యేయమని ప్రధాని మోదీ పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఇప్పటివరకు నాలుగు కోట్ల పక్కా గృహాల పంపిణీ చేపట్టామని, మరో మూడు కోట్ల ఇళ్లు నిర్మాణ దశలో ఉన్నట్లు- వెల్లడించారు. బిహార్‌లోని పూర్ణియాలో దాదాపు రూ.36 వేల కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేసిన అనంతరం ప్రసంగించారు. ఆర్జేడీ, కాంగ్రెస్‌ల హయాంలో రాష్ట్రంలో దుష్పరిపాలన సాగిందంటూ మండిపడ్డారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఈ పార్టీలకు ప్రజలు తగిన సమాధానం చెబుతారన్నారు. బిహార్ లో ప్రతిపక్షాలు చొరబాటుదారులను ప్రోత్సహిస్తున్నాయి. కానీ, మా సర్కారు వారిని తరిమేస్తుంది. ఆర్జేడీ, కాంగ్రెస్ ల పాలనాపరమైన వైఫల్యాల కారణంగా రాష్ట్రం చాలా నష్టపోయింది. రాష్ట్రాభివృద్ధిని వారు జీర్ణించుకోలేకపోతున్నారు. ఆ పార్టీల నేతలు కేవలం తమ కుటుంబాలను పట్టించుకుంటారు. నేను మాత్రం 'సబ్‌కా సాథ్.. సబ్‌కా విశ్వాస్'ను నమ్ముతానని మోదీ పేర్కొన్నారు. అంతకుముందు పూర్ణియా విమానాశ్రయంలో తాత్కాలిక టెర్మినల్ భవనాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సీఎం నీతీశ్ కుమార్, పౌరవిమానయానశాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు. ఆర్జేడీ, కాంగ్రెస్‌లతో గతంలో పొత్తులు కుదుర్చుకోవడంపై చింతిస్తున్నట్లు- సీఎం నీతీశ్ కుమార్ పేర్కొన్నారు. అధికారాన్ని పంచుకున్నప్పుడల్లా ఆ పార్టీలు దుర్మార్గాలకు పాల్పడ్డాయని ఆరోపించారు. తాను ఎన్డీయేలోనే ఉంటానని సభా వేదికగా ప్రధాని మోదీకి హామీ ఇచ్చారు. బిహార్‌లో తొలిసారి 2005లో జేడీయూ- భాజపా కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు- చేసింది. సొంత పార్టీ నేతల బలవంతంతో ఒకటి రెండుసార్లు వేరే కూటముల్లో చేరాను. కానీ, అదంతా గతం. ఆ పార్టీలతో ఎప్పుడూ సౌకర్యంగా లేను.

## రజాకార్లను తరిమికొట్టిన చరిత్ర కమ్యూనిస్టులదే

చౌటుప్పల్ సెప్టెంబర్ 15 (సాక్ష్యం )

తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం నవాబును రజాకార్లను తరిమికొట్టిన చరిత్ర కమ్యూనిస్టులదే అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవాల సందర్భంగా సోమవారం చౌటుప్పల్ పట్టణంలోని తెలంగాణ సాయుధ పోరాట యోధుడు బొమ్మగాని ధర్మభిక్షం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాట యోధుల వల్లే దున్నే వాడికి భూమి దక్కడంతో పాటు వెట్టిచాకిరి విముక్తి కలిగిందని, వేలాది గ్రామాలు నిజాం కబంధహస్తాల



నుండి విముక్తి చెందాయని, సాయుధ పోరాటంలో 4500 కమ్యూనిస్టులు అమరులయ్యారని వారి చరిత్రను భావితరాలకు తెలియజేసేందుకు కమ్యూనిస్టులంతా కృషి చేయాలని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధులు చూపించిన ధైర్యం, నిబద్ధత, త్యాగనిరతి ప్రజలందరికీ ఎప్పటికీ స్ఫూర్తినిస్తుందని, రాచరికనికి వ్యతిరేకంగా సాగిన పోరాటాన్ని నేడు మతపరమైన పోరాటంగా చిత్రీకరించేందుకు కుట్రలు జరుగుతున్నాయని అన్నారు. దీనిని మేధావులంతా తిప్పికొట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మున్సిపల్ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, ఏఐటిసి జిల్లా ఉపాధ్యక్షుడు పిల్లి శంకర్, ఉడుత రామలింగం, ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండూరు వెంకటేష్, టంగుటూరు రాములు, బద్దుల సుధాకర్, దాసరి అంజయ్య, నీళ్ల బిక్షపతి,కుంటి పాపయ్య, సింగపంగ బుచ్చయ్య,పాపగల శంకరయ్య,బెదరకోట యాదయ్య, కేతరాజు శేఖర్ , యాదగిరి, రమేష్ , శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని పుట్టినరోజు సందర్భంగా పక్షం రోజుల సేవా కార్యక్రమాలు నిర్వహించాలి

చిట్యాల సెప్టెంబర్ 15(సాక్ష్యం)

భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా బిజెపి పార్టీ ఆదేశానుసారం పక్షం రోజులు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా ఉపాధ్యక్షులు మైలా నరసింహ అన్నారు. చిట్యాల పట్టణంలో వ్యవసాయ మార్కెట్లో నిర్వహించిన సేవా పక్షం పట్టణ కార్యశాల



కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఈ సేవా కార్యక్రమంలో భాగంగా రక్తదాన శిబిరాలు నిర్వహించాలి ప్రతిభగల దివ్యాంగులకు సత్కారాలు ప్రతి బూత్ లో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవ సందర్భంగా ప్రతి బూత్ లో జాతీయ జెండా ఆవిష్కరణ చేయాలని అన్నారు. అలాగే అక్టోబర్ 2 గాంధీ జయంతి,లాల్ బహుదూర్ జయంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని పిలుపునివ్వడం జరిగింది. పట్టణాధ్యక్షుడు గుండాల నరేష్ మాట్లాడుతూ ప్రజా సమస్యల మీద నిరంతర పోరాటం చేస్తూ పట్టణ కేంద్రంలో సేవా కార్యక్రమాలు చేస్తూ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో అన్ని వార్డులో పోటీ చేసి గెలిచే విధంగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సి మోర్చా రాష్ట్ర కార్యదర్శి మహా శ్రీనివాస్,సీనియర్ నాయకులు కన్నబోయిన మహాలింగం,బొడిగ అశోక్,కునూరు సంజయ్ దాస్,పల్లె వెంకన్న,కందాటి చంద్రారెడ్డి,శ్రీను,ఈడుదుల మల్లేష్,కన్నెబోయిన మురళి,దామరోజు నాగరాజు,వైరాల రాహుల్,బెల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

చిట్యాల సెప్టెంబర్15(సాక్ష్యం):

చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన ఏర్పుల అంజమ్మ సంతాప సభలో పాల్గొని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన



జిల్లా కాంగ్రెస్ నాయకులు అంతటి పారిజాత నరసింహ గౌడ్ అనంతరం ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశానుసారం ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మారగోని యాదయ్య,చీమల వీరేశం,టెకుల అంజిరెడ్డి,ఏనుగు సుధాకర్ రెడ్డి,కాటం సత్తయ్య,అంతటి శోభా వెంకటేష్,మెడబోయిన సత్తయ్య,మల్లేష్ అంశాల శ్రవణ్ కుమార్,గోలి నరేష్,ఉంగరాల పటేల్,మారగొని అశోక్,ఏర్పుల రామలింగయ్య,తాటికొండ రాజు,గోలి సురేష్,గోలి అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశము మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించడానికి సిద్ధంగా ఉంది

**ఘనంగా మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవం**

**గ్రామీణ యువతను ఉద్ధరించడంలో మహాత్మా గాంధీ యూనివర్సిటీ పాత్ర ప్రశంసనీయం**

**అభివృద్ధి సమాజం లోని ప్రతి వర్గానికి చేరినప్పుడే అర్థవంతంగా ఉంటుంది**

**గవర్నర్ జిష్ణు దేవ్ శర్మ**






నార్కట్ పల్లి, సెప్టెంబర్ 15(సాక్ష్యం):

విద్యారంగం,పరిశోధన, ఆవిష్కరణలు సేవా కార్యకలాపాలలో అద్భుతమైన పురోగతి సాధిస్తునది మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం అని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ వర్మ అన్నారు. నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి మండలంలో ఉన్న మహాత్మాగాంధీ విశ్వ విద్యాలయ 4వ స్నాతకోత్సవానికి ఆయన హాజరయ్యారు ముందుగా ఆర్ట్స్ కాలేజ్ వద్ద రాష్ట్ర గవర్నర్ పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ కు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఐఏఎస్, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపిఎస్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, అదనపు కలెక్టర్లు జె శ్రీనివాస్, నారాయణ అమిత్ తదితరులు పుష్పగుచ్చాలు అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్ర గవర్నర్ యూనివర్సిటీ ఇండోర్ స్టేడియం వద్ద మొక్కలు నాటారు. తదనంతరం 22 మందికి పీహెచ్ డి అవార్డులను,57 మందికి గోల్డ్ మెడల్స్ ను ప్రధానం చేసి మాట్లాడాతు మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం గ్రామీణ వాతావరణంలో ఉంటూ తెలంగాణ అంతటా గ్రామాల నుండి ఎక్కువ మంది విద్యార్థులను ఆకర్షిస్తున్నదని అన్నారు చాలామంది మొదటి తరం అభ్యాసకులు,సహజమైన ప్రతిబంధకాలతో ఇక్కడికి వచ్చి అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నారని అయినప్పటికీ,మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఎదగడానికి ఒక పోషణ వేదికను నిరంతరం అందిస్తున్నదని గ్రామీణ యువతను ఉద్ధరించడంలో సమాజంలో అర్థవంతమైన భాగస్వామ్యం కోసం వారిని సిద్ధం చేయడంలో యూనివర్సిటీ పాత్ర నిజంగా ప్రశంసనీయమని కొనియాడారు. ఒక దశాబ్దానికి పైగా,మహాత్మా గాంధీ విశ్వ విద్యాలయం జాతి నిర్మాణానికి గణనీయంగా దోహదపడిన గ్రాడ్యుయేట్లను తయారు చేస్తున్నదని,విశ్వవిద్యాలయాన్ని జాతీయ స్థాయి విద్యా సంస్థగా తీర్చిదిద్దడంలో బలమైన పూర్వ విద్యార్థుల నెట్‌వర్క్‌లను పెంపొందించడం కొనసాగించాలని మద్దతును ఉపయోగించుకోవాలని అన్నారు. భారతదేశం ఇప్పుడు ప్రపంచంలోనే నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించి ఐదు ట్రిలియన్ డాలర్ల మైలురాయి వైపు క్రమంగా ముందుకు సాగుతోందని త్వరలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించడానికి సిద్ధంగా ఉందన్నారు. అభివృద్ధి సమాజం లోని ప్రతి వర్గానికి చేరినప్పుడే ఈ పెరుగుదల అర్థవంతంగా ఉంటుందని,గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్‌లో భారతదేశం ర్యాంక్ 2015లో 81వ స్థానంలో ఉండగా ఇటీవలి సంవత్సరాలలో 39వ స్థానానికి మెరుగుపడిందని గమనించడం సంతోషంగా ఉందని,ఈ పురోగతి పెరుగుతున్న ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్‌ను ప్రతిబింబిస్తుందన్నారు. డాక్టర్ ఎ.పి.జె. అబ్దుల్ కలాం చెప్పినట్లుగా "కలలు కనండి, కలలు ఆలోచనలుగా రూపాంతరం చెందుతాయి ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయన్నారు. ప్రతి ఒక్కరు వీటిని పాటించాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ ఐఐటీ డైరెక్టర్ బిఎస్ మూర్తి గవర్నర్ ఏ డి సి భవాని ప్రసాద్,రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ కమిషనర్ ఐఏఎస్ దేవసేన,ఉపకులపతి ఖాజా అల్తాఫ్ హుస్సేన్, రిజిస్ట్రార్ అల్వాల రవి నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, మహాత్మా గాంధీ యూనివర్సిటీ తొలి వీసి ప్రొఫెసర్ గంగాధర్, పూర్వ రిజిస్టర్లు ప్రొఫెసర్ నరేందర్ రెడ్డి ప్రొఫెసర్ ఉమేష్ కుమార్ తోపాటు ఎం జి యు



రిజిస్టర్ ప్రొఫెసర్ అల్వాల రవి పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ జి ఉపేందర్ రెడ్డి అసిస్టెంట్ పరీక్షల నియంత్రణ అధికారి లక్ష్మీప్రభ సంధ్యారాణి, ప్రవళిక, ఇన్ఫ్రాస్ట్రక్చర్ డైరెక్టర్ ప్రొఫెసర్ ప్రొఫెసర్ ఆకుల రవి , ఐక్యుఏసి డైరెక్టర్ డాక్టర్ మిర్యాల రమేష్ కుమార్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ పి మద్దిలేటి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ బి ధర్మానాయక్,యూనివర్సిటీ వివిధ విభాగాల బీన్స్ ప్రొఫెసర్ కొప్పుల అంజిరెడ్డి ప్రొఫెసర్ రేఖ, యూనివర్సిటీ వివిధ విభాగాల అధికారులు యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపల్, యూనివర్సిటీ అనుబంధ కళాశాలల కరస్పాండెంట్లు, ప్రిన్సిపల్, కాన్వకేషన్ బంగారు పథకాల దాతలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగం లోకి మతోన్మాద బిజాలు నాటుతున్న బిజెపి పై బలమైన పోరాటాలు చేయాలని పిలుపు

### శాస్త్రీయ విద్యావిధానం కై విద్యార్థి లోకం ఉద్యమించాలి

### డివైఎఫ్ఐరాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్

చండూరు, సాక్ష్యం:

భారత విద్యార్థి పేడరేషన్ ఎస్ఎఫ్ఐనల్లగొండ జిల్లా స్థాయి విద్యా




వైజ్ఞానిక శిక్షణ తరగతుల రెండవరోజు డివైఎఫ్ఐరాష్ట్ర అధ్యక్షా కార్యదర్శులు కోట రమేష్, ఆనగంటి వేంకటేష్ మతం- మతోన్మాదం, సోషలిజం విశిష్టత ఔన్నత్యం క్లాస్ బోధించడం జరిగింది. అనంతరం విద్యార్థి నాయకులు నుద్దేశించి వారు మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దేశంలో విద్యారంగం లోకి మతోన్మాద కాషాయికరణ బిజాలు నాటుతూ విద్యార్థి లోకానికి మూడ విశ్వాసాలు మూఢనమ్మకాలు బోధిస్తూ విద్యార్థులు కు ఆశాస్త్రీయమైన అలవాటును సమాజానికి ఉపయోగపడని విషయాలను బోధిస్తూ ఈ దేశంలో విద్యా రంగాన్ని 20 సంవత్సరాల వెనక్కి తీసుకోబోతూ విద్యారంగంలోకి నూతన జాతీయ విద్యా విధానం అమలు చేయడం కోసం బిజెపి ప్రభుత్వం కంకణం కట్టుకుందని దానికి వ్యతిరేకంగా విద్యార్థులందరు%ఎ% సంఘటితమై విద్యారంగంలోకి మతోన్మాద కాషాయీకరణ నీడలు రాకుండా పోరాడాల్సిన బాధ్యత నేటి విద్యార్థి లోకం పై ఉందన్నారు. దేశంలో రాష్ట్రంలో పాలక ప్రభుత్వాలు విద్యారంగాన్ని తీవ్రమైన నిర్లక్ష్యం చేస్తూ విద్యారంగాన్ని పూర్తిగా ప్రైవేట్ కార్పొరేట్ చేతుల్లో అప్పగించడం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కంకణంకట్టుకున్నాయని అన్నారు. విద్య అనేది అంగడిలో సరుకుగా మార్చుతూ ఎస్సీ, ఎస్టీ. బీసీ. పేద మధ్యతరగతి విద్యార్థులకు చదువు అందని ద్రాక్ష లా మార్చుకున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయకుండా పేద మధ్యతరగతి విద్యార్థులు చదువులు ఏ విధంగా ముందుకు పోతాయో రాష్ట్ర ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ చేయడం జరిగింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి ఉన్నప్పటికీ రాష్ట్రంలో బిజెపి పాలిత రాష్ట్రాలలో అమలు జరుగుతున్న నూతన విద్యా విధానాన్ని అమలు చేయడం కోసం రేవంత్ రెడ్డి బిజెపి బాటలో నడుస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అంతరిస్తున్న విద్యావ్యతిరేక విధానాల పైన విద్యార్థి ఉద్యమాల వేగుచుక్క ఎస్ఎఫ్ఐ రాష్ట్రవ్యాప్తంగా దేశవ్యాప్తంగా విద్యార్థులందరినీ ఏకం చేసి అందరికీ శాస్త్రీయ విద్యా విధానం అమలు చేయడం కోసం మరియు చదువుకున్న ప్రతి ఒక్క విద్యార్థి యువకులకు విద్యా ఉద్యోగ అవకాశాలు కల్పించడం కోసం పాలక ప్రభుత్వాలపైన బలమైన సమరశీల పోరాటాలు చేయాలని పిలుపు నివ్వడం జరిగింది. గతం లో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులను నిరుద్యోగులను మోసం చేయడంలో దొందు దొందే అన్నట్లే వ్యవహరిస్తూ విద్యార్థులతో నిరుద్యోగుల జీవితాలతో చలగాటమాడుతున్నారని అన్నారు. విద్యార్థులు నిరుద్యోగులు తలుచుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించడం ఖాయమని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మం పాటి శంకర్ రాష్ట్ర గర్ల్స్ కోకన్వీనర్ రాష్ట్ర కమిటీ సభ్యులు కుర్ర సైదానాయక్,కుంచం కావ్య స్పందన, బుడిగ వేంకటేష్ కోరే రమేష్ ,ముస్కు రవిందర్, మారుపాక కిరణ్, నవదీప్, జగన్ నాయక్ జగదీష్ ,వీరన్న , ప్రసన్న, ప్రణిత్ ,రమేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు



## విద్యార్థులు మంచిగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

### – భువనగిరి డిసిపి ఆకాంక్ష్ యాదవ్

చౌటుప్పల్ సెప్టెంబర్ 15 (సాక్ష్యం )

విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలనిహా భువనగిరి డిసిపి ఆకాంక్ష్ యాదవ్ అన్నారు. సోమవారం చౌటుప్పల్





మండలం దేవలమ్మ నాగారం ప్రభుత్వ పాఠశాలలో ప్రకాశం ఇన్స్టిట్యూట్ ఆఫ్ డెవలప్మెంట్ స్టడీ ట్రస్టు వారు సుమారుగా 1,20,000 /- రూపాయల విలువైన వైట్ యూనిఫామ్స్ ప్రభుత్వ ప్రైమరీ విద్యార్థులకు, హైస్కూల్ విద్యార్థులకు భువనగిరి డిసిపి ఆకాంక్ష్ యాదవ్ చేతుల మీదగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు స్కూల్ యూనిఫార్మ్స్ అందజేసిన ప్రకాశం ఇన్స్టిట్యూట్ ఆఫ్ డెవలప్మెంట్ స్టడీ ట్రస్ట్ వారిని ఈ సందర్భంగా అభినందించారు. విద్యార్థులు కష్టపడి చదివి ప్రభుత్వ పాఠశాలకు వారి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని సూచించారు. విద్యార్థులు ప్రదర్శించిన సంస్కృతిక కార్యక్రమాలు చూపరులను అలరించాయి. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎలికట్టే గురువా రావు, చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డి, రిటైర్డ్ ప్రొఫెసర్ అండ్ ట్రస్ట్ చైర్మన్ పి మోహన్ రావు, టంగుటూరి ప్రకాశం పంతులు మనుమడు ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి టంగుటూరు శ్రీరామ్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

లైంగిక వేధింపుల కేసులో

## నిందితునికి 21 సం.కారాగర శిక్ష

- సంచలన తీర్పు వెల్లడించిన ఫోక్సో న్యాయస్థానం
- నిందితునికి శిక్షతో గ్రామస్తుల హర్షం



**చిట్యాల సెప్టెంబర్ 15(సాక్ష్యం)** మైనర్ బాలిక లైంగిక వేధింపుల కేసులో 21 ఏళ్ల కారాగార శిక్ష విధిస్తూ నల్లగొండ పోక్సో న్యాయస్థానం ఇన్చార్జి జడ్జి రోజా రమణి సంచలన తీర్పును వెల్లడించారు. చిట్యాల మండలం వనిపాకల గ్రామానికి చెందిన దోమల రాములు మూడవ తరగతి చదువుతున్న 8 ఏళ్ల మైనర్ బాలిక ఇంట్లోకి పి(బ్రవరి 1వ తేది 2018 న తాగిన మైకంలో అక్రమంగా ఇంట్లోకి ప్రవేశించి సదరు మైనర్ బాలిక టీవి చూస్తుండగా బెదిరించి, లైంగిక దాడి చేశాడని, ఈ ఘటనపై బాధితురాలి తండ్రి చిట్యాల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. విచారణ జరిపించిన పోలీస్ లు చిట్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో ఫి(బ్రవరి 11, 2018న పోక్సో యాక్ట్ 2012 క్రింద కేసు నమోదు చేశారు.ఎనిమిది ఏండ్ల సుదీర్ఘ విచారణ అనంతరం పోక్సో న్యాయస్థానం ఈనెల 15న తీర్పు వెల్లడించడం జరిగింది. ఈ కేసులో నిందితునికి 21 సంవత్సరాల కారాగార శిక్ష,30వేల రూపాయల జరిమానా విధించారు. బాధితురాలికి పది లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని ప్రకటించింది. ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరపున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వేముల రంజిత్ కుమార్ వాదనలు వినిపించారు ఈ కేసులో ఐ వోలుగా కె భాస్కర్ రెడ్డి,డి సైదులు బాబు, కె.పాండు రంగారెడ్డి,భరోసా లీగల్ ఆఫీసర్ మామిడి కల్పన కీలకంగా వ్యవహరించారు. ఈ తీర్పు లైంగిక వేధింపులకు పాల్పడే వారికి గుణపాఠంగా మారిందని ప్రజలు పేర్కొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల నూతన కమిటీ ఎన్నిక





**చిట్యాల సెప్టెంబర్ 15(సాక్ష్యం)బీ** ఇండ్ల నిర్మాణంలో వాడే ముడి సరుకల ధరలు భారీగా పెరగడంతో మధ్య తరగతి ప్రజలు, చిన్న స్థాయి బిల్డర్ లు నిర్మాణ పనులు మానేయటంతో, భవన నిర్మాణ కార్మికులు పనులు కోల్పోయారని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ ఆవేదన వ్యక్తం చేశారు.చిట్యాల పట్టణ కేంద్రంలోని స్థానిక మేకల లింగయ్య స్మారక భవనంలో సోమవారం నాడు జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం మండల మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.భవన నిర్మాణ రంగంలో 55 సంవత్సరాలు దాటిన కార్మికులకు రూ,9000/- పెన్షన్ ఇవ్వడంతో పాటు,పనిముట్ల కొనుగోలు కి ఆర్థిక సహకారాన్ని అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జిల్లాలో పెండింగ్ లో ఉన్న భవన నిర్మాణ కార్మికుల క్లైములను తక్షణమే ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.అనంతరం చిట్యాల మండల భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) ను ఎన్నుకున్నారు తెలిపారు.నూతన కమిటీ అధ్యక్ష, కార్యదర్శిలు గా సుక్క నర్సింహా,వడ్డెపల్లి శంకర్, ఉపాధ్యక్షులు లుగా దోర్నాల సంజీవ,చిర్రబోయిన గట్టయ్య,సహాయ కార్యదర్శిలుగా వలిగొండ పరమేష్,బాతరాజు గోపాల్, కోశాధికారిగా మాదరబోయిన వెంకన్న లతోపాటు మరో ఎనిమిది మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో సంఘం మండల నాయకులు బండ నర్సింహా,జె సత్య నారాయణ,ఉప్పలపల్లి లింగస్వామి,ఎరసాని రాములు, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది




**కోదాడ సెప్టెంబర్ 15 (సాక్ష్యం)** క్రైస్తవుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే పద్మావతి అన్నారు. క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ ద్వారా పదిమంది లబ్ధిదారులు కు సోమవారం ఎమ్మెల్యే చేతుల మీదుగా కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. కోదాడ నియోజకవర్గ యునైటెడ్ పాస్టర్ అసోసియేషన్ అధ్యక్షులు రేవరెండ్ వి యేసయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పద్మావతి సాదర స్వాగతం పలికారు. కోదాడ నియోజకవర్గ యునైటెడ్ పాస్టర్ అసోసియేషన్ అధ్యక్షులు రేవరెండ్ వి యేసయ్య మాట్లాడుతూ ఏసు ప్రభువు ఆశీస్సులు అందరిపై ఉండాలని ప్రార్థించారు. సూర్యపేట జిల్లా మైనార్టీ చైర్మన్ శ్రీనివాస్ నాయక్ , ప్రభుదాస్, సెక్రటరీ రాజేష్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ జి డేవిడ్ రాజారావు గౌరవ అధ్యక్షులు జి ఆర్ అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**చౌటుప్పల్ సెప్టెంబర్ 15 (సాక్ష్యం)** చౌటుప్పల్ మండలంలోని కొయ్యలగూడెం ఉన్నత పాఠశాలలో 1979- 1980 బ్యాచ్కు చెందిన పూర్వ విద్యార్థులు రెక్కల సత్తిరెడ్డి ఫంక్షన్ హాల్ లో సోమవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.45 సంవత్సరాల తర్వాత కలుసుకున్న స్నేహితులు తాము చదువుకున్న రోజులను గుర్తు చేసుకున్నారు. ఒకరిని ఒకరు పలకరించుకుంటూ తమ జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో జైపాల్ రెడ్డి, ముత్యం రెడ్డి, సురేందర్, భాస్కర్, గోవర్ధన్,బిక్షపతి, శ్రీనివాస్ రెడ్డి, అర్చన, స్వరూప, అనసూయ, భూపాల్ రెడ్డి, భగవంతు రెడ్డి, రామాంజయ చారి, రాజేశ్వరి, గోపాల్, సత్తిరెడ్డి,రాములు, బుచ్చిరెడ్డి, మధుసూదనా చారి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ సీనియర్ నాయకుడు

## ఇంట్లో ఎమ్మెల్యే పద్మావతి అల్పాహారం





**కోదాడ సెప్టెంబర్ 15 (సాక్ష్యం)** ంకోదాడ మండల పరిధిలోని గుడిబండ గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తుమాటి నాగిరెడ్డి ఝాన్సీ నివాసానికి ఎమ్మెల్యే పద్మావతి సోమవారం హాజరై వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. వారితో ముచ్చటించిన తర్వాత ఎమ్మెల్యే అల్పాహారం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కుక్కడపు నాగరాజు కుక్కడపు సైదులు చింత సత్యనారాయణ రెడ్డి ఇర్ల నవరత్నారెడ్డి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో శ్రమదానం



**కోదాడ సెప్టెంబర్ 15 (సాక్ష్యం)** ంసూర్యాపేట జిల్లా కోదాడ మున్సిపాలిటీ బాలాజీ నగర్ కె ఆర్ ఆర్ కాలేజీ ఆవరణలో రైతు కెనాల్ కాలువలో పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు సోమవారం తొలగించారు. సూర్యాపేట జిల్లా కన్వీనర్ వంగవీటి శ్రీనివాసరావు, కో కన్వీనర్ జల్లా జనార్దన్ రావు, కోదాడ పట్టణ సేవ పక్షం కన్వీనర్, జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడు , వంగాల పిచ్చయ్య, కెఆర్ఆర్ కళాశాల విద్యార్థులు, గ్రామ పెద్దలు బిజెపి నాయకులు పాల్గొన జరిగినది.

విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు పంపిణీ

## చేసిన పిఎసిఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి



**కోదాడ సెప్టెంబర్ 15 (సాక్ష్యం)** కోదాడ మండలంలోని గుడిబండ గ్రామ ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రాథమిక పాఠశాల లో కోదాడ పిఎసిఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి సోమవారం పెన్నులు పుస్తకాలు పంపిణీ చేశారు. పిఎసిఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి తన స్వంత ఖర్చులతో పెన్నులు, పుస్తకాలు పంపిణీ చేయడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు సరిత రాధా నరసింహారావు రాకేష్ రెడ్డి పార్వతి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా కొలను

## వెంకటేష్ గౌడ్ పుట్టిన రోజు వేడుకలు



**చిట్యాల సెప్టెంబర్ 15 (సాక్ష్యం)** బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కొలను వెంకటేష్ గౌడ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తన నివాసంలో వెంకటేష్ గౌడ్ ని సన్మానించి కేకు కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ నాయకులు స్వామి,మారగోని శివ శంకర్,అంతటి కిరణ్,శివ,సింధె అంజనెయులు,అంతటి వెంకటేష్,కందుల కిరణ్, రాంబాబు కొలను శీను, కత్తుల శ్రీను, మేడి ఉపేందర్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షానికి ముంపుకు గురైన

## కాలనీలను సందర్శించిన కార్పొరేటర్

**అల్వాల్ సర్కిల్ సెప్టెంబర్ 15 (సాక్ష్యం న్యూస్)** మల్కాజ్గిరి నియోజకవర్గం పరిధిలోని వెంకటాపురం డివిజన్ లో రాత్రి కురిసిన భారీ వర్షానికి



శ్రీనివాస నగర్ కాలనీ, జోషి నగర్, వెస్ట్ వెంకటాపురం రోడ్ నెంబర్ 18 లోని పలు ఇళ్లల్లోకి వర్షపు నీరు చేరిన ప్రాంతాలను కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాల్వల రిటర్నింగ్ వాల్స్, రోడ్లకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను కోరారు. .ఈ కార్యక్రమంలో ఏఈ అరుణ్, వర్క్ ఇన్స్పెక్టర్ వెంకట్రావు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

సదాశివపేట బసవ సేవ సాదన్ ఫంక్షన్ హాల్లో

## బీజేపీ కేంద్ర ప్రభుత్వం తగ్గించిన జీ ఎస్టి ధరలపై అవగాహన సదస్సు







**సదాశివపేట సాక్ష్యం న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో బసవసేవ సాధన ఫంక్షన్ హాల్లో జీఎస్టీ అవగాహన సదస్సును నిర్వహించడ%శీ% జరుగుతుందని ఈ కార్యక్రమంలో పట్టణ వ్యాపారులు ప్రజలు పెద్దలు ఎత్తున హాజరుకావాలని బిజెపి పార్లమెంట్ కన్వర్ కోవుర్ సంగమేశ్వర్ శనివారం ఒక ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపు మేరకు నిర్వహిస్తున్న జీఎస్టీ అవగాహన కార్యక్రమాన్ని ముఖ్య అతిథులుగా మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు తోట చంద్రశేఖర్ పటేల్ వేణు వేణుమాధవ్ శ్రీశైలం కొండాపూర్ జగను బిజెపి జిల్లా తదితరులు నాయకులు హాజరవుతున్నారని ఈ కార్యక్రమంలో పట్టణ వ్యాపారస్తులు పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని తదితరులు పాల్గొన్నారు

బానోత్ తుక్య నాయక్ కుటుంబాన్ని

## పరామర్శించి మనోధైర్యం తెలిపిన ఆపద్బాంధవుడు

- తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా



**సాక్ష్యం న్యూస్ ,శివంపేట.** శివంపేట మండల కేంద్రంలోని టిక్యా దేవమ్మ గూడెం తండా తాజా మాజీ సర్పంచ్ బానోత్ తుక్య నాయక్ అనారోగ్యంతో మృతి చెందారు. ఆ విషయమును తండావాసులు, శివంపేట మండల ఆపద్బాంధవుడు, సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా దృష్టికి తీసుకువెళ్లారు. తక్షణమే గిరిజన తండా అయినా టిక్య దేవమ్మ గూడెం తండా గ్రామానికి వెళ్లి ఆ కుటుంబాన్ని పరామర్శించి నేనున్నాను అని తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా ఆ కుటుంబానికి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యమే యూరియా కొరత

- ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్



**నర్సంపేట సెప్టెంబర్ 15 ( సాక్ష్యం న్యూస్ ) :** ' తెలంగాణ రాష్ట్రంలో యూరియా కొరతకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యమే కారణమని ప్రజా సమస్యలపై ఉద్యమాలను నిర్మించి పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజా వ్యతిరేక మతోన్మాద పాలకుల పార్టీలకు ప్రజలు గుణపాఠం చెప్పాలని ఎం సి పి ఐ (యు)జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ పిలుపునిచ్చారు. నర్సంపేట ఓంకార్ భవన్ లో కామ్రేడ్ సింగతి మల్లికార్జున్ అధ్యక్షతన డివిజన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వచ్చిన పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ అటు దేశంలో ఇటు రాష్ట్రంలో గాని మతం ముసుగులో కొంతమంది రాజకీయ నిరుద్యోగులు ప్రజల మధ్య మత విద్వేషాలను రెచ్చగొడుతున్నారన్నారు. ఇలాంటి వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు చైతన్యంతో ఆలోచించి ప్రజా వ్యతిరేక పాలక పార్టీలకు గుణపాఠం చెప్పాలని కోరారు. స్థానిక సమస్యలపై గ్రామాల్లో సర్వేలు నిర్వహించి పరిష్కరించే విధంగా పోరాటాలను చేపట్టాలని పిలుపునిచ్చారు. నర్సంపేట డివిజన్ లో పార్టీ పూర్వ వైభవానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, గ్రామాల్లో పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి డివిజన్ కమిటీ సభ్యుడు ముందుకు కదలి పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాపురావు, వంగల రాగసుధ, కన్నం వెంకన్న, డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజాసాహెబ్,గటికె జమున, తడుక కౌసల్య, గీసపాక కొమురయ్య, దామ సాంబయ్య, కలకోట్ల యాదగిరి, గాజుల వెంకటయ్య, అల్లి సాహెబ్,కర్నే సాంబయ్య, బత్తిని కుమారస్వామి,బుడిమె సురేందర్, సీతారాములు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

తారా ప్రభుత్వ కళాశాలలో

## అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినోత్సవం










**సదాశివపేట సాక్ష్యం న్యూస్** సంగారెడ్డి జిల్లాతారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో రాజనీతి శాస్త్ర విభాగము, ఎన్ఎస్ఎస్ విభాగాలు మరియు సామాజిక శాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినోత్సవాన్ని జరుపుకోవడం జరిగిందని ,అదేవిధంగా సత్యసాయి సేవా సమితి సహకారముతో జిల్లా స్థాయి వ్యాసరచన పోటీని నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ తెలిపినారు.ప్రపంచంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశాలన్నీ ఎక్కువగా ప్రజాస్వామిక దేశాలని, ప్రజాస్వామిక దేశాలలో ప్రజలు స్వేచ్ఛ స్వాతంత్రాలతో, సోదర భావాలతో జీవిస్తున్నారని, అమెరికా విప్లవానికి మరియు ఫ్రెంచ్ విప్లవాలకు కారణము స్వేచ్ఛ, స్వాతంత్రాలేనని వీటిని నేడు ప్రజాస్వామ్య దేశాలలోని ప్రజలు అనుభవిస్తున్నారని తెలిపినారు.ఈ అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినోత్సవ సందర్భంగా సామాజిక శాస్త్ర విభాగాలు నిర్వహించిన వక్తృత్వ, వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించడం జరిగింది. అనంతరము శ్రీ సత్య సాయి సేవా సమితి వారి ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ విభాగాలు మరియు సామాజిక శాస్త్ర విభాగాల సహకారముతో " వర్తమానంలో మన నడవడి మన భవిష్యత్తును నిర్ణయిస్తుంది" అనే అంశముపై జిల్లాస్థాయి వ్యాసరచన పోటీని నిర్వహించడం జరిగిందని, ఈ జిల్లా స్థాయిలో గెలుపొందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో పాల్గొంటారని తెలిపినారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జగదీశ్వర్, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ సుమతి దేవి, డాక్టర్ జోష్న, అధ్యాపకులు డాక్టర్ మల్లిక, డాక్టర్ వాణి, డాక్టర్ అనురాధ, దేవేందర్, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజాభివృద్ధికి మహిళా సాధికారతే ముఖ్యం

### వారితో కుటుంబమే కాదు..సమాజపురోగతీ సాధ్యం
### మహిళా సాధికారిత సదస్సులో గవర్నర్ నజీర్

తిరుపతి,సెప్టెంబర్15(సాక్ష్యం): మహిళా సాధికారత కేవలం మహిళలనే కాదు.. సమాజాన్నీ వృద్ధి పథంలో నడిపిస్తుందని ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ అన్నారు. వారికి గౌరవం లేని చోట ఎన్ని గొప్ప కార్యక్రమాలు చేసినా ఫలితం లేదని పేర్కొన్నారు.తిరుపతిలో నిర్వహిస్తున్న మహిళా సాధికార కమిటీల జాతీయ సదస్సు రెండోరోజు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సతీ సహగమనం, బాల్య వివాహాలు పురాణాల్లో కనిపించవని చెప్పారు. మన వేదాలు, ఉపనిషత్తులు మహిళలను గౌరవించాలని చెబుతున్నాయన్నారు. కుటుంబ సంతోషం ఆ ఇంట్లో మహిళల ఆనందంపై ఆధారపడి ఉంటుంది. ఇదే రాష్ట్రానికి, దేశానికి వర్తిస్తుంది. మొల్ల రామాయణం రాసిన కవయిత్రి మొల్లకు తెలుగు సాహిత్యంలో ప్రత్యేక స్థానం ఉంది. కేవలం ఆస్తుల్లో భాగస్వామ్యం లేకపోవడం వల్ల మహిళలు చాలా సార్లు తండ్రి, సోదరుడు, భర్తపై ఆధారపడతారు. పురుషాధిక్యత సమాజంలో వారికి రెండో స్థానం ఇచ్చారు. కానీ సమాజ నిర్మాణానికి మహిళలే సరైన ఆర్కిటెక్ట్‌లుఅ అని అన్నారు. భారత రాజ్యాంగం అందరినీ సమానంగా గుర్తిస్తుంది. లింగ సమానత్వానికి రాజ్యాంగంలో ప్రాధాన్యత ఉంది. మహిళలు ఎన్నో సవాళ్లను దాటి రాజకీయ, ఉద్యోగ, వ్యాపార రంగాల్లో పురుషులకు గట్టి పోటీ ఇస్తున్నారు. సుప్రీంకోర్టు అనేక తీర్పుల్లో వారి హక్కులను కాపాడేలా తీర్పులు ఇచ్చింది. ఆయా తీర్పులు హక్కులను కాపాడటంలోనే కాదు, సమాజ నిర్మాణంలోనూ కీలక పాత్ర పోషించాయి. ఛత్తీస్‌గఢ్‌లో అత్యధికంగా 14 శాతం మంది మహిళా ఎమ్మెల్యేలు ఉన్నారు. రువాండాలో 30 శాతం పార్లమెంటరీ సీట్లు-కేటాయిస్తూ చట్టం చేసిన కొద్ది కాలానికే అక్కడ వృద్ధి పెరిగింది. భారత రాజకీయాల్లో మహిళల ప్రాతినిధ్యం తక్కువ. విద్య ద్వారానే వారికి సాధికారత సాధ్యం అవుతుందని గవర్నర్ అన్నారు.

## మహిళల భాగస్వామ్యంతోనే వికసిత్ భారత్ సాధ్యం

### బాలికా విద్యకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాల్సిందే
### జాతీయ మహిళా సాధికారత సదస్సులో స్పీకర్ ఓంబిర్లా

తిరుపతి,సెప్టెంబర్15(సాక్ష్యం): మహిళల భాగస్వామ్యం లేకుండా వికసిత్ భారత్ సాధించలేమని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అన్నారు. కొన్నిచోట్ల పాఠశాలలు దూరంగా ఉండటం వల్ల కొందరు చదువుకు దూరమవుతున్నారని చెప్పారు. అలాంటి చోట సాంకేతిక సహాయంతో బాలికలు విద్యావంతులు అయ్యేలా చూడాలన్నారు. తిరుపతిలో నిర్వహిస్తున్న జాతీయ మహిళా సాధికారత సదస్సులో రెండో రోజు ఆయన మాట్లాడారు. మహిళలను సామాజిక, ఆర్థిక, రాజకీయ, క్రీడా రంగాల్లో మరింత ముందుకి తీసుకువచ్చేలా రెండు రోజుల పాటు చర్చలు జరిగాయన్నారు. ప్రతి మహిళకు భద్రత, ఆత్మ నిర్భరత అందించాలి. పంచాయతీ స్థాయిలో కంప్యూటర్ సెంటర్ ఉండేలా చూడాలి. ప్రపంచ వ్యాప్తంగా ఐటీ-, ఎకనామిక్ రంగాల్లో మహిళలు రాణిస్తున్నారు. మహిళలు ఆర్థిక స్వాతంత్ర్యం సాధిస్తే.. భారత్ ఆర్థికంగా వృద్ధి చెందుతుంది. గ్రామంలోని ప్రతి మహిళకు పని కల్పించి, ఆర్థికంగా స్వతంత్రులను చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు, ఈ కమిటీ-లు ప్రణాళికలు రూపొందించాలి. దేశంలోని ఆఖరి మహిళకు కూడా ఫలితాలు అందేలా ప్రణాళికలు ఉండాలి. పంచాయతీ, మున్సిపాలిటీ-నుంచి పార్లమెంట్ వరకు ప్రతి ఒక్కరూ మహిళల వృద్ధి కోసం కృషి చేయాలి. గ్రామీణ స్థాయి నుంచే మహిళల నాయకత్వాన్ని ప్రోత్సహించాలి. అన్ని రాష్ట్రాల్లో విమెన్ కమిటీ-లు ఏర్పాటు- చేయాలి. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు ఆర్థిక, సామాజిక స్వావలంబన సాధించకపోతే మనం వికసిత్ భారత్ కల సాకారం చేసుకోలేం' అని ఓం బిర్లా అన్నారు.

## కేంద్రమంత్రి పాటిల్‌తో సిపిఎం బృందం భేటీ

న్యూఢిల్లీ,సెప్టెంబర్ 15(సాక్ష్యం): సిపిఐ(యం) రాష్ట్ర ప్రతినిధి బృందం న్యూఢిల్లీలో కేంద్ర జలశక్తి మంత్రి సి.ఆర్.పాటిల్, స్టేట్ ప్రాజెక్టు కమిషనర్ ప్రవీణ్ కుమార్, మినిస్ట్రీ ఆఫ్ జలశక్తి జాయింట్ సెక్రటరీ ప్రదీప్‌లను కలిసి పోలవరం నిర్వాసితుల సమస్యలు విన్నవించారు. వారి సమస్యలపై మంత్రులు సానుకూలంగా స్పందించారు. సమస్యల పరిష్కారానికి ఉన్నత స్థాయి కమిటీ-ని ఏర్పాటు- చేసి పంపిస్తామని హామీ ఇచ్చారు. ఈ బృందంలో సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, కేంద్ర కమిటీ-సభ్యులు కె.లోకనాథం, పార్లమెంటు- రాజ్యసభసభ్యులు జాన్ బ్రిట్టాస్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కిల్లో సురేంద్ర, ఎ.ఎస్.ఆర్ జిల్లా కార్యదర్శి బొప్పెన్న కిరణ్ మరియు ఏలూరు జిల్లా కమిటీ- సభ్యులు డి.రమేష్ ఉన్నారు.

## మహిళలంతా కలసికట్టుగా నడవాలి


### అప్పుడే మహిళా సాధికారత సాధ్యం
### మహిళా సదస్సులో స్పీకర్ అయ్యన్నపాత్రుడు

తిరుపతి,సెప్టెంబర్15(సాక్ష్యం): మహిళలు ముందుకు వస్తేనే ఏ ప్రాంతమైనా అభివృద్ధి చెందుతుందని ఏపీ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు అన్నారు. వారు ముందున్న వ్యవహారాల్లో అభివృద్ధి సాగుతోందన్నారు. వారు చొరవ తీసుకుంటే ఏ పనైనా పూర్తి చేయగలని అన్నారు. తిరుపతిలో నిర్వహిస్తున్న మహిళా సాధికార కమిటీల జాతీయ సదస్సులో ఆయన ప్రసంగించారు. మహిళలను విద్యావంతులను చేయాలని, వారిని ప్రోత్సహించాలని పేర్కొన్నారు. ఈ సదస్సులో చర్చించిన అంశాలు కొత్త దిశను చూపిస్తాయన్నారు.మహిళలకు అన్ని రాష్ట్రాల్లో సమాన హక్కులు కల్పించాలి. విద్య, ఉపాధి అవకాశాలు అందించాలి. వారు విద్యావంతులైతే వృద్ధి సాధించగలం. ఏటా ఇలాంటి సమావేశాలు జరగాలని కోరుకుంటు-న్నాను. 3 ఏళ్లలో ఏపీకి రాజధాని సిద్ధం అవుతుంది. అప్పుడు అమరావతిలోనూ ఈ సదస్సు నిర్వహించే అవకాశం ఇవ్వాలి. అందరం కలిసి నడిస్తేనే మహిళా సాధికారత కార్యరూపం దాలుస్తుందని అయ్యన్నపాత్రుడు తెలిపారు

## ముందుండి నడిపిస్తున్న మహిళలు

### అభివృద్ధిలో వారిదే అగ్రభాగం
### మహిళా సాధికార కమిటీ ఛైర్‌పర్సన్ పురందేశ్వరి

తిరుపతి,సెప్టెంబర్15(సాక్ష్యం): మహిళలు అభివృద్ధిని ముందుండి నడిపిస్తున్నారని భాజపా ఎంపీ, పార్లమెంట్ మహిళా సాధికార కమిటీ-ఛైర్‌పర్సన్ పురందేశ్వరి అన్నారు.ప్రతిరంగంలోనూ వారు నిర్ణయాత్మక పాత్రపోషిస్తున్నారని అన్నారు. వారు ఏరంగంలోనైనా రాణించగలరని నిరూపిస్తున్నారని అన్నారు. తిరుపతిలో నిర్వహిస్తున్న మహిళా సాధికార కమిటీల జాతీయ సదస్సులో ఆమె ప్రసంగించారు. మారుతున్న సమాజానికి ఈ సమావేశం ఓ నిదర్శనంగా నిలుస్తుందని పేర్కొన్నారు. మహిళలకు సమ న్యాయం, గౌరవ జీవితం ఇచ్చేందుకు ఇలాంటివి ఉపయోగపడతాయని తెలిపారు. వికసిత్ భారత్-2047 సాధనలో మహిళలు



ముందుండి నడిపించాలి. విద్య, వైద్యం, పరిపాలన, వ్యాపార రంగాల్లో రాణించాలి. వృద్ధిలో భాగం కావడం కాదు.. ముందుండి నడిపించాలి. ఆశా కార్యకర్తల నుంచి ఐఏఎస్ వరకు మహిళల సంఖ్య పెరుగుతూ ఉంది. వర్క్ ఫోర్స్‌లో వారి సంఖ్య వృద్ధి చెందుతోంది. వారిని వ్యాపార రంగంలో ప్రోత్సహించేందుకు 70 కేంద్ర, 400 రాష్ట్ర పథకాలు ఉన్నాయి. ప్రస్తుత భారత్ ఆర్థిక వృద్ధిలో మహిళలు కీలక భూమిక పోషిస్తున్నారు. ప్రభుత్వ పథకాలు వారి వృద్ధికి ఉపయోగపడేలా మనందరం కృషి చేయాలి. ఇక్కడ నేర్చుకున్న అంశాలను మీ రాష్ట్రాల్లో అమలు చేయాలి. స్వయం సహాయక సంఘాలు, ప్రజాప్రతినిధులు ఆయా అంశాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి. ప్రతి బాలిక గొప్ప కలలు కనేలా, ప్రతి మహిళా వర్క్‌ఫోర్స్‌లో రాణించేలా కలిసి పనిచేద్దామని పురందేశ్వరి అన్నారు.

# వాట్సప్ గవర్నెన్సు ద్వారా పౌరసేవలు

**సాంకేతికతను ప్రజలకు చేరువచేశాం**

**ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేస్తేనే ఫలితాలు**

**సమర్థ నీటి నిర్వహణతో రిజర్వాయర్లు నింపాం**

**కలెక్టర్లకు సిఎం చంద్రబాబు దిశానిర్దేశం**

**అభివృద్ధి,సంక్షేమం వైపుగా కృషి**

**ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా పని**

**కలెక్టర్లు స్మార్ట్ వర్క్ అలవాటు చేసుకోవాలి**

**స్వర్ణాంధ్రప్రదేశ్-2047 లక్ష్యం కోసం పనిచేయాలి**

**కలెక్టర్ల సదస్సులో సిఎం చంద్రబాబు నాయుడు**

అమరావతి,సెప్టెంబర్15(సాక్ష్యం): వాట్సప్ గవర్నెన్సు ద్వారా పౌరసేవలు అందిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. టెక్నాలజీ ద్వరా ప్రజలకు పౌరసేవలు చేరువ చేశామని అమన్నారు. సోమవారం సచివాలయంలో కలెక్టర్ల సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో అధికారులకు సీఎం చంద్రబాబు పలు అంశాలపై మార్గనిర్దేశం చేశారు. పాలనలో మొదటి ఏడాది పరీక్షలు పూర్తి అయిపోయాయని చెప్పుకొచ్చారు. ఇంకా బాధ్యతగా పనిచేయాల్సిన సమయం వచ్చిందని తెలిపారు సీఎం చంద్రబాబు. ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేయకపోతే ఫలితాలు రావని పేర్కొన్నారు. సాంకేతికత పెరిగిన దృష్ట్యా స్మార్ట్ వర్క్ చేయాల్సిందేనని ఆదేశించారు. ఏఐ, డేటా లేక్ వంటి వాటి ద్వారా సమన్వయం చేసుకుంటూ వెళ్లాలని సూచించారు. పథకాలు, కార్యక్రమాల అమలు కోసం ఆర్టీజీఎస్ సేవలను ఉపయోగించుకోవాలని మార్గనిర్దేశర చేశారు. విజన్ రూపొందించి దానికి నిధులు కేటాయించక పోతే ఇబ్బందులు వస్తాయని చెప్పుకొచ్చారు. సంపద సృష్టించి ఆదాయాన్ని పెంచి




సంక్షేమం అమలు చేస్తామని చెప్పామని.. అదే విధంగా సూపర్ సిక్స్‌ను సక్సెస్ చేశామని ఉద్ఘాటించారు. దేశంలోనే అతిపెద్ద సంక్షేమ పథకంలో భాగంగా 64 లక్షల మంది లబ్ధిదారులకు పెన్షన్ ఇస్తున్నామని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు. తల్లికి వందనం ద్వారా చదువుకునే ప్రతి విద్యార్థికి ఆర్థికసాయం చేస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. ఏడుగురు పిల్లలు ఉన్న తల్లికి కూడా ఈ పథకాన్ని వర్తింప చేశాం. ఆ కుటుంబాల్లో సంతోషం వ్యక్తం అవుతోంది. ?విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలలకు వెళ్లే పరిస్థితులు వచ్చాయి.ఉచిత బస్సు అమలు చేయలేమని కొందరు విమర్శించారు... కానీ స్త్రీశక్తి పథకం సఫలమైందని బాబు అన్నారు. 50 శాతం మహిళలను వంటింటికే పరిమితం చేస్తే వారి శక్తియుక్తులు వృథా అవుతున్నాయి.పనిచేయగల వారిని సమర్థంగా వినియోగించుకుంటే జీఎస్డీపీ పెరుగుతుంది. ఉచిత బస్సు ప్రయాణం - స్త్రీశక్తి పథకం ఆర్థిక వ్యవస్థలో చాలా మార్పు తెస్తుందన్నారు. ఈ పథకం అమలు తర్వాత 90 శాతం మేర ఆర్టీసీలో ఆక్యుపెన్సీ పెరిగింది. ఈ సందర్భంగా ఆర్టీసీ అధికారులు, సిబ్బందికి అభినందనలు తెలుపుతున్నట్లు వెల్లడించారు. దీపం - 2 పథకం ద్వారా.. ఏడాదికి ఉచితంగా మూడు సిలిండర్లు ఇస్తున్నామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. అన్నదాత సుఖీభవ ద్వారా మొదటి విడతలో రూ.7 వేలు ఇచ్చాం. మూడు విడతల్లో రూ.20 వేలు ఆర్థిక సాయం అందిస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.ఆటో డ్రైవర్లకు కూడా రూ.15 వేలను అక్టోబరు 1 తేదీన ఇస్తాం. పీపీపీ విధానంలో పోర్టులు, ఇన్‌ఫ్రా పెరిగింది. ఆర్థిక అసమానతలు పెరుగకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనందరిదీ. సమాజంలోని అన్ని ప్రాంతాల్లోనూ అవకాశాలు రావాలి... ప్రతిఫలాలు అందాలి. గతంలో రాయలసీమ అత్యంత గడ్డు పరిస్థితిని ఎదుర్కొనే ప్రాంతం.. ఇప్పుడు కోనసీమతో సమానంగా ఉంది. ప్రపంచంలోని నలుగురు ఐటీ- నిపుణుల్లో ఒకరు భారతీయుడైతే.. అందులో ఏపీవాళ్లే ఎక్కువ ఉన్నారని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు.రాయలసీమలో డ్రిప్ ఇరిగేషన్ లాంటి విధానాలతో సమర్థనీటి నిర్వహణ ద్వారా మంచి ఫలితాలు సాధించామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. పట్టిసీమతో డెల్టాలో వాడే కృష్ణానీటిని పొదుపు చేసి శ్రీశైలం ద్వారా రాయలసీమకు నీళ్లు ఇవ్వగలిగాం. ప్రస్తుతం హంద్రీనీవా ప్రధాన కాలువను వంద రోజుల్లో పూర్తి చేసి కుప్పం వరకూ కృష్ణా నీళ్లు తీసుకెళ్లాం. గోదావరిలో వేలాది టీఎంసీల నీళ్లు సముద్రంలోకి వృథాగా పోతున్నాయి. సమర్థ నీటి నిర్వహణతో రిజర్వాయర్లు నింపాం. వాణిజ్య పంటల విషయంలోనూ సరైన సమయానికి నిర్ణయాలు తీసుకుని లాభం వచ్చేలా చేయాలి. కలెక్టర్లు బ్యూరోక్రాటిక్‌గా కాకుండా మానవీయ కోణంలో నిర్ణయాలు తీసుకుని పాలసీలు అమలు చేయాలన్నారు. ఐదేళ్లలో 25 కలెక్టర్ల కాన్ఫరెన్సులు, 125 కేబినెట్ సమావేశాలు, ఎస్ఐపీబీ సమావేశాలు నిర్వహిస్తాం. ప్రభుత్వం అందించే సేవలన్నిటిలోనూ సంతృప్త స్థాయే కొలమానం అవుతుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. వివిధ జిల్లాల కలెక్టర్లు, సిఎస్ విజయానంద్, మంత్రులు, అధికారులు పాల్గొన్నారు. ఓవైపు అభివృద్ధి చేస్తూనే మరోవైపు సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తామని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రజలు తమపై చూపిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటామని చెప్పారు. రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన కలెక్టర్ల సదస్సులో సీఎం మాట్లాడారు. కొత్తగా వచ్చిన కలెక్టర్లకు ప్రజల తరఫున చంద్రబాబు అభినందనలు తెలిపారు. పాత కలెక్టర్లు కూడా తమ పనితీరును నిరూపించుకోవాలన్నారు. జిల్లా రూపు రేఖలు మార్చే అవకాశం కలెక్టర్లకు ఉంది. పాలసీ ఇవ్వడమే కాదు.. అమలు చేయడం ముఖ్యం. పేదరిక నిర్మూలన లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇంతకుముందు హార్డ్‌వర్క్ ఉండేది. ఇప్పుడు స్మార్ట్ వర్క్ చేయాలని సూచించారు. ఎకో సిస్టమ్ తయారు చేయాలి. భారత్‌ను ప్రథమ స్థానంలో నిలపాలి. మోదీ ప్రధాని అయ్యాక 11వ ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత్.. నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తయారైంది. స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లు పూర్తయ్యే సమయానికి మన దేశం అగ్రస్థానానికి చేరుకుంటుంది. నిర్దిష్టమైన ఆలోచనతో ముందుకెళ్తే ఏదైనా సాధించగలుగుతాం అన్నారు. 1991కి ముందు సంస్కరణలు రాలేదు. అప్పుడు ఆర్థిక వృద్ధి రెండు లేదా మూడు శాతం ఉండేది. దేశ వృద్ధి రేటును చూసి అప్పుడు కొందరు ఎగతాళి చేసేవారు.

టెక్నాలజీపై మాట్లాడితే అవహేళన చేశారు. సంస్కరణలపై మాట్లాడితే చాలా మంది వద్దన్నారు. ఆనాడు సంస్కరణలు వద్దన్న రాజకీయ పార్టీల మనుగడే ఇప్పుడు లేకుండా పోయింది. కేంద్ర ప్రభుత్వం నిర్దిష్టమైన విధానంతో వికసిత్ భారత్-2047 తయారు చేసింది. మనం కూడా స్వర్ణాంధ్రప్రదేశ్-2047 రూపొందించాం.. ఇది అధికారులకు భగవద్గీత, బైబిల్, ఖురాన్ కావాలి.

ప్రపంచంలో తెలుగువాళ్లు అగ్రస్థానంలో ఉండాలనేదే నా ఆలోచన. సామాజిక న్యాయాన్ని పరిగణిస్తూ సమర్థతకు పెద్దపీట వేస్తున్నాం. డబుల్ ఇంజిన్ సర్కార్.. డబుల్ డిజిట్ గ్రోత్ లక్ష్యంతో పనిచేస్తున్నాం. ప్రస్తుత వృద్ధిరేటు- 10.5 శాతంగా ఉంది. 15 శాతం వృద్ధిరేటు సాధించగలగాలి. 2029 నాటికి రూ.29 లక్షల జీఎస్డీపీ లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది. అప్పటికి రూ.4.67లక్షల తలసరి ఆదాయం లక్ష్యంగా మనం పనిచేయాలి. ఆర్థిక అసమానతలు తగ్గించేందుకు పీ4 తీసుకొచ్చాం. ప్రధాని, సీఎం తర్వాత కలెక్టర్లే అత్యంత కీలకమైన వ్యక్తులు. ప్రభుత్వ విధానాలను సక్రమంగా అమలు చేసే బాధ్యత కలెక్టర్లదని చంద్రబాబు అన్నారు.

## పేదవాడికి వైద్య కోసం 17 మెడికల్ కాలేజీలు ప్రారంభం

**పాడేరు ఏజెన్సీలో సైతం అందుబాటులోకి 50 సీట్లు**

**చంద్రబాబు ఒక్క కాలేజీ అయినా తెచ్చారా?**

**మాజీమంత్రి విడుదల రజని విమర్శలు**

గుంటూరు,సెప్టెంబర్ 15(సాక్ష్యం): వైఎస్సార్ సిపి పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రతి పేదవాడికి విద్య, వైద్య భద్రత కోసం 17 మెడికల్ కళాశాలల నిర్మాణం చేపట్టాం అని మాజీ మంత్రి విడదల రజని అన్నారు. పాడేరు లాంటి ఏజెన్సీ ప్రాంతంలో కూడా అనుమతులు తెచ్చి 50 సీట్లు-అందుబాటులోకి తెచ్చామని అన్నారు. మెడికల్ కాలేజీల వ్యవహారంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి విడదల రజిని కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర చరిత్రలో ఒకేరోజు ఐదు మెడికల్ కళాశాలలు ప్రారంభించిన ఘనత మా నాయకుడు జగన్ కే దక్కుతుంది. రూ. 8500 కోట్లతో 17 మెడికల్ కళాశాలలు తెచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నాం.. యుద్ధ ప్రాతిపదికన కళాశాలల నిర్మాణం పూర్తి చేసి పేదలకు విద్య, వైద్యం అందుబాటు-లోకి తేవాలని చూశాం. మూడు ఫేజ్ లలో 17 మెడికల్ కళాశాలల నిర్మాణం చేపట్టాలని రూట్ మ్యాప్ తో ముందుకు వెళ్ళాం. రూ. 500 కోట్లతో ఒక్కొక్క కళాశాల నిర్మాణం చేయాలని చూశాం. అప్పుడు టిడిపి నేతలు దీనిమీద బురదచల్లే ఆరోపణలు చేశారని ఆమె మండిపడ్డారు. కళాశాలలు అన్ని రకాల ఫైనాన్సియల్ అసిస్టెన్స్ తోనే పనులు ప్రారంభించి ముందుకు వెళ్ళాం. ప్రణాళికాబద్ధంగా పనులు పూర్తిచేసే దిశగా అడుగులు వేశాం. కానీ నేడు కూటమి ప్రభుత్వ నాయకులు వాటికి అనుమతులు లేవని అర్థరహిత ఆరోపణలు చేస్తున్నారని ఆమె మండిపడ్డారు. పులివెందుల కళాశాలలో మాకు సీట్లు- వద్దు అని కూటమి ప్రభుత్వం ఎన్ఎంసీకి లేఖ రాసింది. వైఎస్ కుటు-ంబం మీద ఉన్న కక్షను ఆ ప్రాంత ప్రజలపై చూపించారు. ఎన్నికల కోడ్ వచ్చే వరకు పనులు జరుగుతూనే ఉన్నాయి. ఫస్ట్ ఫేజ్లో పూర్తయిన ఐదు కళాశాలల్లో తరగతులు కూడా ప్రారంభమయ్యాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దృష్టి సారించి పనులు చేసి ఉంటే మరో



ఐదు కళాశాలల్లో 750 సీట్లు- అందుబాటు-లోకి వచ్చి ఉండేవి. థర్డ్ ఫేజ్ లో ఉన్న కళాశాలలకు సంబంధించిన మేజర్ వర్క్స్ మా హయాంలోనే పూర్తయ్యాయని వెల్లడించారు. నిర్మాణాలు జరిగిన ప్రాంతంలో కాకుండా మరోవైపుకు వెళ్లిన మంత్రులు స్విమ్మింగ్ పూల్ అంటూ ఇష్టానుసారం మాట్లాడుతున్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మెడికల్ కళాశాలల పనులను ఆపి వేశారు. అధికారులు ప్రభుత్వ ఆదేశాలతో పనులు నిలిపి వేయాలని ఉత్తర్వులు జారీ చేశారు. గొప్ప ఆశయంతో జగన్ ప్రారంభించిన పనులను నీరుగార్చారు. పీపీపీ అని చెప్పి ముసుగేసి వాళ్లకు సంబంధించిన వ్యక్తులకు అప్పగించే ప్రయత్నం చేస్తున్నారు. మెడికల్ కళాశాలలు పూర్తయితే జగన్ కు మంచి పేరు వస్తుందని కుట్రలు చేస్తున్నారు. ప్రజల్లో విపరీతమైన ఆందోళన నెలకొంది. కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం తప్పు. వైసిపి ప్రజల పక్షాన పోరాడుతుందని ఆమె అన్నారు. శాఖకు సంబంధం లేని మంత్రులు దీనిపై అపహాస్యం చేసి మాట్లాడుతున్నారు. లేనిది ఉన్నట్లు- చూపించటం అంటే గ్రాఫిక్స్... కానీ, మంత్రి ఉన్నది లేనట్లు- చూపించడం ఎంతవరకు సమంజసం అని ఆమె దుయ్యబట్టారు. స్థానిక ప్రజలను అడిగితే పనులు ఎంతవరకు జరిగాయో చెప్తారు. 14 ఏళ్ల ముఖమంత్రిగా పనిచేసిన చంద్రబాబు ఒక్క మెడికల్ కాలేజీ తెచ్చే ఆలోచన అయినా చేశారా..? అని ఆమె ప్రశ్నించారు. చిత్తశుద్ధి లేకుండా కాలేజీలు ప్రైవేటీకరణ చేసే కుట్రలు చేస్తున్నారు.. మీ నిర్ణయం తప్పు అని ఎంతవరకైనా పోరాడేందుకు మేం సిద్ధం అని ఆమె ప్రకటించారు. ప్రజల ఆరోగ్యాలను, విద్యార్థుల భవిష్యత్తును గాలికి వదిలేయాలని చూస్తున్నారు. మంత్రి సత్య కుమార్.. వైఎస్ జగన్ కు రాసిన లేఖలో వాస్తవానికి దూరంగా అనేక అంశాలు ఉన్నాయి.. మీ వల్లే మేం ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని లేఖలో ప్రస్తావించారు. ప్రైవేటీ-కరణ కరెక్ట్ అని వాళ్లకు వాళ్లే ఫిక్స్ అయ్యి నిర్ణయం తీసుకున్నారు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ చేసిన మంచి ప్రజల గుండెల్లో ఉంటు-ంది. మెడికల్ కళాశాలల పీపీపీ మోడ్ ఎక్కడా సక్సెస్ కాలేదు. పలు రాష్ట్రాల్లో ఈ విధానం -ట్రై చేసి సాధ్యం కాదని వదిలేశారు. ఈ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం తొందరపడి నిర్ణయం తీసుకుంటే మా ప్రభుత్వం వచ్చాక పీపీపీ విధానాన్ని కచ్చితంగా రద్దు చేస్తామని రజని ప్రకటించారు.

## యూరియా వాడకం తగ్గించండి

### కలెక్టర్ల సదస్సులో సిఎం చంద్రబాబు ప్రకటన

అమరావతి,సెప్టెంబర్15(సాక్ష్యం): ఏపీ సీఎం చంద్రబాబు కీలక ప్రకటన చేశారు. వచ్చే ఏడాది నుంచి యూరియా వాడకం తగ్గించే రైతులకు ప్రోత్సాహకాలు అందిస్తామన్నారు. తగ్గించే ప్రతి కట్టకు రూ.800 నేరుగా రైతుకు అందిస్తామని చెప్పారు. రైతు నష్టపోకూడదు, ప్రజారోగ్యం బాగుండాలని పేర్కొన్నారు. కలెక్టర్ల సదస్సులో వ్యవసాయ రంగంపై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. యూరియా ఎక్కువ వాడటం వల్ల క్యాన్సర్ వస్తుంది. దీని వాడకంపై రైతుల్లో చైతన్యం తీసుకురావాలి. ఏపీలో క్యాన్సర్ టాప్-5 రోగాల జాబితాలో ఉంది. వాడకం ఇలాగే కొనసాగితే క్యాన్సర్‌లో నంబర్-1కి వెళ్లిపోతాం. వచ్చే ఏడాది నుంచి ఎంతవరకు అవసరమో అంతే వినియోగించాలి. మైక్రో న్యూట్రియంట్స్ సప్లిమెంట్స్ కింద ఇవ్వాలి. యూరియా ఎక్కువ వాడితే ఎక్కువ పంట వస్తుందనుకోవడం సరికాదు. దీని అతివాడకంపై పంజాబ్‌ను కేస్ స్టడీగా చూడాలని చంద్రబాబు తెలిపారు. యూరియా వాడితే అధిక దిగుబడి వస్తుందనడం కరెక్ట్ కాదు అన్నారు. దీనికి పంజాబ్‌ను కేసు స్టడీగా తీసుకోవాలని సూచించారు. యూరియాను అవసరం మేరకే వాడాలని తెలిపారు. అయితే, రైతులు వచ్చే ఏడాది నుంచి యూరియా వాడకాన్ని తగ్గిస్తే, ఆ మేరకు ప్రోత్సాహం ఇస్తామని చెప్పుకొచ్చారు. కాగా, ప్రస్తుతం వాడుతున్న యూరియాను తగ్గించే ప్రతి కట్టకు రూ. 800 నేరుగా రైతులకు అందజేస్తామని వెల్లడించారు. మన రైతులు ఎక్కువ ఎరువులు వాడుతున్నారు, దాని వల్ల మిరప పంటను చైనా తిప్పి పంపించిందన్నారు. అలాగే, కొన్ని యూరప్ దేశాలు కూడా మన ఉత్పత్తులపై ధరలను తగ్గిస్తున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలియజేశారు. ప్రజారోగ్యం దృష్ట్యా పంటల్లో యూరియా వినియోగం తగ్గిస్తే మంచిదని చంద్రబాబు అన్నారు. యూరియా వినియోగం తగ్గించే రైతులకు ప్రోత్సాహకాలు అందజేస్తామన్నారు. ఇప్పటికే, ఏపీ క్యాన్సర్‌లో టాప్ 5 స్థానంలో ఉంది.. ఇలాగే, కొనసాగితే క్యాన్సర్‌లో ప్రథమస్థానంలోకి వెళ్తామన్నారు. త్వరలోనే దానికి సంబంధించిన విధి విధానాలను ప్రకటిస్తామన్నారు. పీఎం ప్రణామ్ కింద రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చే సబ్సిడీని రైతులకే ఇచ్చేద్దాం.. ఇక, యూరియా కొరత లేదు.. అవసరమైతే డోర్ డెలివరీ చేద్దామన్నారు. నియోజకవర్గానికో యానిమల్ హాస్టల్ నిర్మాణం చేపట్టాలని సూచించారు. అర్బన్ నియోజకవర్గాలను మినహాయించి 157 నియోజకవర్గాల్లో యానిమల్ హాస్టళ్ల నిర్మాణం చేపట్టాలి అన్నారు. అలాగే, గోశాలల నిర్మాణం వల్ల పశు సంపద రాష్ట్రానికి రిటన్ గిఫ్ట్ ఇస్తోంది.. జీఎస్డీపీ వృద్ధిలో లైవ్ స్టాక్ పాత్ర కీలకం కానుంది. పాడి పరిశ్రమ అనేది చక్కటి ఆదాయ మార్గంగా ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.

## తిరుమల బ్రహ్మోత్సవాల్లో కట్టుదిట్టమైన భద్రత

### పోలీస్, విజిలెన్స్ అధికారులతో అదనపు ఇవో సమీక్ష

తిరుమల,సెప్టెంబరు15 (సాక్ష్యం): ఈనెల 24 నుండి అక్టోబర్ 2వ తేది వరకు నిర్వహించనున్న శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల నేపథ్యంలో టీటీడీ అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో సోమవారం తిరుపతి ఎస్పీ ఎల్. సుబ్బరాయుడుతో కలిసి విజిలెన్స్, పోలీసు అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భక్తుల భద్రత, రవాణా, పార్కింగ్, క్రౌడ్ మేనేజ్మెంట్ అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా అదనపు ఈవో మీడియాతో బ్రహ్మోత్సవాల్లో తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై అధికారులతో చర్చించి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు- తెలియజేశారు. భక్తుల సౌకర్యార్థం ఏపీఎస్ ఆర్టీసీ ద్వారా రోజుకు 435 బస్సులు నడుస్తున్నాయని, దీని ద్వారా రోజుకు సుమారు 1.60 లక్షల మంది భక్తులకు పికప్, డ్రాప్ సౌకర్యం కల్పించవచ్చని చెప్పారు. తిరుపతిలోని 23 పార్కింగ్ ప్రదేశాలను వాహనాల పార్కింగ్ కోసం సిద్ధం చేస్తున్నట్లు- వెల్లడించారు. మాడ వీధుల్లోని గ్యాలరీల్లో 1.85 లక్షల నుండి 2 లక్షల వరకు భక్తులు కూర్చునే సదుపాయం ఉందని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వాహన సేవలను తిలకించేందుకు వీలుగా ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. 4200 మంది పోలీసులు, 1500 మంది విజిలెన్స్ సిబ్బందితో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు- చేస్తున్నట్లు- పేర్కొన్నారు. కమాండ్ కంట్రోల్ సిస్టమ్ ద్వారా క్రౌడ్ మూవ్‌మెంట్, రద్దీ పాయింట్లను రియల్ -టైమ్ మానిటరింగ్ చేసేందుకు చర్యలు చేపట్టామని చెప్పారు. ముఖ్యమంత్రి, రాజ్యాంగపరమైన అధినేతలు, వీఐపీల రాకపోకలకు ప్రత్యేక ఎంట్రీ-, ఎగ్జిట్ ఎ÷-లాన్ సిద్ధం చేస్తున్నట్లు- చెప్పారు. సోషల్ మీడియాలో తప్పుదారి పట్టించే ప్రచారాన్ని వెంటనే కౌంటర్ చేసేందుకు ప్రత్యేక టీమ్ లను ఏర్పాటు చేస్తున్నట్లు-తెలియజేశారు. వీలైనంత వరకు సురక్షితమైన పబ్లిక్ ట్రాన్స్ పోర్ట్ సేవలను వినియోగించు కోవాలని ఈ సందర్భంగా అదనపు ఈవో భక్తులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ సీవీఎస్వో శ్రీ మురళీకృష్ణ, అదనపు ఎస్పీ శ్రీ రామకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.



### షేక్ జాన్సీ పార్థివదేహానికి
## నివాళీలు అర్పించిన రాణా ప్రతాప్ రెడ్డి



**ఖానాపురం సెప్టెంబర్ 15 ( సాక్ష్యం న్యూస్ ) :** నర్సంపేట నియోజకవర్గం ఖానాపురం మండల మైనార్టీ నాయకులు షేక్ కలీల్ నానమ్మ షేక్ జాన్సీ అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకుని భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి బుదరావుపేటలో జాన్సీ పార్థివదేహానికి నివాళీలు అర్పించి, వారి కుటుంబసభ్యులను పరామర్శించారు.వారి వెంట ఖానాపురం మండల అధ్యక్షులు రాధారపు అశోక్ ,ప్రధాన కార్యదర్శి అనబత్తుల విజయ్,ఉపాధ్యక్షులు కొడిమ్యాల యాకస్వామి,మండల నరేష్ సీనియర్ నాయకులు యాకసాయన్న,సామ మల్లారెడ్డి,బానోత్ అనిల్, తదితరులు పాల్గోన్నారు.

## మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య హౌస్ అరెస్ట్



**హన్మకొండ సెప్టెంబర్ 15 ( సాక్ష్యం న్యూస్ ) :** వరంగల్‌లో బిఆర్ఎస్ నేతల పై అక్రమ అరెస్టులు నిర్బంధాలు కొనసాగుతు న్నట్లు తెలుస్తుంది.బిఆర్ఎస్ నేత మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్యను సోమవారం ఉదయం పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. మగాడివైతే ఎమ్మెల్యే పదవికి రాజీనా మా చేయాలని కడియం శ్రీహరి పై ఆదివారం మాజీ డిప్యూటీ సీఎం తాటికొండ రాజయ్య చేసిన వ్యాఖ్యలు స్టేషన్ ఘన్‌పూర్ నియోజక వర్గంలో సెగలు పుట్టిస్తున్నాయి. మరోవైపు బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు పరస్పరం మాటల యుద్ధానికి దిగుతున్నారు. ఈ క్రమంలోనే ఇవాళ రఘునాథపల్లి మండలంలో పర్యటనకు సిద్ధమైన తాటికొండ రాజయ్యను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. తీవ్ర ఉద్రిక్తతల వేళ అక్కడి వెళ్లడం మంచిది కాదని వారు సూచించారు. వారించినా.. వినకపోడంతో పోలీసులు రాజయ్యను గృహ నిర్బంధం చేశారు. దీంతో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు ఆందోళనకు దిగగా టెన్షన్ వాతావరణం నెలకొంది. కాగా, మాజీ డిప్యూటీ సీఎం తాటికొండ రాజయ్య ఆదివారం మీడియాతో మాట్లాడుతూ.. కడియం శ్రీహరికి సిగ్గు శరం ఉంటే.. వరంగల్ గడ్డ పౌరుషం ఉంటే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఏ పార్టీలో ఉన్నావో చెప్పు కోడానికి కూడా కడియంకు సిగ్గు లేదని.. కాంగ్రెస్ కార్య కర్తలు కూడా రాజీనామా చేయమని అని తిడుతున్న పట్టించకుకోవడం లేదని మండిపడ్డారు. కూతురు కోసం పార్టీ మారి ఏకంగా రూ.200 కోట్లకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి అమ్ముడు పోయాడని ఆరోపించారు. సుప్రీం కోర్టు ఆదేశాలను ఆమలు చేస్తూ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కడియం శ్రీహరిపై స్పీకర్ వెంటనే అనర్హత వేటు చేయాలని రాజయ్య డిమాండ్ చేశారు.

## పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రమేష్ జాన్



**ఆర్మూర్ సాక్ష్యం న్యూస్ సెప్టెంబర్15:** ఆర్మూర్ మండల పాస్టర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక సోమవారం ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి పాస్టర్స్ భవన్ లో జరిగింది. నూతన అధ్యక్షునిగా బ్రదర్ రమేష్ జాన్, ప్రధాన కార్యదర్శిగా పాస్టర్ దినకరన్ రాజ్ పాల్, కోశాధికారిగా పాస్టర్ మధు లు ఎన్నికైనారు. కాగా అధ్యక్షుడు రమేష్ జాన్ ను అసోసియేషన్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోగా, కార్యదర్శి, ట్రెజరర్ల ను ఓటు వేసి ఎన్నుకున్నారు. ఎలక్షన్ కమిటీ నిర్వాహకులుగా సునీల్, ప్రభుదాస్, దైవ చిత్తం, ఇమ్మానుయేల్ లు వ్యవహరించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు రమేష్ జాన్ మాట్లాడుతూ... రానున్న రోజుల్లో క్రైస్తవ సార్వత్రిక సంఘ క్షేమం కోసం పాటుపడతమన్నారు. తాను ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ మండల సంఘ కాపరులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దబ్బీర్‌పేట పాఠశాలలో ఘనంగా హిందీభాషా దినోత్సవ వేడుకలు



**ఖానాపురం సెప్టెంబర్ 15 ( సాక్ష్యం న్యూస్ ) :** వరంగల్ జిల్లా ఖానాపురం మండలం దబ్బీర్ పేట పాఠశాలలో ఘనంగా జాతీయ హిందీభాషా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. జాతీయ హిందీ భాషా దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దబ్బీపేటలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట రామ్ అధ్యక్షతన అంగరంగ వైభవంగా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థుల మధ్య హిందీ దివస్ వేడుకలు జరిగాయి. సొంతంగా తయారు చేసుకుని వచ్చిన ఆక్టివిటీస్ కళ్ళకు కట్టినట్టుగా ఆకట్టుకున్నాయి. విద్యార్థులు రకరకాల కూరగాయలు, పండ్లు, ఇంట్లో వాడే వస్తువులు, విద్యకు సంబంధించిన వస్తువులు, గ్రామాలలో వివిధ రకాల వృత్తుల వారు చేసే వస్తువులు, జాతీయ భాష హిందీ కి సంబంధించిన ఉపన్యాసాలు, నృత్యాలు ఆకట్టుకున్నాయి. ప్రధానోపాధ్యాయులు వెంకటరామ్ మాట్లాడుతూ జాతీయ భాష హిందీ నేర్చుకోవడం ప్రతి ఒక్కరికి ఎంతో ఉపయోగకరమైందన్నారు. హిందీ నేర్చుకుంటేమన రాష్ట్రం దాటి దేశం మొత్తం తిరిగి రావచున్నారు. హిందీ ఉపాధ్యాయులు సుధాకర్ చేసేసేవలను కొనియాడారు. పిల్లలకు హిందీ పట్ల ఉండే భయాన్ని పోగొట్టి వారిని హిందీ సులువుగా నేర్చుకునే దిశగా ప్రోత్సహించడం అనేది చాలా గొప్ప విషయం అన్నారు. హిందీ ఉపాధ్యాయులు జీ.సుధాకర్ మాట్లాడుతూ 14 సెప్టెంబర్ 1949 లో ఆర్టికల్ 343(1) పేరా 8 ప్రకారం పార్లమెంటులో హిందీని జాతీయ భాషగా గుర్తించడం జరిగిందన్నారు . హిందీ భాష చాలా సరళమైన మధురమైన భాష.ఇది దేవనగిరి లిపిలో రాయబడి విద్యార్థిని విద్యార్థులకు చదవడానికి ఆసక్తికరంగా ఉంటుందన్నారు. విద్యార్థిని విద్యార్థులందరికీ పుస్తకాలు, పెన్నులు బహుమతులుగా ప్రధానం చేశారు. విద్యార్థులకు మిఠాయిలు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎల్ .కిష్టయ్య, ఏ. మదన్ , లింగారెడ్డి, పి.భాస్కర్ , ఎల్ .లింగమూర్తి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## 6000 పెన్షన్ వెంటనే అమలు చేయాలీ



**సాక్ష్యం న్యూస్/మిర్యాలగూడ/ సెప్టెంబర్ 15** వేములపల్లి మండల కేంద్రంలో తాసిల్దార్ ఆఫీస్ ముందు ధర్నా వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో వృద్ధులకు వికలాంగులకు. వితంతువులకు పెన్షన్ పెంచాలని డిమాండ్ చేస్తూ తశీల్ధర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు ఈ కార్యక్రమని ఉద్దేశివి ఎస్ పి ఎస్ జిల్లా నాయకులు పాల్వాయి సుధాకర్ పుట్టల నాగేష్ లు మాట్లాడుతు, గత ఎన్నికల సమయంలో మ్యానిఫెస్టోలో వికలాంగులకు 6000/- వృద్ధులకు వితంతువులకు 4000/- రూపాయలు ఇస్తామని ఇపటివరకు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే పెంచాలనీ డిమాండ్ చేశారు, లేని పక్షంలో పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఉద్యమం ఉదృతం చేస్తామని హెచ్చరించారు.అనంతరం తసిల్దార్ హేమలత కు వినతి పత్రం అందించారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు పుట్టల సందీప్, విహెచ్ పీస్ నాయకులు వెంకన్న, దాసోజు వైకుంఠ చారి, సుజాత, వెంకటమ్మ, మండల నాయకులు మొండి కత్తి వీరస్వామి , అవి రెండ్ల నరసయ్య, తదితరులు పాల్గొన్నారు

## యూరియా కోసం పాఖాల రైతుల రాస్తారోకో

– జాతీయ రహదారిపై స్థంభించిన రాకపోకలు





**ఖానాపురం సెప్టెంబర్ 15 (సాక్ష్యం న్యూస్ ) :** వరంగల్ జిల్లా ఖానాపురం మండలంలోని పాఖాల ఆయకట్టు కింది రైతులు ఖానాపురం మండల కేంద్రంలో జాతీయ రహదారిపై భారీ సంఖ్యలో రైతులు మెహారించి సోమవారం రాస్తారోకో నిర్వహించారు. ఖానాపురం మండల కేంద్రంలోని రెండవ బస్టాండ్ వద్ద సుమారు రెండు గంటల పాటు రైతులు రాస్తారోకో నిర్వహించడంతో ఇరువైపుల రాక పోకలకు అంతరాయం ఏర్పడి రెండు వైపుల భారీ సంఖ్యలో వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. ఖానాపురం- నర్సంపేట ,నర్సంపేట-మహబూబాద్ ,భద్రాచలం వైపు వెళ్ళు వాహనాలు నిలిచిపోయాయి. స్థానిక ఎస్ ఐ రఘుపతి ,పోలీస్ సిబ్బంది రైతులను మెప్పించి , రాస్తారోకో విరమింప జేయడానికి నానా ఆగచాట్లు పడ్డారు. యూరియా బస్తా కోసం ప్రతిరోజు ఇబ్బంది పడాల్సిన పరిస్థితి రైతుకు తీసుకోచ్చిన ప్రభుత్వాలు ఎందుకని విమర్శించారు. ఒక్క యూరియా బస్తా కోసం నెలల తరబడి రైతులు అవస్థలు పడుతుంటే కాంగ్రెస్ నాయకులు మాత్రం లారీలు లారీల యూరియాను అక్రమంగా తరలించుకుపోతూ దందా చేస్తున్నారని బీఆర్ ఎస్ నాయకులు విమర్శించారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా వరి పంట పొట్ట దశలో ఉంది, మొక్క జొన్న కంకి వేసి దశలో ఉంది, ప్రత్తి పంట పూత మరియు కాయ దశలో ఉన్నాయి. ఈ దశలలో యూరియా సమయానికి తప్పనిసరిగా వేయాలి, ఒకవేళ యూరియా సమయానికి వేయకపోయినా లేదా ఆలస్యంగా వేసిన దిగుబడులు తగ్గుతాయి. ఇప్పటిదాకా పెట్టిన పెట్టుబడులు కూడా రావని నర్సంపేట మార్కెట్ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. అసలుకే యూరియా దిక్కులేదురా నాయనా అంటే, సందట్ల సడేమియా లాగా ఈ కాంగ్రెస్ నాయకులు వచ్చిన యూరియా ను బ్లాక్ మార్కెట్ చేసి సంచికి 400 నుండి 450 రుపాయలు తీసుకొని, అవసరం లేని మందులను అంటగడుతూ రైతులను రాబందుల్లా దోచుకుంటున్నారని విమర్శించారు. రాస్తారోకో అనంతరం యూరియా బస్తా కు టోకెన్లు ఇస్తున్నారని రైతు వేదిక వద్ద రైతులు భారులు తీరారు. అధికారులు ఎవ్వరు లేకపోవడంతో సాయంత్రం వరకు వెచి ఉండి వెనుదిరిగారు. ఈకార్యక్రమంలో బిఆర్ ఎస్ నాయకులు అబోతు ఆశోక్ ,వల్లెపు శ్రీను , రాధరపు శ్రీను ,మచ్చిక ఆశోక్ , పలువురు బీఆర్ ఎస్ నాయకులు , కాంగ్రెస్ కు చెందిన పలువురు రైతులు ,మహిళలు పాల్గోన్నారు.

## ఓమానుకోటలో ప్రతీ వార్డు పరిశుభ్రంగా ఉండాలి

– సీజనల్ వ్యాధులు ప్రభల్లెలకుండా జాగ్రత్తలు వహించాలి

– మున్సిపల్ అధికారులపై ఎమ్మెల్యే మురళి నాయక్ ఫైర్

– బతుకమ్మ పండుగ ఏర్పాట్లపై ఎమ్మెల్యే మురళి నాయక్ ఆరా

– మున్సిపాలిటీలో పారిశుధ్యం పై అశ్రద్ధ వహిస్తే చర్యలు తప్పవు





**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 15 సాక్ష్యం న్యూస్** ఎహబూబాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ సోమవారం మున్సిపల్ అధికారులతో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో జరగబోయే బతుకమ్మ పండుగ ఏర్పాట్ల గురించి మున్సిపల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వీధిలో వీధిలైట్లు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళా మణులకు బతుకమ్మ ప్రాంగణంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని అధికారులకు ఆదేశించారు. అంతేకాకుండా మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని వేజెండ్ నాన్ వెజ్ కూరగాయల మార్కెట్ కి 90 లక్షల నిధులు మంజూరు చేయించిన ఇప్పటికీ పనులు అసంపూర్తిగా ఉన్నందున మున్సిపల్ అధికారులపై ఎమ్మెల్యే మురళి నాయక్ ఫైర్ అయ్యారు వీలైనంత త్వరగా వాటి పనులు పూర్తి చేయాలని అంతే కాకుండా మున్సిపల్ పట్టణ కేంద్రంలో పారిశుధ్యం లోపిస్తుందని అధికారులు ఎవరైనా పారిశుధ్యం పనులపై పై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ డీఈ, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## వైద్య విద్య సీట్ల పై ప్రైవేటు కన్ను" హేయమైన చర్య " : వారణాసి మురళీకృష్ణ

– మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ అడ్డుకుంటాం : జై స్వరాజ్ పార్టీ

– ఎన్డీఏ కూటమి సర్కార్ " మెడికల్ ద్రోహం " : కంచర్ల నాగేశ్వరరావు గౌడ్



**ఒంగోలు బ్యూరో ఇంచార్జ్ : సాక్ష్యం** నూతన వైద్య కళాశాలలను పీపీపీ విధానంలో నడిపే దిశగా క్రమంగా అడుగులు పడుతున్నాయి.మొత్తం పది వైద్య కళాశాలలను ప్రభుత్వ,ప్రైవేటు భాగస్వామ్యంలో నిర్వహించేందుకు వీలుగా ట్రాన్సక్షన్ సర్వీస్ సంస్థను రాష్ట్ర ప్రభుత్వం టెండర్ ద్వారా ఎంపిక చేయనుంది.ట్రాన్సక్షన్ సర్వీస్ సంస్థ కళాశాలలు ఏర్పాటుకానున్న ప్రాంతాలు,వాటి ప్రాధాన్యం,ఇప్పటివరకు పెట్టిన ఖర్చు నిర్మాణాలు ఏ స్థాయి వరకు జరిగాయి వంటి అంశాలను పరిశీలించనుంది.వీటితో పాటు ఓపీ,ఐపీ,రోగ నిర్ధారణ పరీక్షలు,వాటికి అవసరమైన యంత్రాలు, పరికరాలకు ఎంత వరకు ఖర్చు పెట్టాలనే అంశాలను పరిగణనలోకి తీసుకోనుంది. చంద్రబాబు సూపర్ సిక్స్,సూపర్ హిట్ అంటూ అబద్దాలు ఆడుతున్నారని జై స్వరాజ్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు " వారణాసి మురళీకృష్ణ " సోమవారం నాడు విజయవాడలో గల జై స్వరాజ్ పార్టీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూపర్ సిక్స్ అట్టర్ ప్లాప్ అని ప్రజలు చెబుతున్నారని, అనంతపురంలో అట్టర్ ప్లాప్ సినిమాకు బలవంతపు విజయోత్సవాలు నిర్వహిస్తున్నారని " వారణాసి మురళీకృష్ణ " ఎద్దేవా చేశారు.50 ఏళ్లకే పెన్షన్ ప్రస్తావన ఎగిరిపోయిందని,ఆడబిడ్డ నిధి అంశాన్ని తీసివేశారని ఆయన విమర్శించారు.నిరుద్యోగ యువతకు రూ.3 వేల నిరుద్యోగ భృతిని సైతం తీసివేశారని చెప్పారు.5 లక్షల పింఛన్లను పీకేయడం చంద్రబాబు చేసిన మోసం కాదా..? అంటూ ఆయన ప్రశ్నించారు.రాష్ట్రంలో మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని,ఈ ప్రయత్నాలను అడ్డుకుంటామని ఈ సందర్భంగా " వారణాసి మురళీకృష్ణ " స్పష్టం చేశారు.అవసరమైతే " జై స్వరాజ్ పార్టీ " ఆధ్వర్యంలో వ్యవస్థాపకులు " కాసాని శ్రీనివాసరావు " నేతృత్వంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసన ర్యాలీలతో నేరుగా పాల్గొంటామని ఎన్డీఏ కూటమి సర్కార్కు సూటిగా సవాల్ విసిరారు.ఎవరైనా టెండర్లలో పాల్గొంటే రద్దు చేసేంతవరకు అలుపెరుగని నిత్య పోరాటం కొనసాగిస్తామంటూ ఆయన చంద్రబాబు సర్కార్ కు హెచ్చరించారు.ఈ కార్యక్రమానికి ప్రకాశం జిల్లా జై స్వరాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు " కంచర్ల నాగేశ్వరరావు గౌడ్ "నాయకులు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అశోక్ నగర్ సైనిక్ కళాశాల విద్యార్థుల ర్యాలీ



**ఖానాపురం సెప్టెంబర్ 15 ( సాక్ష్యం న్యూస్ ) :** అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినోత్సవం సందర్భంగా వరంగల్ జిల్లా ఖానాపురం మండలం అశోక్ నగర్ లోని సైనిక్ కళాశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. 2007లో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సెప్టెంబరు 15వ తేదీని అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినోత్సవంగా నిర్వహించాలని నిర్ణయించింది. ప్రజాస్వామ్య సూత్రాలను ప్రోత్సహించి మరియు సమర్థించే ఉద్దేశ్యంతో అన్ని సభ్య దేశాలను సముచిత పద్ధతిలో జరుపుకోవాలని పిలుపునిచ్చింది. ఈ స్ఫూర్తి తో ఖానాపురం మండలం అశోక్ నగర్ సైనిక్ కళాశాల విద్యార్థులు గ్రామప్రజలలో ప్రజాస్వామ్యం పట్ల అవగాహన పెంచుటకొరకు ప్రజాస్వామ్య నినాదాలతో గ్రామంలో ర్యాలీ ని చేపట్టారు. ఈ ర్యాలీ లో కళాశాల ప్రిన్సిపాల్ గట్ల సురేందర్ , డిగ్రీ వైస్ ప్రిన్సిపాల్ నలిగంటి అనూష , డిగ్రీ అధ్యాపకులు డా.. మైత్రి రాములు తదితరులు పాల్గొన్నారు.



## వికలాంగుల వితంతువుల పెన్షన్లు పెంచాలని ఎమ్మార్వో కార్యాలయం ముట్టడి

**సాక్ష్యం న్యూస్ ,శివంపేట.** శివంపేట మండల కేంద్రంలో మండల వికలాంగుల సంఘం ఆధ్వర్యంలో వితంతువులు, మరియు వికలాంగులు, వృద్ధాప్య పింఛన్లు, పెంచాలని శివంపేట మండల కేంద్రంలో మండల ఎమ్మార్వో అధికారి కమలాద్రి చారి కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వికలాంగుల ఫోరం అధ్యక్షులు బాసంపల్లిస్వామి గౌడ్, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు బొడ్డు కుమార్, అధికార ప్రతినిధి అబ్బి గారి నర్సింలు, మరియు మండలంలోని వివిధ గ్రామాల వికలాంగులు వృద్ధులు ఒంటరి స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.



# ఆపదలో.. ఆపన్న హస్తం

– ఇటీవల మృతి చెందిన సురేష్ కుటుంబానికి ఆర్థికసహాయం



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 15 (సాక్ష్యం న్యూస్ ) ఆపద సమయములో ఆపన్న హస్తం గా మారిన సంఘటన మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని మాకుల తండాలో జరిగింది. ఇటీవల మృతి చెందిన ఇస్లావత్ సురేష్ కుటుంబానికి ఆర్థిక సహాయంగా12 వేల రూపాయలను బావ సింగ్ బావ యూత్ ఆధ్వర్యంలో సురేష్ తల్లిదండ్రులు వీరన్న, పార్వతీలకు, యూత్అధ్యక్షుడు సుమన్ అందజేశారు. అనంతరం సుమన్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సురేష్ కుటుంబానికి ఆపదగా ఉ ంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో తండా పెద్దలు పాల్గొన్నారు.

### వికలాంగులకు చేయూత

# పెన్షన్ దారులకు ఇచ్చిన హామీని నెరవేర్చాలి

– పెన్షన్లు పెంచేవరకు కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరాటం ఆగదు




ఉప్పల్, సెప్టెంబర్ 15 ( సాక్ష్యం) ఎమ్మార్పీఎస్, వికలాంగుల హక్కుల పోరాట సమితి, చేయూత పెన్షన్ దారుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో వికలాంగుల పెన్షన్ 6వేలకి, చేయూత పెన్షన్ దారుల పెన్షన్లు 4వేలకి, కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెన్షన్ డిమాండ్ తో సోమవారం ఉప్పల్ మండల తాసిల్దార్ కార్యాలయం ముందు మహా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెన్షన్ దారుల పాల్గొన్నారు. ఈ కార్యక్రమం జిల్లా అధికార ప్రతినిధి కోరిపాక అంజి మాదిగ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి వికలాంగులకు చేయూత పెన్షన్ దారులకు ఇచ్చిన హామీనీ వెంటనే అమలు చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం పెన్షన్లు పెంచడంలో నిర్లక్ష్యం వాయిస్తే, ప్రభుత్వం పై పోరాటం ఉధృతం చేస్తున్నారు "అనంతరం తాసిల్దార్ కి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ మండల ఇంచార్జ్ కేశవులు, విహెచ్పిఎస్ యాదగిరి, మల్లేష్, ఎమ్మార్పీఎస్ బొడ్డు శివ, అద్వైత్, ఉప్పల్ కోఆర్డినేటర్ నాగరాజు, యాకస్వామి, నాచారం డివిజన్ అధ్యక్షుడు నాగరాజు, సంతోష్, సునీల్, శివ తదితరులు పాల్గొన్నారు.

# జింఖానా క్లబ్ ఎన్నికల్లో శివరామకృష్ణ ప్యానెల్ ఘనవిజయం



హైదరాబాద్, సాక్ష్యం హైదరాబాద్ లో ప్రతిష్టాత్మక జింఖానా క్లబ్ ఎన్నికల్లో శివరామకృష్ణ ప్యానెల్ ఘనవిజయం సాధించింది.క్లబ్ ఎన్నికల కోసం గత కొన్ని వారాలుగా సజావుగా జరిగిన ప్రచారం,అభ్యర్థుల మధ్య పోటీకి ముగింపు పలుకుతూ,సభ్యులు శివరామకృష్ణ ప్యానెల్కు మద్దతు ఇచ్చారు. ప్యానెల్లో పోటీ చేసిన అభ్యర్థులందరూ గెలుపొందడం విశేషం.ఈ ఎన్నికల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది డైరెక్టర్ పదవికి పోటీ చేసిన అయ్యప్ప సొసైటీకి చెందిన బిల్డర్ కనుమూరి నారాయణరాజు విజయం. ఆయన అత్యధిక రెండో మెజార్టీతో గెలిచి తన ప్రభావాన్ని మరోసారి చాటుకున్నారు. స్థానిక వ్యాపార,రియల్టీ వర్గాల్లో ఆయనకు ఉన్న మద్దతు,క్లబ్ కార్యకలాపాల్లో ఆయన చూపుతున్న చొరవ ఈ విజయానికి తోడ్పడినట్లు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.క్లబ్ అభివృద్ధి, సభ్యుల సౌకర్యాల పెంపు,సాంస్కృతిక కార్యక్రమాల ప్రోత్సాహం వంటి అంశాలను ముందుంచిన శివరామకృష్ణ ప్యానెల్కి ఎన్నికల్లో సభ్యులు పూర్తి విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ విజయంతో కొత్త బృందంపై క్లబ్ సభ్యులలో భారీ అంచనాలు నెలకొన్నాయి. కనుమూరి నారాయణరాజు గెలుపు సందర్భంగా ఆయన అనుచరులు, అభిమానులు, వ్యాపార వర్గాలు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. జింకానా క్లబ్ భవిష్యత్తు అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

# బిజెపి గిరిజన మూర్ఛ రాష్ట్ర నూతన అధ్యక్షుడు రవి నాయక్ను సన్మానించిన గోపాల్ గౌడ్



సికింద్రాబాద్, సెప్టెంబర్ 15 (సాక్ష్యం) ...బిజెపి గిరిజన మోర్చ రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన నాచారం డివిజన్ సీనియర్ నాయకులు నేనావత్ రవినాయక్ ను బిజెపి జిల్లా నాయకులు మర్యాద పూర్వకంగా కలసి శాలువతో సత్కరించారు. పార్టీ సిధాంతాలకు కట్టుబడి పనిచేసిన వారిని గుర్తించి గౌరవిస్తుందని , మున్ముందు ఇంకా ఉన్నత పదవులు అధిరోహించాలాలని,పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నాయకులు చంద్రమౌళి, రాజిరెడ్డి, హన్మంత్ బిరాధర్, యోగేశ్వర్ రెడ్డి,శ్రీధర్ రెడ్డి, గంధమల్ల గోపి, వేణుగోపాల్, క్రాంతి కుమార్, మంజుల వాణి, కళావతి లావణ్య,అరుణ ఇతర నాయకులు పాల్గొన్నారు.

# విజ్ఞాన్ స్కూల్లో ఘనంగా హిందీ దివస్



నారాయణ ఖేడ్ సెప్టెంబర్ 15( సాక్ష్యం న్యూస్ ) నారాయణఖేడ్ పట్టణంలోని విజ్ఞాన్ ప్రైవేట్ పాఠశాలలో కరస్పాండెంట్ జి. సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం హిందీ దివస్ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందీ దేశ జాతీయ భాషగా ఉన్న ప్రాధాన్యం, ప్రతి ఒక్కరూ హిందీ నేర్చుకోవలసిన అవసరాన్ని విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు హిందీ భాష ప్రాముఖ్యతపై ప్రసంగాలు, వ్యాసరచనలు, కవితా పఠనాలతో ఆకట్టుకున్నారు. అనంతరం ఉ పాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విశ్వనాథ్, ఉ పాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్య, వైద్యం పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి: జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్










మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి సెప్టెంబర్.15 (సాక్ష్యం న్యూస్ ) విద్య, వైద్యంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ బయ్యారం మండలం నామాలపాడు లోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాటశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాటశాల యందు విద్యార్థుల కిచెన్ హాల్, డైనింగ్ హాల్, మ్యూజిక్ గది,తరగతి గదులను తనిఖీ చేసి విద్యార్థులతో మాట్లాడి బోధనాంశాల పై వారి యొక్క సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ఉ పాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే పద్దతిలో పాటాలు బోదించాలని, షెడ్యుల్ ప్రకారం సిలబస్ ను పూర్తి చేసి పాఠ్యంశాలపై విద్యార్థుల యొక్క సామర్థ్యాలను తెలుసుకోవాలని, విద్యార్థుల సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేయాలని అన్నారు. మెనూ ప్రకారం పరిశు భ్రమమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని అన్నారు. పాటశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. అనంతరం మహబూబాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని కలెక్టర్ తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని జనరల్ మేల్, ఫిమేల్ వార్డులను, పిల్లల వార్డులను తనిఖీ చేసి అక్కడి పేషెంట్ల యొక్క వివరాలను, వారికి అందుతున్న వైద్యసేవలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి ఆవరణ పరిశుభ్రంగా ఉండాలని, ఆసుపత్రి కు వచ్చే రోగులకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా వైద్యానికి సంబందించిన అన్ని సదుపాయాలని కల్పించాలని అన్నారు. సీజనల్ వ్యాదులకు సంబందించిన మందులను ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. ఇట్టి తనిఖీలలో కలెక్టర్ వెంట ఈ.ఎం.ఆర్.ఎస్ ప్రిన్సిపాల్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఆర్.ఎం.ఓ జగదీశ్వర్, సూపరింటెండెంట్ శ్రీనివాస్, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘన సన్మానం

– గుర్రం వెంకన్న గౌడ్ 320 ఎఫ్ జిల్లా లయన్స్ ఇంటర్నేషనల్ ద్వారా ఉమ్మడి వరంగల్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం

– జిల్లా గవర్నర్ చంద్రశేఖర్ ఆర్యఏ ఎఫ్ విడిజి సుధాకర్ రెడ్డి




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 15 సాక్ష్యం న్యూస్ మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం రాంపురం ప్రాథమిక పాఠశాలలో ఎస్ జి టి గా విధులు నిర్వహిస్తున్న గుర్రం వెంకన్న గౌడ్ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు చేసిన కృషి, పాఠశాల లో విద్యార్థుల సంఖ్యను పెంచడానికి చేసిన ప్రయత్నం విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలను పెంపుదలకు అందించిన విశిష్టమైన సేవలకు గాను 320ఎఫ్ జిల్లా లయన్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఉత్తమ ఉ పాధ్యాయులుగా గుర్తించి సత్కరించినట్లు 320 ఎఫ్ జిల్లా గవర్నర్ చంద్రశేఖర్ ఆర్య, మొదటి ఉపజిల్లా గవర్నర్ నరహరి సుధాకర్ రెడ్డి,గురుపూజోత్సవ కార్యక్రమం చైర్మన్ రేవూరి రమణా రెడ్డి అన్నారు, ఈ సందర్భంగా భీమారం లోని కె ఎల్ ఎన్ ఫంక్షన్ హాల్ లో జరిగిన గురుపూజోత్సవ సత్కార సమావేశంలో గుర్రం వెంకన్న గౌడ్ ను పుష్పగుచ్ఛం ,శాలువ మెమెంటో తో ఘనంగా సత్కరించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలు చదివే ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి గుర్రం వెంకన్న లాంటి ఉపాధ్యాయులు చేస్తున్న కృషి అభినందనీయమని వెంకన్న అంకితభావం, నిబద్ధత, క్రమశిక్షణతో విద్యా రంగంలో చూపుతున్న విశిష్టమైన సేవలు విద్యార్థులకే కాకుండా తోటి ఉపాధ్యాయులకు కూడా స్ఫూర్తిదాయకమని ఈ సత్కారం వెంకన్న కృషికి ఇచ్చే గౌరవం ప్రతిబింబం అని అన్నారు, రాబోయే కాలంలో పాఠశాల అభివృద్ధికి పిల్లల విద్యాభివృద్ధికి మరింత కృషి చేయాలని కోరారు ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత వెంకన్న మాట్లాడుతూ ఈ320 ఎఫ్ జిల్లా లయన్స్ ఇంటర్నేషనల్ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు నాపై మరింత బాధ్యత పెంచిందని రాబోయే కాలంలో మరింత ఉ త్సాహంగా పనిచేస్తానని అన్నారు ఈ సందర్భంగా నా సేవలను గుర్తించి ఉమ్మడి వరంగల్ జిల్లా ఉత్తమ ఉ పాధ్యాయుడిగా ఎంపిక చేసిన 320 ఎఫ్ జిల్లా గవర్నర్ చంద్రశేఖర్ ఆర్య,మొదటి ఉప జిల్లా గవర్నర్ నరహరి సుధాకర్ రెడ్డి,రెండవ ఉప జిల్లా గవర్నర్ పుట్ట హరి కిషన్ రెడ్డి, గురుపూజోత్సవ కార్యక్రమం చైర్మన్ రేవూరి రమణా రెడ్డి,జిల్లా క్యాబినెట్ సెక్రెటరీ రేణికుంట్ల ప్రకాష్,రాంగోపాల్ రెడ్డి,పూర్వ జిల్లా గవర్నర్ తమ్మెర లక్ష్మీనర్సింహారావు, జిల్లా నాయకులు వెంకట్ రెడ్డి,రేగురి వెంకన్న,వేలూరి శారద మేడం,నాగవాణి ,రీజియన్ చైర్మన్ దామెర సరేష్ కి జోన్ చైర్మన్ నవీన్,దీప కృతజ్ఞతలు తెలిపారు, సన్మానం పొందిన గుర్రం వెంకన్న ని టీచర్స్ క్లబ్ అధ్యక్షులు ఎద్దు వెంకన్న, ప్రధాన కార్యదర్శి ఇల్లందుల శ్రీనివాస్, కోశాధికారి తోట రమేష్, చార్టర్ అధ్యక్షులు సూరం ఉపేందర్ రెడ్డి,పూర్వ అధ్యక్షులు రాయిపెల్లి యాకయ్య,చింతల సురేష్,పూర్వ సెక్రెటరీ వెలిదే సురేష్ కుమార్,క్లబ్ సభ్యులు కొలుపుల వీరన్న,కొలుపుల శ్రీనివాస్,మిత్రులు చంద్రశేఖర్,శ్రీధర్ రెడ్డి,పెరుమాండ్ల రమేష్,పులి ముత్తిలింగం,నగేష్, కొండం జనార్ధన్,తాళ్లపల్లి రమేష్, కుమారస్వామి,రాజు, చంద్రమౌళి,యాక సాయి తదితరులు అభినందించారు.

# స్వచ్ఛత ఉత్సవ్ కార్యక్రమాల విజయవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య





సదాశివపేట సాక్ష్యం న్యూస్ సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రవీణ సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛత ఉత్సవ్ కార్యక్రమాలు.గ్రామాలలో పట్టణాలలో పారిశుద్ధ్య కార్యక్రమాల పై ప్రజలకు అవగాహన కల్పించడం పారిశు ద్ధ సమస్య పరిష్కరించడమే స్వచ్ఛత ఉత్సవ్ సేవ 2025బిస్వచ్ఛత ఉత్సవ్ గోడపత్రికను ఆవిష్కరించిన కలెక్టర్.స్వచ్ఛభారత్ మిషన్ కార్యక్రమంలోని స్వచ్ఛత ఈ సేవ 20 25 లో భాగంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ రెండవ తేదీ వరకు స్వచ్ఛత ఉత్సవ్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న స్వచ్ఛత హి సేవ 2025 కార్యక్రమాన్ని సోమవారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్వచ్ఛత హి సేవ 2025బిస్వచ్ఛత ఉత్సవ్ గోడ పత్రికను ఆవిష్కరించారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛ ఉత్సవ్ కార్యక్రమాల విజయవంతం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాల మేరకు సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జిల్లాలోని అన్ని గ్రామాలు పట్టణాలలో ప్రజలకు పారిశుధ్యం పై విస్తృత స్థాయిలో అవగాహన కల్పించడం వ్యర్థాల తొలగింపు స్వచ్ఛ శ్రామికుల సంక్షేమం పర్యావరణహితమైన పండుగల ను ప్రోత్సహించడం, పరిశుభ్రమైన గ్రామాలు, పరిశుభ్రమైన భారత్ అనే సంకల్పం నెరవేర్చడం లక్ష్యంగా స్వచ్ఛ ఉత్సవ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వచ్ఛభారత్ మిషన్ లో భాగంగా రూపొందించిన కార్యక్రమాలు ప్రతి గ్రామపంచాయతీలో తప్పనిసరిగా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. స్వచ్ఛ ఉత్సవ కార్యక్రమంలో భాగంగా మొదటగా స్వచ్ఛత లక్ష యూనిట్లు మ్యాపింగ్ కార్యక్రమం చేపట్టాలని ఇందులో జిల్లాలో పెద్ద మొత్తంలో పేర్కొన్న వ్యర్థాల ప్రదేశాలను గుర్తించి ఎస్ హెచ్ ఎస్ 2025 పోర్టల్ లో భౌగోళిక స్థానం గుర్తించడం ఫోటోలు ప్రగతి నివేదికలను అప్లోడ్ చేయడం గుర్తించిన ప్రదేశాలలో శాశ్వతంగా శుభ్రంగా ఉపయోగకరంగా మార్చేలా ఏర్పాటు చేయడం చేపట్టాలన్నారు. ఈ ఏడాది స్వచ్ఛ భారత్ మిషన్లో భాగంగా ప్రత్యేకంగా రూపొందించిన కార్యఖకలాపాలు జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీలో తప్పనిసరిగా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు.1. స్వచ్ఛత లక్ష్య యూనిట్ల (సీటుయు ఎస్) మ్యాపింగ్ జిల్లాలో పెద్ద మొత్తంలో పేరుకుపోయిన వ్యర్థాల ప్రదేశాలను గుర్తించి ఎస్ హెచ్ ఐ 2025 పోర్టల్లో భౌగోళిక స్థానం, ముందుమీది-తరువాతి ఫొటోలు, ప్రగతి నివేదికలను అప్లోడ్ చేయాలి. ఈ ప్రదేశాలను శాశ్వతంగా శుభ్రంగా ఉపయోగకరంగా మార్చాలి2. పాఠశాలలో ప్రభుత్వ కార్యాలయాలు హెల్త్ సబ్ సెంటర్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పర్యాటక ప్రాంతాలు ప్రార్థన మందిరాలు ప్రత్యేక శుభ్రత కార్యక్రమాలు చేపట్టడం. స్వచ్ఛ శ్రామికుల కోసం ఆరోగ్య శిబిరాలు నిర్వహించడంతోపాటు వారికి పిపిఏ కిట్లను పంపిణీ చేయడం వారికి సంబంధిత ప్రభుత్వ పథకాల లింకేజీలు అందించడం నిర్వహించాలి. ఈ కార్యక్రమంలో ప్లాస్టిక్ ప్రత్యామ్నాయ వస్తువులతో పర్యావరణహిత పండుగలు జరిపేలా ప్రజలకు అవగాహన కల్పించడం, నదీ తీర ప్రాంతాల , చెరువు తీర ప్రాంతాలు శుభ్రత, స్వచ్ఛ బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించడం, గ్రామాలలో స్టీల్ బ్యాంకులు ఏర్పాటు చేయడం, ప్లాస్టిక్ ప్రత్యామ్నాయ వస్తువుల ప్రదర్శన నిర్వహించడం లాంటి కార్యక్రమాలు చేపట్టాలి. స్వచ్ఛతపై ప్రజలకు అవగాహన కల్పించడంలో భాగంగా గ్రామ సభలు నిర్వహించడం, ఇంటింటి ప్రచారం నిర్వహించడం, స్వచ్ఛత ర్యాలీలు నిర్వహించడం, సైకిల్ ఖయాత్రలు, స్వచ్ఛత ప్రమాణస్వీకారం, విద్యార్థుల కోసం చిత్రలేఖనం ,వ్యాసరచన, నాటక పోటీలు నిర్వహించడం లాంటి కార్యక్రమాలు నిర్వహించాలి. స్వచ్ఛ ఉత్సవ్ కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 17వ తేదీన ప్రచారం ప్రారంభించడంతో గ్రామాలలో పెద్ద ఎత్తున శుభ్రత కార్యక్రమాలు ప్రారంభించడం చేయాలన్నారు. సెప్టెంబర్ 25వ తేదీన ఒకరోజు ఒక గంట శ్రమదానం ప్రత్యేక డ్రైవ్ ను నిర్వహించి ఈ డ్రైవ్ లో స్వచ్ఛ శ్రామికులను సన్మానించే కార్యక్రమం నిర్వహించాలన్నారు. జిల్లాలో ఈ స్వచ్ఛ ఉత్సవ్ కార్యక్రమాలపై విస్తృతంగా ప్రచారం చేస్తే అందుకోసం అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు . జిల్లాలో ఈ కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేసేందుకు పలు చర్యలు తీసుకుంటున్నారు. ఇంటింటి ప్రచారం, డిజిటల్ %ఴ% సోషల్ మీడియా ప్రచారం, స్థానిక భాషల్లో లోగోలు, బ్యానర్లు, క్రియేటివ్స్ వినియోగం జరుగుతుంది. 2025 వంటి హాష్ట్యాగ్లు సోషల్ మీడియాలో ఉపయోగిస్తారు. సంస్కృతిక సారధి కళాకారుల ద్వారా గ్రామస్థాయిలో చైతన్య కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు జిల్లాలోని ప్రతి గ్రామపంచాయతీ మండల పరిషత్ అభివృద్ధి అధికారులు మండలాలలో గ్రామాలలో జరుగుతున్న కార్యక్రమాల వివరాలు ఏ రోజుకు ఆ రోజు తప్పనిసరిగా జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారికి సాయంత్రం 5 గంటల లోపు నివేదికలు అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపుకలెక్టర్లు ,చంద్రశేఖర్ ,మాధురిరాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి డి ఆర్ ఓపద్మజారాణి ,జిల్లా గ్రామీణ భివద్ధిఅధికారులు ,పంచాయత్ రాజ్ అధికారులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు .



# ఈ విజయం భారత్ సైన్యానికి అంకితం

## టీమిండియా కెప్టెన్ సూర్య కుమార్ ప్రకటన

దుబాయ్‌లో జరిగిన ఆసియా కప్ 2025 మ్యాచ్‌లో పాకిస్తాన్‌పై చిరస్మరణీయ విజయాన్ని సాధించింది. ఈ విజయం పై టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ సంతృప్తిని వ్యక్తం చేశాడు. పహల్గామ్ ఉగ్రవాద దాడిలో బాధితులు, కుటుంబాలకు ఆయన నివాళులర్పించారు. భారత సాయుధ దళాలకు సంఘీభావం తెలిపారు. పాకిస్తాన్‌పై సాధించిన విజయాన్ని భారత్ ఆర్మీ ధైర్యసాహసాలకు అంకితం చేశారు. జట్టు ప్రదర్శన వారికి గర్వకారణంగా ఉంటుందని ఆకాంక్షించారు. "ఒక విషయం చెప్పాలనుకుంటున్నాను. సరైన సందర్భం, సమయాన్ని వెచ్చించి, పహల్గామ్ ఉగ్రవాద దాడి బాధితుల కుటుంబాలకు మేము అండగా నిలుస్తాము."మేము మా సంఘీభావాన్ని తెలియజేస్తున్నాం. చాలా ధైర్యసాహసాలు ప్రదర్శించిన మా సాయుధ దళాలన్నింటికీ ఈ విజయాన్ని అంకితం చేయాలనుకుంటున్నాము. "వారు మనందరికీ స్ఫూర్తినిస్తూనే ఉంటారని ఆశిస్తున్నాను. వారి ఆనందం కోసం మాకు అవకాశం దొరికినప్పుడల్లా మైదానంలో అలరిస్తూనే ఉంటాం" అని భారత కెప్టెన్ సూర్యకుమార్ కామెంట్స్ చేశాడు.సూర్యకుమార్ విజయాన్ని ప్రతిబింబిస్తూ, ఈ గెలుపు దేశానికి " సంపూర్ణమైన రిటర్న్ గిఫ్ట్"గా అభివర్ణించాడు.పాకిస్తాన్‌పై ఆధిపత్యం చెలాయించిన భారత కెప్టెన్ జట్టును అద్భుతంగా నడిపించాడు. సూర్యకుమార్ 37 బంతుల్లో అజేయంగా 47 పరుగులు చేసి, ఏడు వికెట్లు చేతిలో ఉండగా కేవలం 15.5 ఓవర్లలో 128 పరుగుల లక్ష్యాన్ని ఛేదించడానికి భారత్‌లో స్ఫూర్తిని నింపాడు. ప్రత్యర్థి ఎవరనేది సంబంధం లేకుండా, జట్టు కోసం ప్రతి మ్యాచ్‌ను గెలిచేలా సిద్ధంగా ఉండటం, ఫోకస్డ్‌గా స్థిరంగా ఉండటమే తమ ప్రాముఖ్యత అని భారత కెప్టెన్ నొక్కి చెప్పాడు.స్పిన్నర్ల పాత్రను హైలైట్ చేస్తూ, మిడిల్ ఓవర్లలో వారి చేసే పని ఆటకు టోన్‌ను మార్చేస్తుందని అన్నాడు. కుల్దీప్ యాదవ్ గేమ్ ప్లాన్‌కు కట్టుబడి ఉండటం వల్లే అద్భుతం చేయగలిగాడని ప్రశంసించాడు. భారత స్పిన్ త్రయం – కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్, వరుణ్ చక్రవర్తి అద్భుతమైన స్పెల్‌తో పాకిస్తాన్ బ్యాటింగ్ లైనప్‌ను ఛేదించారు. వారిని 20 ఓవర్లలో 127/9కి పరిమిత చేశారు. స్వల్ప లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో అభిషేక్ శర్మ భారత్‌కు మంచి ఆరంభాన్ని అందించాడు.బౌండరీలు, సిక్సరలుతో విరుచుకుపడ్డాడు. ఓ దశలో టాప్–ఆర్డర్ వికెట్లు పడిపోయిన తర్వాత కూడా, సూర్యకుమార్ యాదవ్ తిలక్ వర్మ మంచి భాగస్వామ్యాన్ని నెలకొల్పి భారత్‌ను సులభంగా విజయం దిశగా నడిపించారు. ఈ విజయం మైదానంలో విజయం కంటే ఎక్కువ. ఆపరేషన్ సిందూర్ తర్వాత రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో వచ్చిన ఈ విజయం మెన్ ఇన్ బ్లూకు మరింత స్పెషల్ గా చెప్పవచ్చు. భారత్‌పై భారీ స్కోరు నమోదు చేయాలనే టార్గెట్‌తో పాకిస్తాన్ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. కానీ వారి టాప్ ఆర్డర్ తడబడింది, మొదటి రెండు ఓవర్లలోనే రెండు వికెట్లు పడిపోయాయి. భారత్ బౌలింగ్ యూనిట్ మరోసారి ఆధిపత్యం చెలాయించింది. వికెట్లు తీస్తూ, డాట్ బాల్స్ వేస్తూ పాకిస్తాన్‌ను ఎక్కువ టైం సైలెంట్‌గానే ఉంచింది. స్పిన్నర్లు అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్ అద్భుతంగా బౌలింగ్ చేశారు. ఎక్కువ పరుగులు ఇవ్వకుండా క్రమం తప్పకుండా వికెట్లు తీసుకున్నారు. సైమ్ అయూబ్ చేతిలో మూడు వికెట్లు కోల్పోయినప్పటికీ భారత్ తన లక్ష్యాన్ని ఈజీగానే ఛేదించింది. తొలి బంతి నుంచే పాకిస్తాన్ బౌలర్లపై భారత్ బ్యాటర్లు ఆధిపత్యం ప్రదర్శించారు. మొత్తానికి మ్యాచ్‌లో అన్ని విభాగాల్లో పాకిస్తాన్‌పై భారత్ పై చేయిసాధించింది.

# మళ్లీ ఆడనున్న భారత్ పాక్

ఆసియా కప్ 2025 టోర్నీలో టీమిండియా దుమ్మురేపుతోంది. ఆదివారం జరిగిన రెండో మ్యాచ్‌లోనూ సమష్టిగా చెలరేగిన భారత్.. దాయాదీ పాకిస్థాన్‌ను చిత్తు చేసింది. బ్యాటింగ్, బౌలింగ్‌లో పూర్తి ఆధిపత్యం చెలాయించి 7 వికెట్ల తేడాతో గెలుపొందింది.

పాక్‌తో మ్యాచ్ వద్దనే నిరసనల మధ్యే ఆ జట్టుతో ఆడిన భారత్.. అసాధారణ ప్రదర్శనతో చిరస్మరణీయ విజయాన్నందించింది. అనంతరం దేశ ప్రజల సెంటిమెంట్‌ను గౌరవిస్తూ పాకిస్థాన్ జట్టు పట్ల తమ నిరసనను తెలియజేసింది.

పాక్ ఆటగాళ్లకు కనీసం షేక్ హ్యాండ్ కూడా ఇవ్వలేదు. అంతేకాకుండా ఈ విజయాన్ని భారత సాయుధ బలగాలకు అంకితమిచ్చింది. ఈ విషయాన్ని మ్యాచ్ అనంతరం భారత టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తెలిపాడు.పహల్గాం ఉగ్రదాడి బాధితులకు అండగా ఉంటాం. మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాం. అలాగే ఆపరేషన్ సిందూర్‌తో ధైర్యసాహసాలు ప్రదర్శించిన భారత సాయుధ బలగాలకు ఈ విజయాన్ని



అంకితం ఇస్తున్నాం. వారు మా దేశానికి స్ఫూర్తినిస్తూనే ఉన్నారు. వారికి ఈ విజయాన్ని అంకితం చేయడానికి ఇంతకుమించిన మంచి సందర్భం మరొకటి లేదు.'అని సూర్య పేర్కొన్నాడు. అంతేకాకుండా బీసీసీఐ, భారత ప్రభుత్వ ఆదేశాల మేరకే ఈ మ్యాచ్ ఆడామని పరోక్షంగా వెల్లడించాడు.ఈ మ్యాచ్‌లో భారత్‌కు పాకిస్థాన్ కనీస పోటీనివ్వలేకపోయింది. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన పాక్.. భారత బౌలర్ల ధాటికి పూర్తిగా తడబడింది. ఓ దశలో 100 పరుగులు కూడా చేస్తుందా? అనిపించింది. కానీ షాహీన్ షా అఫ్రిది(16 బంతుల్లో 4 సిక్స్‌లతో 33 నాటౌట్) దూకుడుగా ఆడి 127 పరుగుల గౌరవప్రదమైన స్కోర్ అందించాడు. అనంతరం భారత్ 25 బంతులు మిగిలి ఉండగానే ఈ లక్ష్యాన్ని ఛేధించి ఘన విజయాన్నందుకుంది. పాక్ బౌలర్లను భారత బ్యాటర్లు చెడుగుడు ఆడారు. ఈ విజయంతో టీమిండియా సూపర్ 4 బెర్త్‌ను ఖరారు చేసుకుంది. లీగ్ మ్యాచ్‌లో పాక్‌ను ఓడించిన భారత్.. మరోసారి ఆ జట్టుతో తలపడే అవకాశం ఉంది. పాకిస్థాన్ తమ ఆఖరి లీగ్ మ్యాచ్‌లో యూఏఈని ఓడిస్తే సూపర్ –4 బెర్త్‌ను దక్కించుకుంటుంది. అప్పుడు భారత్, పాకిస్థాన్ మధ్య సెప్టెంబర్ 21(ఆదివారం)న మరో మ్యాచ్ జరుగుతుంది. ఆ తర్వాత ఇరు జట్లు ఫైనల్‌కు చేరితే మూడో సారి కూడా తలపడే ఛాన్స్ ఉంది. కానీ ఆసియా కప్ చరిత్రలోనే భారత్, పాక్ ఇప్పటి వరకు ఫైనల్లో తలపడలేదు.

# పాకిస్థాన్ పనికి మాలిన జట్టు

## సునీల్ గవాస్కర్ విమర్శలు

భారత్ చేతిలో చిత్తయిన పాకిస్థాన్ జట్టుపై దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ విమర్శలు గుప్పించాడు. ప్రస్తుత పాకిస్థాన్ జట్టు పనికి మాలిన టీమ్ అని ఘాటు వ్యాఖ్యలు చేశాడు.



ఆసియా కప్ 2025లో భాగంగా ఆదివారం జరిగిన మ్యాచ్‌లో సమష్టిగా చెలరేగిన భారత్ 7 వికెట్ల తేడాతో పాకిస్థాన్‌ను చిత్తు చేసింది.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్.. భారత బౌలర్ల ధాటికి 9 వికెట్లు కోల్పోయి 127 పరుగులే చేసింది. భారత స్పిన్నర్లను ఎదుర్కోలేకపోయిన పాక్ బ్యాటర్లు మొత్తం 63 డాట్ బాల్స్ ఆడారు. ఓ దశలో పాకిస్థాన్ 100 పరుగుల్లోపే ఆలౌటయ్యేలా కనిపించింది. చివర్లో షాహీన్ షా అఫ్రిది దూకుడుగా గౌరవప్రదమైన స్కోర్ అందించాడు. ఈ స్వల్ప లక్ష్యాన్ని భారత్ 15.5 ఓవర్లలోనే ఛేదించింది.ఈ మ్యాచ్ అనంతరం అధికారిక బ్రాడ్‌కాస్టర్‌తో మాట్లాడిన గవాస్కర్.. పాకిస్థాన్ ఆట ఆ జట్టు స్థాయికి తగ్గట్లు లేదన్నాడు. 'అజయ్ జడేజా, వీరేంద్ర సెహ్వాగ్, ఇర్ఫాన్ పఠాన్ నాతో ఏకీభవిస్తారో లేదో తెలియదు. కానీ నేను 1960 నుంచి పాకిస్థాన్ జట్టును గమనిస్తున్నాను. హనీఫ్ మొహమ్మద్ వంటి గొప్ప ఆటగాడిగా చూడటానికి నేను చర్చ్‌గేట్ స్టేషన్ నుంచి వాంఖడే స్టేడియం వరకు పరుగెత్తిన జ్ఞాపకాలు నాకు ఉన్నాయి. అప్పటి నుంచి పాకిస్థాన్ క్రికెట్‌ను నేను నిశితంగా చూస్తున్నాను. కానీ ఈ రోజు మొదటి సారి ఇది పాకిస్థాన్ జట్టు కాదనిపించింది. ఇదో పనికిమాలిన జట్టులా అనిపించింది.'అని గవాస్కర్ అభిప్రాయపడ్డాడు.

# సిరాజ్ కు ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డు

భారత ఫాస్ట్ బౌలర్ మొహమ్మద్ సిరాజ్ ఐసీసీ మెన్స్ ప్లేయర్ ఆఫ్ ది మంత్‌గా ఎంపికయ్యారు. ఈ రేసులో న్యూజిలాండ్, వెస్టిండీస్ ఆటగాళ్ల నుండి ఆయనకు గట్టి పోటీ ఎదురైంది. కానీ, చివరికి సిరాజ్ విజయం సాధించారు. ఆగస్టు 2025 నెలకిగాను ఆయనకు ఈ అవార్డు లభించింది. సిరాజ్‌తో పాటు ఈ రేసులో మ్యాట్ హెన్రీ, జైడెన్ సీల్స్ కూడా నామినేట్ అయ్యారు. కానీ, భారత పేసర్ వారిద్దరిపై పైచేయి సాధించారు.


ఇంగ్లాండ్ పర్యటనలో టెస్ట్ సిరీస్‌ను డ్రా చేయడంలో మొహమ్మద్ సిరాజ్ పాత్ర చాలా కీలకంగా ఉంది. 5 టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్ 2–2తో సమంగా ముగిసింది. అందులో మొహమ్మద్ సిరాజ్ బంతితో అత్యంత విజయవంతమైన ఆటగాడిగా నిలిచారు. అతను 5 టెస్టుల 9 ఇన్నింగ్స్‌లలో అత్యధికంగా 23 వికెట్లు తీశారు. ఇంగ్లాండ్‌తో జరిగిన సిరీస్‌లో సిరాజ్ 2 సార్లు 5 వికెట్లు, 1 సారి 4 వికెట్లు తీసి అద్భుతం చేశారు. ఆయన 32.43 సగటుతో 23 వికెట్లు పడగొట్టారు.ఇంగ్లాండ్‌తో జరిగిన 5 టెస్టుల సిరీస్‌లో సిరాజ్ అత్యధిక వికెట్లు తీసిన ఆటగాడు మాత్రమే కాదు. ఆయన అత్యధికంగా 1113 బంతులు కూడా వేశారు. సిరాజ్‌కు ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డును గెలిపించడంలో ఆయన ఓవల్ టెస్ట్‌లో వేసిన స్పెల్ నిర్ణయాత్మక పాత్ర పోషించింది. ఆగస్టు నెలలో ఆయన ఆడిన ఏకైక టెస్ట్ అదే, దానివల్లే ఆయనకు ఈ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డు లభించింది. కుడిచేతి వాటం ఫాస్ట్ బౌలర్ మొహమ్మద్ సిరాజ్ ఓవల్ టెస్ట్ రెండు



ఇన్నింగ్స్‌లలో కలిపి 21.11 సగటుతో మొత్తం 9 వికెట్లు తీసుకున్నారు. ఆయన అద్భుతమైన ప్రదర్శన టీమిండియా ఆ టెస్ట్‌ను గెలవడానికి, సిరీస్‌ను డ్రా చేయడానికి కూడా సహాయపడింది. ఇంగ్లాండ్‌తో జరిగిన సిరీస్‌లో అన్ని టెస్టులు ఆడిన ఏకైక భారత పేసర్ మొహమ్మద్ సిరాజ్ మాత్రమే. ఆగస్టు 2025 కోసం ఐసీసీ మెన్స్ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అయిన తర్వాత సిరాజ్ మాట్లాడుతూ.. ఈ అవార్డు తనకు చాలా ప్రత్యేకం అని అన్నారు. ఆండర్సన్–టెండూల్కర్ సిరీస్ చాలా జ్ఞాపకాలను మిగిల్చిందని, రెండు జట్ల మధ్య గట్టి పోటీ జరిగిందని చెప్పారు. సిరాజ్ ఇంకా మాట్లాడుతూ.. ఈ అవార్డు తనకెంత ముఖ్యమో తన సపోర్ట్ స్టాఫ్, మిగతా ఆటగాళ్లకు కూడా అంతే ముఖ్యం అని చెప్పారు. ఇది తనపై వారు ఉంచిన నమ్మకానికి దక్కిన విజయం అని తెలిపారు. భారత జెర్సీలో తన లక్ష్యం ఎప్పుడూ తన అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వడమే అని అన్నారు.

# పాకిస్తాన్ కెప్టెన్ సల్మాన్ అలీ జంప్

ఆసియా కప్ 2025లో బిగ్ మ్యాచ్‌లో, భారత జట్టు పాకిస్తాన్‌ను 7 వికెట్ల తేడాతో ఓడించి ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్ జరగక ముందు ఎంత హీట్ పుట్టించిందో జరుగతున్న టైంలో అదే హీట్ కొనసాగింది.



మ్యాచ్ తర్వాత కెప్టెన్‌ల ప్రవర్తన గురించి కూడా అంతే చర్చ జరిగింది. భారత్‌తో ఓడిపోయిన తర్వాత పాకిస్తాన్ కెప్టెన్ సల్మాన్ అలీ ఆగా కళ్ళు మూసుకుని కనిపించాడు. ప్రజంటేషన్ కార్యక్రమానికి ముందే అక్కడి నుంచి పారిపోయాడు.మ్యాచ్ ఓడిపోయిన తర్వాత, సాధారణంగా ఓడిపోయిన జట్టు కెప్టెన్ పోస్ట్–మ్యాచ్ ప్రెజెంటేషన్‌కు వస్తాడు, కానీ సల్మాన్ అలీ ఆగా దీనిని పూర్తిగా విస్మరించాడు. అతను ఓటమిని తట్టుకోలేక బ్రాడ్‌కాస్టర్‌లకు ఇంటర్వ్యూ ఇవ్వడానికి కూడా సిద్ధంగా లేదని చెబుతున్నారు. అతని గైర్హాజరు సోషల్ మీడియాలో చాలా ప్రశ్నలను లేవనెత్తింది. ట్రోలింగ్ నడుస్తోంది. మ్యాచ్‌కు ముందు, తరువాత, భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, పాకిస్తాన్ కెప్టెన్ సల్మాన్ అలీ ఆగా మధ్య చేతులు కలుపుకునే దృశ్యం కూడా కనిపించలేదు. టాస్ తర్వాత కూడా ఇద్దరి మధ్య దూరం. మ్యాచ్ ముగిసిన తర్వాత కూడా సూర్యకుమార్ యాదవ్ నేరుగా డ్రెస్సింగ్ రూమ్‌కు వెళ్ళాడు.ఈ మ్యాచ్‌లో భారత్ విజయంలో అసలు హీరో కుల్దీప్ యాదవ్. అతను తన స్పిన్ బౌలింగ్‌తో పాకిస్తాన్ బ్యాటింగ్‌ను దెబ్బతీశాడు. కుల్దీప్ మాట్లాడుతూ, బ్యాట్స్‌మన్ ఎంత సెట్ అయినా సరే తాను వేసిన మొదటి బంతినే వికెట్ తీసే బంతిగా మార్చడమే తన వ్యూహమని చెప్పాడు. కొన్నిసార్లు తన బౌలింగ్‌లో ఎక్కువ మార్పులు చేస్తానని, కానీ తన దృష్టి ఎల్లప్పుడూ బ్యాట్స్‌మన్ పరిస్థితిని అర్థం చేసుకోవడం, తదనుగుణంగా బంతిని వేయడంపై ఉంటుందని అతను తెలిపాడు. కుల్దీప్‌ను అద్భుత ప్రదర్శనకు "మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్"గా ఎంపిక చేశారు.భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ విజయం సాధించిన తర్వాత భావోద్వేగ ప్రకటన చేశాడు. ఈ విజయాన్ని భారత సాయుధ దళాలకు అంకితం చేస్తూ అమరులైన సైనికుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశాడు. దేశ భద్రత కోసం ప్రాణాలు అర్పించిన వీర సైనికుల పేరిట ఈ విజయమని సూర్యకుమార్ అన్నారు.

# టీమిండియాకు పాయింట్స్ టేబుల్‌లో భారీ నష్టం

ఆసియా కప్ 2025లో అత్యంత ఆసక్తికరమైన మ్యాచ్ భారత్, పాకిస్థాన్ మధ్య దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరిగింది. ఈ మ్యాచ్‌లో భారత



జట్టు అద్భుతంగా ఆడి పాకిస్థాన్‌ను 7 వికెట్ల తేడాతో ఓడించింది. ఈ విజయంతో భారత జట్టు టోర్నమెంట్‌లో వరుసగా రెండో విజయాన్ని నమోదు చేసింది. ఈ గెలుపుతో టీమిండియా దాదాపుగా సూపర్–4కు అర్హత సాధించింది. అయితే, ఈ అద్భుతమైన ప్రదర్శన తర్వాత కూడా టీమిండియాకు ఒక పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. పాయింట్స్ టేబుల్‌లో భారీ నష్టం ఎదుర్కొంది.గ్రూప్–ఎలో భారత్, పాకిస్థాన్, ఒమన్, యూఏఈ జట్లు ఉన్నాయి. టీమిండియా తమ మొదటి రెండు మ్యాచ్‌లలో గెలిచి 4 పాయింట్లు సాధించి టేబుల్‌లో అగ్రస్థానంలో ఉంది. అయితే, నెట్ రన్ రేట్ విషయంలో మాత్రం టీమిండియాకు నష్టం జరిగింది. యూఏఈతో జరిగిన మ్యాచ్‌లో భారత్ పవర్ ప్లేలోనే మ్యాచ్‌ను ముగించింది. దీనితో భారత్ నెట్ రన్ రేట్ 10.483కు చేరుకుంది. కానీ, పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో 128 పరుగుల లక్ష్యాన్ని 15.5 ఓవర్లలో ఛేదించడం వల్ల టీమిండియా నెట్ రన్ రేట్ ఇప్పుడు 4.793కి తగ్గింది. ఈ టోర్నమెంట్‌లో పాకిస్థాన్‌కు భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో మొదటి ఓటమి ఎదురైంది. దీనితో అది గ్రూప్–ఎ పాయింట్స్ టేబుల్‌లో రెండో స్థానంలో ఉంది. రెండు మ్యాచ్‌ల తర్వాత ఆ జట్టుకు 2 పాయింట్లు ఉన్నాయి. కానీ, ఈ ఓటమి వారి నెట్ రన్ రేట్‌పై నేరుగా ప్రభావం చూపింది. పాకిస్థాన్ ఎన్ఆర్ఆర్ గతంలో 4.650 ఉండగా, ఇప్పుడు 1.649కి పడిపోయింది. ఒమన్, యూఏఈ జట్లు తమ మొదటి మ్యాచ్‌లలో ఓడిపోయి ఇప్పటివరకు ఎలాంటి పాయింట్లు సాధించలేదు.గ్రూప్–బిలో ఆఫ్ఘనిస్తాన్ జట్టు అగ్రస్థానంలో ఉంది. అది ఒక మ్యాచ్ ఆడి, అందులో గెలిచి 2 పాయింట్లు సాధించింది. దాని నెట్ రన్ రేట్ 4.700 ఉంది. శ్రీలంక కూడా ఒక మ్యాచ్ గెలిచి 2 పాయింట్లు సాధించినప్పటికీ, దాని నెట్ రన్ రేట్ 2.595 ఉండటం వల్ల రెండో స్థానంలో ఉంది. బంగ్లాదేశ్, హాంకాంగ్ జట్లు తమ మొదటి మ్యాచ్‌లలో ఓడిపోయి ఇప్పటివరకు ఎలాంటి పాయింట్లు సాధించలేదు.గ్రూప్–ఎలో భారత్ వరుసగా రెండు విజయాలు సాధించి సూపర్–4కు చాలా దగ్గరగా చేరుకుంది. పాకిస్థాన్ కూడా ముందుకు వెళ్లాలంటే మిగిలిన మ్యాచ్‌లలో తప్పనిసరిగా గెలవాలి. గ్రూప్–బిలో ప్రస్తుతం ఆఫ్ఘనిస్తాన్, శ్రీలంక జట్లు బలమైన పోటీదారులుగా కనిపిస్తున్నాయి.

# లీగ్ దశలో ఒమన్‌తో భారత్ చివరి మ్యాచ్

## ప్రధాన ఆటగాళ్లకు విశ్రాంతినిచ్చే అవకాశం

ఆసియా కప్ 2025లో వరుస విజయాలతో దూసుకెళ్తున్న టీమిండియా ఇప్పుడు లీగ్ దశలో తమ చివరి మ్యాచ్‌లో ఒమన్‌తో తలపడనుంది. ఇప్పటికే యూఏఈ, పాకిస్థాన్‌లను ఓడించి సూపర్–4లో తమ స్థానాన్ని ఖాయం చేసుకున్న భారత జట్టు, ఒమన్‌తో జరిగే ఈ మ్యాచ్‌లో కొన్ని మార్పులతో బరిలోకి దిగే అవకాశం ఉంది. ముఖ్యంగా ప్రధాన ఆటగాళ్లకు విశ్రాంతి ఇచ్చి.. బెంచ్ పై ఉన్నవారికి అవకాశం ఇవ్వాలనే ఆలోచనలో టీమ్ మేనేజ్మెంట్ ఉన్నట్లు తెలుస్తోంది.పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో అద్భుతమైన ప్రదర్శన కనబరిచిన కీలక ఆటగాళ్లకు విశ్రాంతి ఇచ్చే అవకాశం ఉంది. వారిలో ప్రధానంగా జస్ప్రీత్ బుమ్రాకు విశ్రాంతినివ్వవచ్చని



సమాచారం. జస్ప్రీత్ బుమ్రా స్థానంలో అర్షదీప్ సింగ్ ను జట్టులోకి తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఆసియా కప్ ముగిసిన తర్వాత త్వరలోనే వెస్టిండీస్ తో సిద్ధం కావాల్సిన నేపథ్యంలో పనిభారం తగ్గించేందుకు ఈ నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. భారత జట్టు ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ స్టైల్ ప్రకారం.. విన్నింగ్ జట్టునే అలాగే కొనసాగించే అవకాశాలు కూడా ఉన్నాయి.జట్టులోని ప్రధాన ఆటగాళ్లకు విశ్రాంతి ఇవ్వాలని యోచిస్తే.. బెంచ్ మీద ఉన్న ఆటగాళ్లకు అవకాశం లభించే అవకాశం ఉంది. ఈ మార్పుల ద్వారా యువ ఆటగాళ్లకు అంతర్జాతీయ అనుభవం కల్పించి, వారిని భవిష్యత్తు కోసం సిద్ధం చేయవచ్చని సమాచారం. కానీ చాలా వరకు విజయవంతమైన జట్టునే మళ్లీ ఆడించనున్నట్లు తెలుస్తోంది. అయితే, ఇప్పటివరకు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, శివం దూబె, అభిషేక్ శర్మలకు ఎలాంటి విశ్రాంతి ఉండకపోవచ్చని తెలుస్తోంది.

సాక్ష్యం

CINEMA

హైదరాబాద్
మంగళవారం 16 సెప్టెంబర్ 2025



# పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ 'ఓజీ' చిత్రం నుండి అద్భుతమైన గీతం 'గన్స్ ఎన్ రోజెస్' విడుదల

## మరో పది రోజుల్లో థియేటర్లలో 'ఓజీ' తుఫాను

ఇటీవల 'ఓజీ' చిత్రం నుండి విడుదలైన 'ట్రాన్స్ ఆఫ్ ఓమి' సామాజిక మాధ్యమాల్లో సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ఆ తుఫాను నుండి అభిమానులు ఇంకా



బయటకు రాకముందే, 'గన్స్ ఎన్ రోజెస్' అనే మరో సంచలన గీతంతో 'ఓజీ' చిత్ర బృందం తిరిగి వచ్చింది. ఈ గీతం ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా సంచలనాలు సృష్టిస్తోంది.

సంగీత సంచలనం తమన్ ఎస్ స్వరపరిచిన ఈ పాట, శ్రోతలను 'ఓజీ' యొక్క ఉత్కంఠభరితమైన, యాక్షన్–ప్యాక్డ్ ప్రపంచంలోకి లోతుగా తీసుకెళుతుంది. తమన్ తనదైన స్వరకల్పనతో మరో అగ్ని తుఫానుని సృష్టించారు. ఉరుములను తలపించే బీట్స్, పదునైన అమరికలతో మలిచిన 'గన్స్ ఎన్ రోజెస్' గీతం.. చిత్ర కథ యొక్క తీవ్రత మరియు స్థాయిని సంపూర్ణంగా సంగ్రహిస్తుంది. థమన్ యొక్క అత్యున్నత సంగీత నైపుణ్యం ఈ గీతాన్ని.. 'ఓజీ' ప్రపంచం యొక్క నాడి, శక్తి మరియు చీకటిని ప్రతిబింబించే గొప్ప ధ్వని అనుభవంగా మార్చింది. ప్రతి గమనిక, ప్రతి లయ ఈ చిత్రంపై అభిమానుల ఆసక్తిని, అంచనాలను రెట్టింపు చేసేలా ఉంది.

'ట్రాన్స్ ఆఫ్ ఓమి' యొక్క అద్భుతమైన విజయం తర్వాత విడుదలైన ఈ 'గన్స్ ఎన్ రోజెస్' గీతం.. సినిమాపై అంచనాలను మరోస్థాయికి తీసుకొని వెళ్ళింది. ఈ గీతం 'ఓజీ' ప్రపంచంలోకి దూసుకెళ్లి.. దాని గందరగోళం, భావోద్వేగాలు మరియు భారీ యుద్ధాలను అన్వేషిస్తుంది. ఇది సినిమా గుర్తింపులో ఒక అంతర్భాగంగా మారింది. ఇది కేవలం పాట కాదు, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ పోషించిన శక్తివంతమైన పాత్ర గంభీర యొక్క క్రూరమైన ప్రపంచం మరియు అతని చుట్టూ ఉన్న ప్రమాదకరమైన శక్తులను పరిచయం చేసే ఒక గ్లింప్స్. సెప్టెంబర్ 25, 2025న ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానున్న ఈ సినిమాకి ఇంకా 10 రోజులు మాత్రమే మిగిలి ఉండటంతో.. ప్రేక్షకుల్లో ఉత్సాహం నెలకొంది. అభిమానులు ఇప్పటికే సంబరాలు జరుపుకోవడానికి సిద్ధమవుతున్నారు. అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ చిత్ర ట్రైలర్ త్వరలో విడుదల కానుంది. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన అతి త్వరలో రానుంది. 'ఓజీ' ట్రైలర్ మరో భారీ సంచలనాన్ని సృష్టిస్తుంది అనడంలో సందేహం లేదు.
ప్రస్తుతం ఎక్కడా చూసినా 'ఓజీ' పేరు మారుమోగిపోతోంది. 2025లో ప్రేక్షకులు అత్యంత ఆసక్తిగా ఎదురు చూస్తున్న భారతీయ చిత్రాలలో ఒకటని అందరూ దీనిని అభివర్ణిస్తున్నారు. 'ఓజీ' చిత్రం నుండి ఇప్పటిదాకా విడుదలైన పోస్టర్లు, గ్లింప్స్, పాటలు అన్నీ కూడా ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకొని, సామాజిక మాధ్యమాల్లో సంచలనం సృష్టించాయి. 'గన్స్ ఎన్ రోజెస్' గీతం కూడా అదే బాటలో పయనిస్తూ సంచలనం సృష్టిస్తోంది.

దర్శకుడు సుజీత్ ఈ చిత్రాన్ని ఒక సినిమాటిక్ తుఫానుగా రూపొందిస్తున్నారు. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై డీవీవీ దానయ్య, కళ్యాణ్ దాసరి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. పవన్ కళ్యాణ్ గంభీరగా గర్జించనున్న 'ఓజీ' చిత్రంలో ఇమ్రాన్ హష్మి, ప్రియాంక అరుళ్ మోహన్, ప్రకాష్ రాజ్, శ్రియా రెడ్డి వంటి అద్భుతమైన తారాగణం ఉంది. రవి కె చంద్రన్ మరియు మనోజ్ పరమహంస అద్భుతమైన విజువల్స్, నవీన్ నూలి పదునైన ఎడిటింగ్, తమన్ అద్భుతమైన సంగీతంతో ఈ చిత్రం థియేటర్లలో తుఫాను సృష్టించడానికి సిద్ధంగా ఉంది.

అభిమానులు, ప్రేక్షకులతో పాటు ట్రేడ్ వర్గాల్లోనూ 'ఓజీ' చిత్రంపై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. సినిమా స్థాయిని, సినిమాపై రోజురోజుకి పెరిగిపోతున్న అంచనాలను చూసి అందరూ ఆశ్చర్యపోతున్నారు. విడుదల దగ్గర పడుతున్న వేళ, అగ్నికి ఆజ్యం పోసినట్టుగా 'గన్స్ ఎన్ రోజెస్' గీతం విడుదలై, సినిమాపై ఆసక్తిని రెట్టింపు చేయడమే కాకుండా.. 2025 లో అత్యంత ఎదురుచూస్తున్న సినిమాటిక్ ఈవెంట్‌గా 'ఓజీ' స్థానాన్ని పటిష్టం చేసింది.

బాక్సాఫీస్ గర్జనకు కౌంట్‌డౌన్ మొదలైంది. త్వరలోనే 'ఓజీ' తుఫాను చూడబోతున్నాం.



# 'ఉస్తాద్ భగత్ సింగ్' షూటింగ్ పూర్తి చేసిన పవర్ స్టార్ పవన్ కళ్యాణ్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా హరీష్ శంకర్ దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్'. 'గబ్బర్ సింగ్' వంటి సంచలన విజయం తరువాత పవన్ కళ్యాణ్–హరీష్ శంకర్ కలయికలో వస్తున్న ఈ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ పై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. తాజాగా చిత్ర బృందం భారీ షెడ్యూల్‌ను విజయవంతంగా ముగించింది. దీంతో పవన్ కళ్యాణ్ తన భాగం చిత్రీకరణను పూర్తి చేశారు.

ప్రజా సేవలో పవన్ కళ్యాణ్ తీరిక లేకుండా ఉన్నప్పటికీ, సినిమా పట్ల విశేషమైన అంకితభావం మరియు మక్కువను ప్రదర్శించారు. చిత్రీకరణ సమయంలో పవన్ కళ్యాణ్ చూపించిన నిబద్ధత, తెరపై మరియు తెర వెలుపల కూడా ఆయన అసాధారణ వ్యక్తిగా మన్ననలు ఎందుకు అందుకుంటున్నారో మరోసారి నిరూపించింది. పవన్ కళ్యాణ్ ఎంతో నిబద్ధతతో ఈ సినిమా షూటింగ్‌లో తన భాగాన్ని పూర్తి చేశారు.

ఈ కీలకమైన షెడ్యూల్‌ను పూర్తి చేయడానికి నటీనటులు మరియు సిబ్బందితో కలిసి దర్శకుడు హరీష్ శంకర్ అహర్నిశలు శ్రమించారు. టాకీ పార్ట్‌లో ఎక్కువ భాగం పూర్తి కావడం, షూటింగ్ సజావుగా సాగడం పట్ల నిర్మాతలు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమాపై నెలకొన్న ఆకాశాన్ని తాకే అంచనాలను అందుకునేందుకు చిత్ర బృందం అన్ని విధాలుగా కృషి చేస్తోంది. ఈ సినిమా కోసం అత్యున్నత స్థాయి సాంకేతిక బృందం పనిచేస్తోంది. రాక్‌స్టార్ దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. రామ్–లక్ష్మణ్ ద్వయం యాక్షన్ సన్నివేశాలకు కొరియోగ్రఫీ చేస్తున్నారు. అయనంక బోస్ ఛాయాగ్రాహకుడిగా వ్యవహరిస్తుండగా, నీతా లుల్లా కాస్ట్యూమ్స్ బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. కళా దర్శకుడిగా ఆనంద్ సాయి వ్యవహరిస్తున్నారు. పవన్ కళ్యాణ్ అభిమానులతో పాటు.. మాస్ ప్రేక్షకులు, యాక్షన్ ప్రియులు మెచ్చేలా ఈ చిత్రాన్ని మలుస్తున్నారు.

చిత్రీకరణ తుదిదశకు చేరుకున్న తరుణంలో చిత్ర బృందం త్వరలోనే నిర్మాణాంతర కార్యక్రమాలను మొదలు పెట్టనుంది. ఈ సినిమాకి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి.

# మన కల్చర్ ను కాపాడుకునేలా వీర చంద్రహాస ఉంటుంది

**చిత్ర దర్శకుడు, మ్యూజిక్ డైరెక్టర్ రవి బస్రూర్.**
**వీర చంద్రహాస విజయదరహాసం ఖాయమని నమ్ముతున్నాం : నిర్మాత ఎమ్ వీ రాధాకృష్ణ**
**రవి బస్రూర్ గారితో వర్క్ చేయడం మర్చిపోలేని అనుభవం : నిర్మాత జేమ్స్ డబ్బ్యా కొమ్ము**
**హోంబలె ఫిల్మ్స్ సమర్పణలో, రవి బస్రూర్ రూపొందించిన వీర చంద్రహాస సెప్టెంబర్ 19న వరల్డ్ వైడ్ గా గ్రాండ్ రిలీజ్**

కంచి కామాక్షి కోల్‌కతా కాళీ క్రియేషన్స్, ఎస్ జే కే బ్యానర్స్ పై ఎమ్‌వీ రాధాకృష్ణ, జేమ్స్ డబ్బ్యా కొమ్ము తెలుగులో విడుదల చేస్తున్న కన్నడ చిత్రం 'వీర చంద్రహాస'.
మంచి టేస్ట్ ఉన్న ప్రొడ్యూసర్‌గా రాధాకృష్ణకు గుర్తింపు ఉంది. గతంలో శివరాజ్ కుమార్ నటించిన 'వేద', ప్రజ్వల్ దేవరాజ్ నటించిన 'రాక్షస' చిత్రాలను తెలుగులో రిలీజ్ చేసిన ఆయన.. తాజాగా 'వీర చంద్రహాస' తెలుగు రైట్స్‌ను దక్కించుకున్నారు. సెప్టెంబర్ 19న తెలుగు రాష్ట్రాల్లో ఈ చిత్రం గ్రాండ్ గా థియేటర్స్ లో విడుదలవుతోంది. ఈ సందర్భంగా సోమవారం హైదరాబాద్ లోని ప్రసాద్ ల్యాబ్స్ లో ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా రవి బస్రూర్ మాట్లాడుతూ.."ఇదొక రేటెడ్ స్టోరీ. యక్షగానం కల్చర్ ను రిప్రజెంట్ చేసేలా ఉంటుంది. ఈ సినిమా నా 12 సంవత్సరాల కల. విజయం సాధించిన ప్రతి ఒక్కరి స్టోరీ ఇది. జీరో నుంచి హీరోగా ఎలా అవుతారు అనే డెడికేషన్ ఈ కథలో ఉంటుంది. ప్రతి ఒక్కరికి కనెక్ట్ అయ్యేలా సినిమా ఉంటుంది. ఒక సినిమా చేయడంతో సుమారు 4000 మందికి ఉపాధి కలుగుతుంది. మ్యూజిక్ చేయడంతో వచ్చే



డబ్బును సరైన మార్గంలో ఉపయోగించాలనే ఉద్దేశంతో ఏడాదికి ఒక సినిమాను దర్శక నిర్మాతగా చేయాలనుకునే లక్ష్యం పెట్టుకున్నాను. ఇది నా ఆరో సినిమా. దీని ద్వారా కొత్త వాళ్లను ఎంకరేజ్ చేస్తాను. మనం ఏ స్థాయికి వెళ్ళినా అన్న మూలాలను మర్చిపోకూడదని నమ్ముతాను. యక్షగాన కలతో రూపొందిన ఈ చిత్రంతో ఒక కొత్త ప్రపంచాన్ని సృష్టించాను. మన కల్చర్ ను కాపాడుకునేలా ఈ చిత్రం ఉంటుంది. ఎనిమిదో తరగతి ఫెయిల్ అయిన వాడిని, ఉగ్రం సినిమా వచ్చేవరకు నా జీవితంలో అన్ని డిజాస్టర్లే. నాకు అవకాశం ఇచ్చిన ప్రశాంత్ నీల్ గారు నాకు దేవుడితో సమానం. నన్ను నమ్మిన ఆయనకు ఎప్పటికీ రుణపడి ఉంటాను" అని అన్నారు.
నిర్మాత ఎమ్.వీ.రాధాకృష్ణ మాట్లాడుతూ.."ఇటీవల కన్నడలో విడుదలై అఖండ విజయం సాధించిన వీర చంద్రహాస వంద రోజులు పూర్తి చేసుకుంది. ఈ మధ్య కాలంలో 100 డేస్ రన్ అయిన సినిమాగా వీర చంద్రహాస మంచి గుర్తింపును అందుకుంది. ఈ చిత్రాన్ని మేము తెలుగులో విడుదల చేయడం చాలా ఆనందంగా ఉంది. ఇదొక భారతీయ నాగరికత సంస్కృతికి సంబంధించిన.. యక్షగానం అనే కాన్సెప్ట్ తో ఈ చిత్రం రూపొందింది. కే జి ఎఫ్, సలార్ లాంటి చిత్రాలకు తనదైన సంగీతంతో అలరించిన రవి బస్రూర్ గారు.. ఈ సినిమాకు దర్శకత్వం వహించడంతో పాటు ఆయనే సంగీత దర్శకులుగా వ్యవహరించారు. కన్నడలో పెద్ద విజయం సాధించిన ఈ చిత్రం కచ్చితంగా తెలుగు ప్రేక్షకులను ఆదరిస్తుంది. వీర చంద్రహాస విజయదరహాసం ఖాయమని నమ్ముతున్నాం" అని అన్నారు. జేమ్స్ డబ్బ్యా కొమ్ము మాట్లాడుతూ.."లెజెండ్రీ మ్యూజిక్ డైరెక్టర్ రవి బస్రూర్ గారితో స్టేజ్ షేర్ చేసుకోవడం చాలా గర్వంగా ఉంది. మ్యూజిక్ కంటే నాకు చాలా ప్యాషన్. బెంగళూరు తో నాకు ఒక ప్రత్యేకమైన అనుబంధం ఉంది. ఇప్పుడు ఆ ప్లేస్ నుంచి వచ్చిన సంగీత దర్శకుడితో వర్క్ చేయడం నాకు మెమొరబుల్ ఎక్స్పీరియన్స్.

# ఒక మధ్యతరగతి అమ్మాయి జీవితం చూపిస్తున్నాను

## డిస్ట్రిబ్యూటర్స్ సినిమా చూసి ఏడ్చారు బ్యూటీ గురించి దర్శకుడు జె.ఎస్.ఎస్. వర్ధన్

అంకిత్ కొయ్య, నీలఖి హీరో హీరోయిన్లుగా విజయ్ పాల్ రెడ్డి అడిదల, ఉమేష్ కుమార్ భన్సల్ సంయుక్తంగా నిర్మించిన చిత్రం 'బ్యూటీ'. జీ స్టూడియోస్, మారుతీ టీం ప్రొడక్ట్స్, వానర సెల్యూలాయిడ్ సంయుక్తంగా 'బ్యూటీ' మూవీని నిర్మించారు. ఈ సినిమాకు 'గీతా సుబ్రమణ్యం', 'హలో వరల్డ్', 'భలే ఉన్నాడే' ఫేమ్ జె.ఎస్.ఎస్. వర్ధన్ మాటలు, దర్శకత్వ బాధ్యతల్ని నిర్వహించారు. ఈ సినిమాకు కథ, స్క్రీన్‌ప్లేని ఆర్.వి. సుబ్రహ్మణ్యం అందించారు. ఈ చిత్రం సెప్టెంబర్ 19న విడుదల కాబోతోంది. ఈ క్రమంలో రిలీజ్ చేసిన టీజర్, ట్రైలర్, పాటలు అన్నీ కూడా అందరినీ ఆకట్టుకున్నాయి. విడుదల తేదీ దగ్గర పడుతున్న క్రమంలో నేడు సినిమా దర్శకుడు జె.ఎస్.ఎస్. వర్ధన్ మీడియాతో ముచ్చటించి మీడియా ప్రతినిధులు అడిగిన వాటికి సమాధానాలు తెలిపారు.

**మీ గురించి, మీ నేపథ్యం చెప్పండి..**

నా పేరు శివ సాయి వర్ధన్. మాది నెల్లూరు. సినిమాల్లోకి రావాలని ఇంజనీరింగ్ అప్పుడు ఫిక్స్ అయ్యాను. ఫైనాన్షియల్ సమస్యల వల్ల ఐటి జాబ్ చేశాను మొదట. ఐటి జాబ్ చేస్తూ 2016లో గీతా సుబ్రహ్మణ్యం సిరీస్ చేశాను. అది మంచి పేరు తెచ్చింది. ఆ తర్వాత పెళ్లిగోల సిరీస్ రెండు సీజన్స్ చేశాను. ఆ తర్వాత ఆహాలో గీత సుబ్రహ్మణ్యం సిరీస్ రెండు సీజన్స్ చేశాను. ఆ తర్వాత నిహారిక గారు పిలిచి హలో వరల్డ్ ఇచ్చారు. ఇవన్నీ ఐటి జాబ్ చేస్తూనే చేశాను. 2020 లో జాబ్ మానేసి ఫుల్ గా ఫోకస్ పెడదాం అనుకున్నాను. తర్వాత కొంత గ్యాప్ వచ్చింది. అప్పుడు మా ఆవిడ జాబ్ చేస్తూ సపోర్ట్ చేసింది. ఆ తర్వాత రాజ్ తరుణ్ తో భలే ఉన్నాడే సినిమా చేసాను మారుతీ గారి సపోర్ట్ తోనే. కానీ పలు కారణాలతో ఆ సినిమా అంతగా ఆడలేదు. ఆ సినిమా అయిపోయిన తర్వాత మారుతి గారే పిలిచి ఈ సినిమా ఇచ్చారు.

**ఈ కథ ఎవరు రాశారు? మీ దగ్గరకు ఎలా వచ్చింది..?**

ఈ కథ మారుతీ గారు పిలిచి నాకు ఇచ్చారు. దీన్ని సుబ్రహ్మణ్యం గారు అనే జర్నలిస్ట్ రాసారు. ఆయనే డైరెక్ట్ చేయాలి కానీ వేరే వాళ్లకు ఇమ్మనడంతో జీ వాళ్ళు నన్ను ప్రపోజ్ చేశారు నా వర్క్ నచ్చి. మొదటిసారి నేను వేరే వాళ్ళ కథకు పనిచేసాను. దాంతో నేను వారం రోజులు కథని అర్థం చేసుకున్నాను.

**మీ పాత సిరీస్ లలో క్యూట్ రొమాన్స్ సీన్స్ ఉంటాయి, ఇందులో అలాంటివి ఉంటాయా?**

నేను చాలా ట్రై చేస్తాను అదొక్కటే అని కాకుండా. దీంట్లో కూడా రిలేటిబులిటీ ఎక్కువ ఉంటుంది. హీరో – హీరోయిన్స్ మధ్య కెమిస్ట్రీ బాగా వర్కౌట్ అయింది గీతా సుబ్రహ్మణ్యం లాగే. సినిమాలో ఒక మంచి డ్రామా నడుస్తుంది. బోర్ కొట్టదు. నిన్న ఈవెంట్లో మాట్లాడిన వాళ్లంతా సినిమా చూసి అంతా బాగా మాట్లాడారు. ఇందులో అన్ని పాత్రలకు రిలేట్ అవుతాము. హీరోయిన్ ని చూస్తే పక్కింటి అమ్మాయి అనిపిస్తుంది. మొదట వేరే అమ్మాయి అనుకున్నాం కానీ ఆమె హీరోయిన్ లాగా కనిపిస్తుంది పక్కింటి అమ్మాయిలా లేదని మార్చేసాము.

**అంకిత్ ఛాయిస్ ఎవరిది? అతను సినిమా కోసం ఎంత కష్టపడ్డాడు?**

ఈ కథలోకి అంకిత్ ముందే వచ్చాడు. నాకు ముందే అంకిత్ పరిచయం ఉన్నాడు. నిహారిక గారికి హలో వరల్డ్ చేసేటప్పుడు అంకిత్ కి కూడా ఒక పాత్ర అనుకున్నాను కానీ అతనికి కుదరలేదు. ఒక అంకిత్ తప్ప ఈ సినిమాలో అందర్నీ నేనే సెలెక్ట్ చేసుకున్నాను. అంకిత్ నాతో బాగా ట్రావెల్ అయ్యాడు. రియాల్టీగా నటించాడు. ఒక షాట్ లో కింద పడితే నిజంగానే పడాలి, ఎలాంటి సేఫ్టీ లేకుండానే నిజంగానే పడ్డాడు. అంకిత్ సినిమాని తన భుజాల మీద మోస్తున్నాడు.

**ఒక లైన్ లో ఈ సినిమా కథ చెప్పాలంటే ఏం చెప్తారు?**

ఒక మధ్య తరగతి అమ్మాయి గురించి చెప్పాలి. ఇప్పుడు అందరూ మన జీవితం కాకుండా పక్కనోళ్ళ జీవితం చూసి కంపారిజన్ చేసుకుంటున్నారు. మా అమ్మాయి కూడా వాళ్ళు కొంటున్నారు నాకు కావాలి అని కంపేర్ చేస్తుంది. ఇందులో హీరోయిన్ కూడా టీనేజర్స్ లాగా పక్కనోళ్ళతో కంపేర్ చేసుకొని తన కుటుంబ స్థితి మర్చిపోయి అది కావాలి ఇది కావాలి అంటారు. మనం స్థితికి మించి వాళ్ళని చదివిస్తాం అయినా వాళ్ళు పక్కనోళ్ళతో కంపేర్ చేసుకుంటారు. మనం ఎంత చేసినా చిన్న లోటు కనిపిస్తే దాన్ని హైలెట్ చేస్తారు పిల్లలు. అదే కథాంశంతో ఉంటుంది. ఇప్పుడు అందరూ నేను ఎంజాయ్ చేయలేదు, నా పిల్లలు ఎంజాయ్ చేయాలి అని అనుకుంటున్నారు. ఇది ఇంకా తప్పు. ఈ సినిమాలో నాన్న క్యాబ్ డ్రైవర్ అయినా ఆయన స్థితి మించి చేస్తున్నా కూతురికి తెలీదు. ఇందులో క్లాస్ లు పీకడాలు ఏమి లేవు. ఒక జీవితం చూపిస్తాను. ఈ కథలో జీవితం చూపిస్తున్నాం అందుకే నేను కనెక్ట్ అయ్యాను.

**మీరు భలే ఉన్నాడే సినిమా అయ్యాక బాధపడ్డారు అని మారుతీ గారు అన్నారు. సినిమా రిజల్ట్ ని ఎలా తీసుకుంటారు?**



నేను కొంచెం ఎమోషనల్. నాకు ఆ సినిమా ప్రివ్యూ దగ్గరే అర్థమైంది సెకండ్ హాఫ్ వర్కౌట్ అవ్వలేదని. ముందే తెలిసింది భలే ఉన్నాడే సినిమా గురించి. అది ఫెయిల్ అయ్యాక ఒక గంట సేపు బాత్రూంలో కూర్చొని ఏడిచాను. తర్వాత అక్కడితో వదిలేసి మూవ్ అయ్యాను. ఆ సినిమాకు కొన్ని వర్కౌట్ అవ్వలేదు.

**ఈ సినిమాలో లవ్ కాకుండా థ్రిల్లింగ్ కూడా ఉందనిపిస్తుంది..?**

ఈ సినిమాలో లవ్ స్టోరీ మాత్రమే కాదు థ్రిల్లింగ్ కూడా ఉంటుంది. ఒక ఎమోషనల్ డ్రామా ఉంటుంది. ఒక కపుల్ ఏమి లేకుండా బయటకు వచ్చేస్తే వాళ్ళు ఎలాంటి కష్టాలు పడతారు అని చూపించాను.

**బేబీ తర్వాత మ్యూజిక్ డైరెక్టర్ దీనికి చేసాడు. ఎలా ఇచ్చారు మ్యూజిక్?**

మ్యూజిక్ డైరెక్టర్ విజయ్ బుల్గానిన్ కుమ్మేసాడు. ప్రెట్టీ సాంగ్ ముందే ఉంది. మిగిలిన సాంగ్స్ అన్ని నేను వచ్చాకే రాసారు. బ్యాక్ గ్రౌండ్ మీరు సినిమా చూడండి నచ్చేస్తుంది. నేను కొన్ని మార్చమని చెప్పాను కానీ ఆయన నన్ను నమ్ము అన్నారు. ఫైనల్ చూస్తే అదిరిపోయింది.

**మారుతీ గారు ఏమన్నా ఛేంజెస్ చెప్పారా సినిమా చూశాక?**

ఇటీవల సినిమా నిడివి విషయంలో ఎక్కువ డిస్కషన్ చేస్తున్నారు. మారుతీ గారు సినిమా చూసి ఒక 5 నిముషాలు కట్ చేస్తే బాగుండు అని అన్నారు. ఆయన చెప్పాక నేను కూడా చూసి ఒక ఏడు నిమిషాల వరకు కట్ చేశాను.

**టైటిల్ బ్యూటీ అని ఎందుకు పెట్టారు?**

ఈ సినిమాలో హీరోయిన్ ఇన్నర్ బ్యూటీ కంటే ఔటర్ బ్యూటీ కి ఎక్కువ విలువ ఇస్తుంది. అది కాదు ఇన్నర్ బ్యూటీ ఇంపార్టెంట్ అని చెప్పడానికి. బ్లాక్, వైట్ అంటూ ఏమి ఉండదు ఇన్నర్ బ్యూటీ ఉండాలి.

**చిన్న సినిమా కాబట్టి బడ్జెట్ లిమిటేషన్స్ ఉన్నాయా?**

బడ్జెట్ లిమిట్ ఉంటేనే బాగుంటుంది. లిమిట్ బడ్జెట్ ఇవ్వకపోతే డైరెక్టర్ ఇష్టం వచ్చినట్టు చేస్తాడు. కానీ అవసరం అయితే ఇస్తారు. ఈ సినిమాలో ఒక షిప్ సీన్ ఉంది. అది కావాలి అని మారుతీ గారికి చెప్పాను. ఎందుకు అని అడిగితే ఆయన్ని కన్విన్స్ చేయాలి, చేశాను. వాళ్ళు ఒప్పుకుంటే బడ్జెట్ ఇస్తారు.

**అంకిత్ నిన్న ఈవెంట్లో సినిమా నచ్చకపోతే జీరో రేటింగ్ ఇవ్వండి అన్నాడు. ఏంటి అంత కాన్ఫిడెన్స్?**

గట్స్. అనుకోకుండా చెప్పలేదు. సినిమా బాగుంది అందుకే కాన్ఫిడెంట్ తో చెప్పాడు. నిజంగా జీరో రేటింగ్ ఇచ్చినా మేము తీసుకుంటాం కానీ ఇవ్వరు. ఈ నెలలో వచ్చిన సినిమాలు అన్ని హిట్ అయ్యాయి. వాటికి డబ్బులు పెట్టిన ప్రేక్షకులు మా సినిమాకు కూడా డబ్బులు పెట్టాలి అంటే మంచి సినిమానే ఇవ్వాలి. ఇస్తున్నాం.

**నరేష్ – వాసుకి గారి గురించి చెప్పండి?**

వాళ్ళిద్దరి కాంబినేషన్ సూపర్. వాళ్ళు సెట్ లో మంచి ఎనర్జీ ఇస్తారు. వాసుకి గారు సపోర్ట్ చేసారు చాలా. అందుకే నా ఛాయస్ కరెక్ట్. మొదట వాసుకి గారు నరేష్ గారికి వైఫ్ అంటే ఎవరూ ఒప్పుకోలేదు. ఇటీవల సుందరకాండ సినిమాలో నరేష్ గారికి కూతురిగా వాసుకి గారు నటించారు. ఇందులో భార్యగా చేశారు. సినిమా చూశాక సెట్ అవ్వలేదు అనిపించదు. పర్ఫెక్ట్ గా ఎమోషన్ ని పండించారు.

**సినిమా చూసిన వాళ్ళు ఏం అన్నారు?**

అందరూ మంచి రెస్పాన్స్ ఇచ్చారు. మారుతీ గారికి బాగా నచ్చింది కాబట్టే ఆయన నిన్న ఈవెంట్లో అంత బాగా మాట్లాడారు. ఒక డిస్ట్రిబ్యూటర్ ఫస్ట్ హాఫ్ అయ్యాక బానే ఉంది అన్నారు. సెకండ్ హాఫ్ అయ్యాక ఏడుస్తూ బయటకి వచ్చారు. నేను సాధించాను అనిపించింది. కొంతమంది క్యాబ్ డ్రైవర్స్ చూసారు. సినిమా వాళ్ళు కాకుండా బయట వాళ్ళు చూసి చెప్పాలి. మన వాళ్ళు చూస్తే సినిమా బాగుంది అనే అంటారు. ముందే ప్రీమియర్స్ వేస్తాము.


**నెక్స్ట్ కథలు ఏంటి? సిరీస్ లు మళ్ళీ చేస్తారా?**

మట్టి వాసన కథలు చెప్పాలి. ఒక మార్షల్ ఆర్ట్స్ కథ రాసుకున్నా. దాని గురించి ట్రైనింగ్ నేర్చుకున్నా. మనలోంచి కథలు రావాలి. అలాంటి కథలే రాస్తాను. జనాల్ని గమనించి రాసుకుంటాను. నాకు యాక్షన్ కూడా ఇష్టమే. సిరీస్ లు కూడా చేస్తాను. బతకడానికి డబ్బులు కావాలి. డబ్బుల కోసం చేస్తాను. గీత సుబ్రహ్మణ్యం, పెళ్లిగోల సీక్వెల్స్ కి పిలిస్తే వెళ్తాను. అమెజాన్ తో ఒకటి డిస్కషన్స్ జరుగుతున్నాయి.

# విశాఖపట్నంలో 'కలర్స్ హెల్త్ కేర్ 2.0' ప్రారంభించిన హీరోయిన్ సంయుక్త మీనన్

విశాఖపట్నం: ప్రముఖ హెల్త్ కేర్ సంస్థ 'కలర్స్ హెల్త్ కేర్' (Kolors Healthcare) సంస్థ విశాఖపట్నంలో తన నూతన బ్రాంచ్‌ను ప్రారంభించింది. రామ్‌నగర్‌లో ఏర్పాటు చేసిన 'కలర్స్ హెల్త్ కేర్ 2.O'ను హీరోయిన్ సంయుక్త మీనన్ ఆవిష్కరించారు. ఆధునిక సాంకేతికతతో రూపొందించిన సౌకర్యాలను ఆమె పరిశీలించి, నిర్వాహకుల ప్రయత్నాలను అభినందించారు.

ఈ సందర్భంగా సంయుక్త మీనన్ మాట్లాడుతూ – "ఆకర్షణీయ



నగరం విశాఖపట్నంలోని ప్రజలకు అందం, ఆరోగ్యం అందించేందుకు 'కలర్స్ హెల్త్ కేర్ 2.O'ను పరిచయం చేయడం గర్వకారణంగా ఉంది.
నేను కెరీర్ స్టార్ట్ చేసినప్పుడు వెయిట్ లాస్‌కు ఇప్పుడున్నంత టెక్నాలజీ లేదు. హెల్తీ బాడీ అంటే సరైన మజిల్స్ ఉండాలని ఇప్పుడు తెలుస్తుంది. ఇటీవల ట్రెక్కింగ్ కోసం మేఘాలయా వెళ్లాను. ఆ జర్నీ నేను చాలా ఎంజాయ్ చేశాను. బ్రీతింగ్ సమస్య కూడా లేదు. కానీ అక్కడ కొంత మందిలో సరిగ్గా బ్రీతింగ్ లేదు, ఆరోగ్యం సహకరించలేదు. ప్రపంచంలోని పలు ప్రదేశాలను చూడాలి, ప్రకృతిని ఎంజాయ్ చేయాలంటే హెల్త్‌ను మెంటాయిన్ చేయాలి. ప్రతి ఒక్కరూ ఫిట్‌గా ఉండాలలి అసరమైన ట్రీట్‌మెంట్ తీసుకోవాలి. నాణ్యమైన సేవలను ఆధునిక టెక్నాలజీతో అందిస్తున్న కలర్స్ హెల్త్ కేర్‌కు అభినందనలు. దేశ వ్యాప్తంగా విస్తరిస్తున్న కలర్స్ హెల్త్ కేర్.. ఇప్పుడు విశాఖ ప్రజల చెంతకు రావడం ఆనందంగా ఉంది" అని అన్నారు.

'కలర్స్ హెల్త్ కేర్' ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకట శివాజీ కూన మాట్లాడుతూ – "2004లో ప్రారంభమైన కలర్స్ హెల్త్ కేర్ ఇప్పటివరకు వేలాది మంది కస్టమర్లను సంతృప్తి పరిచింది. ఆధునిక టెక్నాలజీని నిరంతరం జోడిస్తూ సేవలను మరింత బలోపేతం చేస్తున్నాం. మెడికల్ కండీషన్, ఇంజెక్షన్స్, హెల్త్ పౌడర్ వంటివి అందించే సేవలతో కలర్స్ హెల్త్ కేర్ 2.Oగా అప్‌డేట్ అయింది. దేశవ్యాప్తంగా విస్తరణలో భాగంగా విశాఖపట్నంలో బ్రాంచ్‌ను ప్రారంభించాము. " అని తెలిపారు.

ఆపరేషన్స్ డైరెక్టర్ కృష్ణరాజ్ మాట్లాడుతూ – "21 ఏళ్లుగా కస్టమర్ల విశ్వాసం, సంతృప్తి మాకు మరింతా కాన్ఫిడెన్స్ పెంచింది.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756